

visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


☞APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞కరెంట్ అఫైర్స్
☞నమూనా ప్రశ్నాపత్రాలు
☞విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్ www.suryaepaper.com చూడండి.



గురువారం | 10 అక్టోబర్ 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 310 | పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


**అనుగ్రహం** శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, ఆశ్వీయుజ మాసం శుద్ధ సప్తమి ఉ.7.16, అష్టమి పూర్వాషాఢ రా.1.48, వర్జ్యం ఉ.11.19 నుంచి 12.55 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.50 నుంచి 10.36 వరకు తిరిగి 2.29 నుంచి 3.315 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



- సెన్సెక్స్ 167, నిఫ్టీ 31 పాయింట్లు చొప్పున నష్టం

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిశాయి. ఉదయమంతా లాభాల్లో కొనసాగిన సూచీ.. ఆఖర్లో అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకుంది.

5 లో

## మమత సర్కార్‌కు వైద్యుల షాక్



- మరో 60 మంది వైద్యుల రాజీనామా
- రాజీనామా పత్రాలపై సంతకాలు చేస్తున్న వీడియో వైరల్
- ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటనతో రగులుతున్న వైద్యలోకం

6 లో

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

- గతం కంటే మిన్నగా భక్తులకు సౌకర్యాలు కల్పించాం
- ప్రభుత్వం చేసిన ఏర్పాట్లపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు
- శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి దుర్గమ్మకు చీరసారె సమర్పించిన సీఎం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



2 లో

తెలుగు రాష్ట్రాలు, దేశంలో ఉన్న దుర్గాదేవి భక్తులకు దసరా శుభాకాంక్షలు. అత్యంత విశిష్టమైన అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం రోజున కనకదుర్గ అమ్మవారిని దర్శించుకోవడం నా అదృష్టం. దుర్గమ్మపై భక్తిభావం, విశ్వాసంతో రోజూ లక్షలాది మంది భక్తులు వచ్చి దర్శించుకుంటున్నారు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ.

# అసత్యాలను వ్యాప్తి చేస్తోన్న కాంగ్రెస్



6 లో

- విషబీజాలు నాటుతూ హిందువులను విభజించాలని చూస్తోంది
- ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటోంది
- హర్యానాలో కాంగ్రెస్ కుట్రలన్నీ విఫలం
- ప్రజలు నిజం తెలుసుకుని కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి చెప్పారు

ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోడీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. భారతదేశాన్ని కాంగ్రెస్ పార్టీ కుల, మత ప్రాతిపదికన విభజించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. హిందువుల మధ్య చిచ్చుపెట్టి తగాదాలు సృష్టించేందుకు వచ్చిన ప్రతి అవకాశాన్నీ వాడుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో 10మెడికల్ కళాశాలల ప్రారంభోత్సవం సహా మహారాష్ట్రలో రూ.7,600 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని శంకుస్థాపన చేశారు.

## హర్యానా ఓటమిపై రాహుల్ విశ్లేషణ



6 లో

- ఫలితాలపై పార్టీలో విశ్లేషణ జరుగుతోంది
- కౌంటింగ్‌లో అవకతవకలు జరిగినట్టు వచ్చిన ఫిర్యాదులు ఈసీ దృష్టికి తీసుకెళ్తాం
- కొన్ని జిల్లాల్లో ఈవీఎంల పనితీరుపై అనుమానాలు ఉన్నాయి
- కశ్మీర్‌లో తమను గెలిపించిన ప్రజలకు ట్వీట్‌లో కృతజ్ఞతలు తెలిపిన రాహుల్

# పర్యావరణ హితం అనేది పరిశ్రమల బాధ్యత

- పర్యావరణాన్ని రక్షించుకోవడానికి సమష్టిగా ముందుకు కదలాలి
- ఎన్జీవోలు, నిపుణుల సూచనలు తీసుకుంటాం
- కాలుష్యరహిత పరిశ్రమలకు ప్రోత్సాహం
- విజయవాడలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వర్క్‌షాపు ప్రారంభించి, ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి పవన్ కళ్యాణ్

పర్యావరణ హితం పరిశ్రమల బాధ్యత కావాలన్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. అభివృద్ధిలో భాగమయ్యే పరిశ్రమలు భావితరాలకు చక్కటి పర్యావరణం అందించడం కూడా తమ బాధ్యతగా గుర్తించాలన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కావాలి.. అభివృద్ధి అవసరం అయిన నేటి తరుణంలో పరిశ్రమలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## విశాఖ సాగరతీరానికి టీసీఎస్ హారం

- ఇచ్చిన మాట ప్రకారమే టాటా గ్రూప్‌ను ఒప్పించి రప్పించిన మంత్రి నారా లోకేష్
- టాటా కన్సల్టెన్సీ సర్వీస్ విశాఖ ద్వారా 10 వేల ఉద్యోగాలు
- ముంబైలో టాటా సన్స్ ఛైర్మన్ ఎం చంద్రశేఖరన్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ
- లులూ, ఒబెరాయ్, బ్రూక్ ఫీల్డ్, సుజలాన్ తరువాత ఏపీకి భారీ గిఫ్ట్‌గా టీసీఎస్ తెచ్చిన లోకేష్



2 లో






## అంతా ఇంతే!




మన కూటమికి కూడా లాభమే సార్

## రేషన్ కార్డు దారులకు గుడ్ న్యూస్



6 లో

- 2028 డిసెంబర్ వరకు బియ్యం ఉచితం
- ఉచిత బియ్యం పంపిణీ పథకాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- రూ. 17,082 కోట్లతో 80 కోట్ల మందికి లబ్ధి
- పంజాబ్, రాజస్థాన్ సరిహద్దుల్లో రూ.4,406 కోట్లతో 2280 కి.మీ రోడ్ల నిర్మాణం

## జగన్ ఆడుతున్న డ్రామాలు అన్నీ ఇన్నీ కావు

- మూడు నెలలలో కూటమి చేసిన మంచి కనిపించదా?
- సొంత పేపర్‌లో ఇష్టం వచ్చినట్ తప్పుడు కథనాలు రాయిస్తున్నాడు
- కనీసం వరద బాధితులకు సహాయం చేయడానికి మనసు రానోడు
- ఎలాంటి విషయమైనా చర్చించేందుకు సిద్ధమే
- ప్రకటించిన కోటిసాయం ఎవరికిచ్చారో చూపాలి
- వైసిపి అధినేత జగన్‌కి మంత్రులు సవాల్



2 లో

## విశాఖ సాగరతీరానికి టీసీఎస్ హారం : లోకేష్

అమరావతిఃఅందాల విశాఖ సాగరతీరంలో టాటా కన్సల్టెన్సీ సర్వీస్ మణిహారంగా మెరవనుంది. మెరుగైన జీతభత్యాలు అందించే 10 వేల ఐటీ ఉద్యోగాలు యువతకు లభించనున్నాయి. యువగళం పాదయాత్రలో యువనేత నారా లోకేష్, ఏపీకి ప్రఖ్యాత ఐటీ కంపెనీలు రప్పించి లక్షలాది మందికి స్థానికంగా ఉపాధి కల్పిస్తానని మాటిచ్చారు. ఇచ్చిన మాట నెరవేర్చే దిశగా విశ్వప్రయత్నాలు చేసి టాటా గ్రూవు చైర్మన్, పెద్దలను ఒప్పించి విశాఖకు టీసీఎస్ని రప్పించారు. ముంబై మహానగరంలోని టాటా సన్స్ ఆఫీస్ బాంబే హౌస్ లో టాటా సన్స్ చైర్మన్ ఎం చంద్రశేఖరన్తో మంగళవారం ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో సీఎంవో అడిషనల్ సెక్రెటరీ కార్తికేయ మిశ్రా, టాటా గ్రూప్ అధికారులు పాల్గొన్నారు. ఏపీ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, విశాఖలో ఐటీ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను మంత్రి లోకేష్ వివరించారు. వెంటనే టాటా కన్సల్టెన్సీ సర్వీస్ తమ సెంటర్ను విశాఖలో నెలకొల్పు తామని, 10వేల ఉద్యోగాలు కల్పిస్తామని టాటా గ్రూప్ ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈవీ, ఎయిరో స్పేస్, స్టీల్, హోటల్స్, టూరిజం రంగాల్లో పెట్టుబడులు పెట్టే అవకాశాలు పరిశీలిస్తామని టాటా గ్రూప్ మంత్రి నారా లోకేష్కి వివరించింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, 'టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ విశాఖలో ఏర్పాటుచేసి 10,000 మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు ప్రకటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో ఏపీ ప్రఖ్యాత కంపెనీలను స్వాగతిస్తోందన్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, పారిశ్రామికాభివృద్ధిలో ఏపీని దేశంలోనే నెంబర్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో దూసుకెళ్తామని ఇటీవల సీఎం చంద్రబాబు ప్రకటించారు. సీఎం ఆదేశాలతో, తాను యువతకి-రాష్ట్ర ప్రజలకి ఇచ్చిన మాట మేరకు మంత్రి నారా లోకేష్ ప్రఖ్యాత కంపెనీలను రప్పించేందుకు విశ్వప్రయత్నాలు చేసి విజయవంతం అయ్యారు.



# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

**● గతం కంటే మిన్నగా భక్తులకు సౌకర్యాలు కల్పించాం ● ప్రభుత్వం చేసిన ఏర్పాట్లపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు ● శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి దుర్గమ్మకు చీర - సారె సమర్పించిన సీఎం ● ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగు రాష్ట్రాలు, దేశంలో ఉన్న దుర్గాదేవి భక్తులకు దసరా శుభాకాంక్షలు. అత్యంత విశిష్టమైన అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం రోజున కనకదుర్గ అమ్మవారిని దర్శించుకోవడం నా అదృష్టం. దుర్గమ్మపై భక్తిభావం, విశ్వాసంతో రోజూ లక్షలాది మంది భక్తులు వచ్చి దర్శించుకుంటున్నారు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ప్రభుత్వం తరవున పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగ చేసుకుంటాం. రాబోయే రోజుల్లో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెళ్లేలా దీవించాలని అమ్మవారిని ప్రార్థించా అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కనకదుర్గ అమ్మవారికి చీరసారె సమర్పించి దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సీఎం మాట్లాడుతూ....తిరుమల శ్రీవారి తరువాత రెండో అతిపెద్ద దేవాలయం విజయవాడ కనకదుర్గమ్మ. దుర్గమ్మను తలచుకున్నా, పూజ చేసినా విజయానికి ఢోకా ఉండదనేది భక్తుల నమ్మకం. దేవాలయాల్లో పవిత్రతను, ఆధ్యాత్మిక స్ఫూర్తిని పెంచే బాధ్యత అందరిపైనా ఉంది. వినూత్నంగా ఈ ఏడాది సేవా కమిటీ సభ్యులను నియమించి భక్తులకు సేవలు అందించేలా చేశాం. దేవాలయాలకు వచ్చే ప్రతి వ్యక్తి నమ్మకంతో వస్తే జీవితం సార్థకం అవుతుంది అని అన్నారు.



**సౌకర్యాలపై భక్తుల సంతృప్తి**

పాలక మండలి సభ్యులను అభినందిస్తున్నా. నవ రాతలు ప్రారంభం నుంచి నేటి దాకా 5,85,651 మంది భక్తులు దర్శించుకున్నారు. నేడు 67,936 మంది భక్తులు దుర్గమ్మను దర్శించుకున్నారు. భక్తుల కోసం వారం రోజుల్లో 6,96,396 లడ్లు తయారు చేశారు. అన్నప్రసాదం 1.07 లక్షల మందికి పంపిణీ చేశారు. 12.55 లక్షల నీళ్ల ప్యాకెట్లు, 75 వేల పాల ప్యాకెట్లు, 1.23 లక్షల మజ్జిగ ప్యాకెట్లు భక్తులకు అందించారు. గతం కంటే ఈ సారి ఏర్పాట్లు బాగా చేశారు. ప్రభుత్వం చేసిన ఏర్పాట్లపై ప్రజలు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సామాన్య భక్తులకు ఎక్కువ సమయం కేటాయించాం. ప్రతి రోజూ భక్తుల నుంచి అభిప్రాయం కూడా తీసుకున్నాం. దుర్గమ్మ తల్లి దయతో ఈ యేడాది వుష్కలంగా వర్షాలు కురిశాయి. రాబోయే రోజుల్లోనూ వర్షాలు వుష్కలంగా కురిసి, అమరావతి, పోలవరం పనులు వేగంగా జరగాలని కోరుకున్నా.



అమ్మవారి అనుగ్రహంతో పేదరికం లేని సమాజం రావాలని వేడుకున్నా. నేడు మూలా నక్షత్రం సందర్భంగా ఉచిత దర్శనంతో పాటు ఒక లడ్డూను ఉచితంగా భక్తులకు అందించాం. రాబోయే రోజుల్లో ఆలయాలకు ఆదాయం, వీఐపీల కంటే పేదల ప్రజలే ధ్యేయంగా భక్తుల మనోభావాలకు అనుగుణంగా పాలకమండలి నిర్ణయాలు ఉంటాయి. దేవాలయాల సాంప్రదాయాలు, చట్టాలను, ఆనవాయితీలను గౌరవిస్తాం. ప్రతి దేవాలయానికి మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తాం. అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు.

# పర్యావరణ హితం అనేది పరిశ్రమల బాధ్యత

**● పర్యావరణాన్ని రక్షించుకోవడానికి సమష్టిగా ముందుకు కదలాలి ● ఎన్జీవోలు, నిపుణుల సూచనలు తీసుకుంటాం ● కాలుష్యరహిత పరిశ్రమలకు ప్రోత్సాహం ● విజయవాడలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వర్క్ షాపు ప్రారంభించి, ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి పవన్ కళ్యాణ్**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పర్యావరణ హితం పరిశ్రమల బాధ్యత కావాలన్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. అభివృద్ధిలో భాగమయ్యే పరిశ్రమలు భావితరాలకు చక్కటి పర్యావరణం అందించడం కూడా తమ బాధ్యతగా గుర్తించాలన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కావాలి.. అభివృద్ధి అవసరం అయిన నేటి తరుణంలో పరిశ్రమలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదే సమయంలో సాధ్యమైనంతగా కాలుష్య రహిత పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. విజయవాడలోని ఓ హోటల్ లో బుధవారం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఎన్జీవోలు, నిపుణులు, ఇతర శాఖల అధికారులతో నిర్వహించిన వర్క్ షాపును ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావి తరాలకు భవిష్యత్తు లేకుండా చేసే అభివృద్ధి సరికాదన్నారు. కాలుష్య నియంత్రణ మండలి అనగానే పరిశ్రమలకు వ్యతిరేకం అనే భావన సరికాదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణాన్ని కాపాడుకోవడం, అభివృద్ధిపథంలో ముందుకు సాగడం అనేవి రెండూ కీలకమైనవేనన్నారు. దీనికి తగిన మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉందన్నారు. నిపుణులు దీనిపై దృష్టి పెట్టాలన్నారు. విశాఖపట్నంలో కాలుష్యం విషయంలో కాని, ఇతర ప్రాంతాల్లో తీవ్రమవుతున్న కాలుష్యం విషయంలో శాశ్వతమైన పరిష్కారం, అందరూ ఆమోదించేలా విధానం తీసుకురావల్సిన అవసరం ఉందన్నారు. పరిశ్రమల్లో కాలుష్యంతోపాటు ప్రమాదాలు ఈ మధ్య కాలంలో ఎక్కువవుతున్నాయన్నారు. వీటి నివారణకు ఓ మార్గం చూపాలన్నారు. 974 కిలోమీటర్ల కోస్టల్ కారిడార్ ఉందని దానిని అభివృద్ధి చేయాలన్నారు. పర్యావరణ సమతౌల్యం దెబ్బ తినకుండా పరిశ్రమల ఏర్పాటు కావాలని సూచించారు. భవిష్యత్తరాల కోసం.. మనమంతా ఇప్పటి నుంచే ఆలోచన చేయాలన్నారు. జల, వాయు కాలుష్యాలను నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. వేగవంతమైన అభివృద్ధి కోసం ప్రభుత్వం తపిస్తున్న సమయంలో కాలుష్య రహిత పరిశ్రమలు, వాటి విధివిధానాల రూపకల్పనకు నిపుణులు, మేధావులు విలువైన సూచనలు అందించాలన్నారు. వారి సూచనలు సమాజానికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయని వివరించారు. పర్యావరణం మేలు గురించి ఎన్జీవోలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వారి సేవలను కాలుష్య నియంత్రణ మండలి ఉపయోగించుకుందన్నారు. ఈ వర్కుషావు ద్వారా పరిశ్రమల ఏర్పాటు, పర్యావరణ



పరిరక్షణ రెండు అంశాలపై వేసే అడుగులపై అందరికీ స్పష్టత వస్తుందన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో ఎంతవరకు కాలుష్యాన్ని నియంత్రించాలనే అంశంపై ఆలోచన చేస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ సమష్టిగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ పి.కృష్ణయ్య, ఏపీఐఐసీ డైరెక్టర్ చెరుకూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ఆడుతున్న డ్రామాలు అన్నీ ఇన్నీ కావు

**● మూడు నెలలలో కూటమి చేసిన మంచి కనిపించదా? ● సొంత పేపర్‌లో ఇష్టం వచ్చినట్లు0 తప్పుడు కథనాలు రాయిస్తున్నాడు ● కనీసం వరద బాధితులకు సహాయం చేయడానికి మనసు రానోడు ● ఎలాంటి విషయమైనా చర్చించేందుకు సిద్ధమే ● ప్రకటించిన కోటిసాయం ఎవరికిచ్చారో చూపాలి వైసిపి అధినేత జగన్‌కి మంత్రులు సవాల్**



అమరావతిః ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 110 రోజులు అయ్యిందని, ఈ మూడు నెలల కాలంలోనే ప్రజలకు ఎన్నో మంచి పనులు చేశామని, ఈ విషయం జగన్ కి కనపడటం లేదా అని ఆంధ్రప్రదేశ్ మంత్రులు అనిత, నారాయణ, అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. చేతిలో సాక్షి పేపర్ ఉందని ఇష్టం వచ్చినట్ తప్పుడు కథనాలు ప్రచురిస్తే చూస్తూ ఊరుకోమని మంత్రులు మాజీ సీఎం జగన్ ను హెచ్చరించారు. సీఎం సొంత జిల్లాలో "లిక్కర్" లిటికేషన్, పోటీకి దూరంగా వైసీపీ సాక్షి పత్రికలో ఇప్పుడు వచ్చే తప్పుడు కథనాలను ప్రజలు చూసే పరిస్థితిలో లేరని, ఆ పత్రిక చూడడానికి కూడా ప్రజలు ఇష్టపడడం లేదనే విషయం జగన్ తెలుసుకుంటే మంచిదని మంత్రులు మండిపడ్డారు. ఐదు సంవత్సరాలు పాటు అధికారంలో ఉన్న జగన్, వైసీపీ నాయకులు ఆంధ్రప్రదేశ్ ను లూటీ చేశారని మంత్రులు ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ను దోచుకున్న జగన్ విజయవాడ తో పాటు ఆంధ్రప్రదేశ్ లో కనీసం వరద బాధితులకు సహాయం చేయడానికి కూడా ముందుకు రాలేదని మంత్రులు ఆరోపించారు. ప్రజలను దోచుకున్న జగన్ ఆ ప్రజలకు సహాయం చేయడానికి చేతులు కూడా రాలేదని, సాక్షి పత్రికను అడ్డం పెట్టుకొని చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం పైన లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మంత్రులు మండిపడ్డారు. భారీ వర్షాలు వరదల కారణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంత ఖర్చు చేసిందని పూర్తి వివరాలు ఇస్తున్నామని, ఈ విషయంలో ఎలాంటి చర్చకు అయినా మేము సిద్ధంగా ఉన్నామని మంత్రులు స్పష్టం చేశారు. వరద బాధితులకు ఖర్చు చేసిన విషయంలో ఇక్కడ ఏదీ దాచి పెట్టుకోవాల్సిన అవసరం లేదని మంత్రులు స్పష్టం చేశారు. వరద సాయం కింద మొత్తం రూ. 601 కోట్లు ఖర్చు చేశామని మంత్రులు వివరించారు. ఆహారానికి, తాగునీరు, మెడికల్ కేర్ కు అయినా ఖర్చులను మంత్రులు వివరించారు. ఎన్టీఆర్ జిల్లాలో వరద బాధితుల కోసం రూ. 139 కోట్లకు పైగా ఖర్చు పెట్టానని మంత్రులు వివరించారు.

వరదల కారణంగా ఇబ్బందులు పడిన ప్రజలకు సహాయం చేయకుండా జగన్ బ్యాచ్ చంద్రబాబు ప్రభుత్వం పైన లేనిపోని ఆరోపణలు చేస్తుందని, సాక్షి పత్రికను అడ్డం పెట్టుకొని తప్పుడు కథనాలు ప్రజలకు అందిస్తోందని మంత్రులు ఆరోపించారు.

జగన్ తీరు మార్చుకోకపోతే ఆయనకు తగిన బుద్ధి చెబుతామని ఆంధ్రప్రదేశ్ మంత్రులు అనిత, నారాయణ, అనగాని సత్యప్రసాద్ హెచ్చరించారు.

# వైద్య రంగానికి నీతి అయోగ్ సానుకూలం

**● కడప జిల్లాలోని కాశీనాయన క్షేత్రం అభివృద్ధికి ఎదురవుతున్న సమస్యల్ని పరిష్కరించేందుకు కేంద్ర మంత్రి అంగీకారం ● అవిభక్త అనంతపురం జిల్లాలో మైనారిటీల అభివృద్ధికి ప్రతిపాదనల్ని పంపించమన్న కేంద్రం ● రాష్టానికి రానున్న నీతి అయోగ్ సభ్యుడు, కేంద్ర మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి ● ఫలించిన మంత్రి సత్యకుమార్ చర్చలు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో రెండు, మూడు దశల్లో నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాలలకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ను అవసరాల మేరకు అందించడానికి నీతి అయోగ్ సానుకూలంగా స్పందించింది. ఈ విషయంలో రాష్ట్ర వైద్య ,ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం ఢిల్లీలో నీతి అయోగ్ సభ్యులు డాక్టర్ కె.వినోద్ పాల్తో చర్చలు జరపగా ఆయన స్పందించారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే ప్రతిపాదనల్ని సానుకూలంగా పరిశీలిస్తామని డాక్టర్ పాల్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని జిల్లా ఆసుపత్రులను మరింత పటిష్టం చేయడానికి మంత్రి సాయం కోరగా, నీతి అయోగ్ సభ్యుడు సానుకూలమైన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో రెండు, మూడు దశల్లో 12 కొత్త వైద్య విద్యా కళాశాలలు నిర్మించాల్సి ఉండగా, అందులో పాడేరు, పిడుగురాళ్ల కళాశాలల నిర్మాణం కేంద్రం సాయంతో జరుగుతోంది. కొత్త వైద్య కళాశాలలను ఒక్కోదానిని దాదావు రూ. 500 కోట్ల ఖర్చుతో నిర్మించాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. నిర్మాణ ఖర్చుతో పాటు ఒక్కో కళాశాల నిర్వహణకు ఏడాదికి దాదావు రూ. 200 కోట్ల ఖర్చవుతుందని అంచనా. మొత్తం 17 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటును 2021లో ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన గత రాష్ట్ర ప్రభుత్వం, వాటి నిర్మాణంలో మాత్రం నిర్లక్ష్యం వహించింది. రాష్ట్ర వాటాగా ఇవ్వాల్సిన నిధుల్ని కూడా సరిగా విడుదల చేయకుండా కేంద్రంతో పాటు నాబార్డు ఇచ్చిన నిధుల్ని కూడా పెద్ద మొత్తంలో గత ప్రభుత్వం దారిమళ్లించడంతో ఈ కళాశాలల నిర్మాణంలో భారీగా ఆలస్యం జరిగింది. ఈ నేపథ్యంలో అన్య మార్గాల ద్వారా కొత్త కళాశాలల నిర్మాణాన్ని చేపట్టాలని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆలోచిస్తోంది. సుదూర, జిల్లా స్థాయిలో ఈ కళాశాలల నిర్మాణాన్ని చేపట్టాల్సి ఉన్నందున కేంద్రం నుంచి వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కోసం మంత్రి సత్యకుమార్ యాదవ్ నీతి అయోగ్తో చర్చించారు. దీంతో పాటు రాష్ట్రంలోని జిల్లా ఆసుపత్రులలో క్రిటికల్ కేర్ బ్లాకుల్ని అభివృద్ధి చేయడానికి అవసరమయ్యే సాయంపై కూడా మంత్రి చర్చించారు. ప్రమాదాలు, ట్రామా కేర్ కేసులు ఎక్కువ అవుతున్నందున ఈ సేవల్ని పటిష్టం చేయాల్సి ఉందని మంత్రి వివరించారు. రాష్ట్రంలో 15 యాస్పిరేషనల్ బ్లాకుల్లో వివిధ రంగాల అభివృద్ధికి కేంద్రం సాయం అందిస్తుంది. ఇందులో భాగంగా ఆయా బ్లాకుల్లో వైద్య సేవల అభివృద్ధికి కేంద్రం సాయంపై కూడా మంత్రి చర్చించారు. అవిభక్త అనంతపురం జిల్లాలో స్థానిక పరిస్థితుల దృష్ట్యా మరికొన్ని అదనవు బ్లాకులను యాస్పిరేషన్ బ్లాకులుగా గుర్తించాలని మంత్రి నీతి అయోగ్ ను కోరారు. గంట సేపు సాగిన ఈ చర్చల సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ నీతి అయోగ్ సభ్యులు డాక్టర్ వినోద్ పాల్ ను రాష్ట్ర పర్యటనకు ఆహ్వానించగా, అందుకు ఆయన అంగీకరించారు. జాతీయ జల్ జీవన్ మిషన్ అమలును అవిభక్త అనంతవురంలోని సాగు నీటి పారుదల పథకాల అమలుతో అనుసంధానం చేసి సాగునీటి సమస్య పరిష్కారానికి దోహదం చేయాలని మంత్రి కోరగా, ఈ విషయాన్ని సంబంధిత అధికారులతో చర్చిస్తామని నీతి అయోగ్ సభ్యులు హామీ ఇచ్చారు. రాయలసీమ ప్రాంతంలో ఎంతో ప్రాచుర్యం పొందిన కడప జిల్లాలోని శ్రీ కాశీనాయన ఆశ్రమం మరియు లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి అటవీ శాఖా పరంగా ఎదురవుతున్న సమస్యల్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ కేంద్ర అటవీ మరియు పర్యావరణ శాఖా మంత్రి భూపేంద్ర యాదవ్తో చర్చించి సమస్యలను పరిష్కరించాల్సిందిగా కోరారు. అటవీ పరిరక్షణ అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని ఈ క్షేత్ర నిర్వాహకులు అటవీ భూమి అవసరాలను మొదట ఆశించిన దానికంటే భారీగా తగ్గించి దాదావు 6 హెక్టార్ల అటవీ భూమి అవసరమవుతుందని ప్రతిపాదనల్ని పంపారని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. దీనిని స్వాగతిస్తూ స్థానిక పర్యావరణ పరిస్థితులకు ఎటువంటి ఆటంకం కలగకుండా మధ్యే మార్గంగా పరిష్కారాన్ని కనుగొనగడానికి తమ శాఖ దోహదపడుతుందని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మవరం శాసన సభ నియోగకవర్గంలో మైనారిటీ ముస్లిం అభివృద్ధికి సాయం అందించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ కేంద్ర మైనారిటీల సంక్షేమ శాఖా మంత్రి జార్జ్ కురియన్ను బుధవారం నాడు కోరారు. ముస్లిం మైనారిటీల ప్రయోజనం కోసం సద్భావనా భవన్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, పశు పాలన, మత్స్యకారులకు కేంద్రం సాయం అందిస్తుంది.

## వన్ నేషన్...వన్ ఎలక్షన్ విధానాన్ని బలపరుస్తాం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వన్ నేషన్... వన్ ఎలక్షన్ అనే మోదీ ఆలోచనను బలపరుస్తాం అన్నారు చంద్రబాబు నాయుడు. పార్లమెంట్, శాసన సభ, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు జరిగితే అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. మోదీ సారధ్యంలో మూడోసారి కేంద్రంలో అధికారంలోకి రావడం, హర్యానాలో మూడోసారి బీజేపీ గెలుపొందాయన్నారు. హర్యానా ఎన్నికల్లో చరిత్రాత్మకమైన విజయాన్ని బీజేపీ సాధించిందన్నారు. బీజేపీ నేతలు సమిష్టిగా పనిచేసిన విధానం, అగ్ర నాయకత్వం పనిచేయడంతో మంచి విజయం సాధించారన్నారు. మంచి పనులు చేస్తే ఏ విధంగా మెజారిటీ పెరుగుతుందో ఇది ఒక ఉదాహరణ అన్నారు. హర్యానాలో 90 సీట్లలో 48 సీట్లు గెలిచి 39.94 శాతం ఓట్లు సాధించారు. గత ఎన్నికల్లో 36.4 శాతం ఓట్లు వచ్చాయన్నారు. గతం కంటే 3.54 శాతం ఓట్లు పెరిగాయి. ఒక వ్యక్తిపైన నమ్మకం, ఒక పార్టీ చేపట్టిన సుపరిపాలన...రోజురోజుకు ఓట్ల శాతం పెరిగే పరిస్థితి వస్తోంది. సుస్థిరత, సంక్షేమానికి హర్యానా ప్రజలు ఓటేశారు. రాబోయే జార్ఖండ్, మహారాష్ట్ర ఎన్నికల్లోనూ మంచి ఫలితాలే వస్తాయి. వన్ నేషన్ , వన్ ఎలక్షన్ అనేది ఎన్డీఏ విధానం. ప్రతి ఆరు నెలలు, సంవత్సరానికి కాకుండా స్థానిక సంస్థలు సహా అన్నింటికీ ఒకే సారి ఎన్నికలు జరగాలి. ఆపై పాలనపై ఐదేళ్లు దృష్టి పెట్టాలన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరుగుతూ ఉంటే ఇబ్బందులే. నరేంద్రమోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రదేశంగా నిలబడబోతోందన్నారు. త్వరలో ప్రపంపంచలో మూడో ఆర్థికవ్యవస్థగా భారత్ తయారవుతుంది. వికసిత్ భారత్ -2047తో భారత్ మొదటి లేదా రెండో అతిపెద్ద వ్యవస్థ దేశంగా తయారవుతుంది. టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ వరకూ వెళ్లిందన్నారు. యువత మన దేశానికి కలిసొచ్చే అంశం. మనకు స్వాతంత్రం వచ్చి 2047 నాటికి వందేళ్లు అవుతుందన్నారు. మనదేశం ప్రతిష్ట మరింత పెరుగుతుందన్నారు. అని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారన్నారు. ఉండవల్లి నివాసంలో బుధవారం మీడియాతో మాట్లాడారన్నారు.

**రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా కేంద్ర పెద్దలతో చర్చలు**

రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో ప్రధాని మోదీ సహా ఏడుగురు కేంద్రమంత్రులను కలిశానన్నారు చంద్రబాబు. గత పాలకుల చేతిలో విధ్వంసమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడానికి కేంద్ర సాయం అవసరం...ఇదే మాటను ఎన్నికల సమయంలో చెప్పానన్నారు. సమైక్యాంధ్రప్రదేశ్ లో మనం చేసిన పనుల వల్ల తెలంగాణ బలమైన ఆర్థిక వ్యవస్థగా రూపొందిందన్నారు. విభజన వల్ల జరిగిన నష్టం కంటే ఒక విధ్వంస పాలన వల్లే మనం ఎక్కువ నష్టపోయామన్నారు . ఎవరికి ఓటు వేస్తే సుస్థిరమైన పాలన వస్తుందో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. విజన్ తో సంస్కరణలు తేవొచ్చు. సంక్షేమం, అభివృద్ధి సమంగా తీసుకెళ్లాలన్నారు. మోదీ మూడోసారి గెలవడమే కాకుండా పెద్దఎత్తున కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఉపాధి, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలపై దృష్టి పెడితే మరింత మెరుగైన అవకాశాలు వస్తాయన్నారు. వృద్ధుల కోసం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ కింద 6 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. మౌలిక సదుపాయాల కోసం రూ.3 లక్షల కోట్లు ఖర్చు పెడుతున్నారన్నారు. ఎయిర్ పోర్టులు, పోర్టులు, రహదారుల నిర్మాణాలు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ముందుకు వెళ్తున్నాయన్నారు. ఒక్క రైల్వే రంగంలోనే ఏపీలో రూ.70 వేల కోట్లు ఖర్చు పెట్టబోతున్నారన్నారు. ఉత్తర భారత దేశంలో అహ్మదాబాద్ టూ ముంబాయ్ బుల్లెట్ ట్రైన్ రాబోతోందన్నారు. దక్షిణ భారతదేశంలో పెడితే చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్, అమరావతిని కలువుతూ బుల్లెట్ ట్రైన్ వస్తే 4 కోట్ల మందికి ఉపయోగకరంగా ఉంటుంది. గ్రామీణ రహదారుల కోసం కూడా రూ.62,500 వేల కోట్లు ఖర్చు పెడుతున్నారు. 3 కోట్ల మందికి ప్రధాని ఆవాస్ యోజన కింద ఇళ్లు కట్టిస్తున్నారు.

## టీడీపీలో చేరిన మాజీ ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు



అమరావతి :- రాజ్యసభ మాజీ సభ్యులు మోపిదేవి వెంకట రమణ, బీదా మస్తాన్ రావు టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వెంకటరమణ, మస్తాన్ రావుకు పార్టీ కండువాలు కప్పి చంద్రబాబు వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## బీసీల సంక్షేమానికి, విద్యార్థుల భవితకు కూటమి ప్రభుత్వం పెద్దపీట



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బీసీలే ఎన్డీయే ప్రభుత్వానికి బ్యాక్ బోన్ గా నిలుస్తున్నారని, అందుకే బీసీల సంక్షేమంతో పాటు విద్యార్థుల భవితకు సైతం కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖా మంత్రి ఎస్.సవిత అన్నారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయ బీసీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర సచివాలయంలో జ్యోతిబా సావిత్రిబాయి పూలే ప్రతిభా పురస్కార్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. బీసీల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

**బీసీలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు**

బీసీలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో పేదరికంలో ఉన్న బీసీల అభ్యున్నతి కోసం సమగ్ర ప్రణాళికల తయారీకి ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. 2014-2019 తమ ప్రభుత్వ హయాంలో ఆదరణ, విదేశీ విద్య, నిరుద్యోగ భృతి వంటి ఎన్నో పథకాలను అమలు చేసి బీసీలకు ఆర్థిక, సామాజిక భరోసా కల్పనకు కృషి చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 107 బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లు ఉంటే వాటిలో 105 బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లను మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ , రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**జ్యోతిబా సావిత్రిబాయి పూలే ప్రతిభా పురస్కారాలు**

ఏపీ సచివాలయ బీసీ ఉద్యోగుల పిల్లలకు జ్యోతిబా సావిత్రిబాయి పూలే పేరుతో ప్రతిభా పురస్కారాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేస్తే.. రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖా మంత్రిగా బాధ్యతలు చేపట్టగానే తాను బీసీ కోచింగ్ సెంటర్లపై తొలి సంతకం చేయడం జరిగిందన్నారు. సివిల్స్, బ్యాంక్ కోచింగ్ సెంటర్లు కూడా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని . ఉమ్మడి జిల్లాల్లో బీసీ భవన్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మార్కుల విషయంలో పిల్లలపై తల్లిదండ్రులు ఒత్తిడి తీసుకురాకుండా.. చదువుతో పాటు ఆటపాటల్లో కూడా రాణించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## ఏపీలో కొత్తగా 4 వేలకు పైగా రేషన్ దుకాణాలు ఏర్పాటు చేస్తున్న సర్కార్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో వైసీపీ ప్రవేశ పెట్టిన రేషన్ వాహనాల ద్వారా రేషన్ సరకుల పంపిణీ చేయాలా వద్దా అనే అంశంపై కూటమి ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయం తీసుకోనుంది. కేబినెట్ సమావేశంలో దీనిపై చర్చించనున్నారు. ఏపీలో 6 వేల రేషన్ డీలర్ల ఖాళీలను భర్తీ చేయడంతో పాటు కొత్తగా 4 వేలకు పైగా దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. దీన్ని బట్టి ప్రభుత్వం వాహనాలను రద్దు చేసి రేషన్ షావుల ద్వారానే సరుకుల పంపిణీని చేపట్టనున్నట్లు తెలుస్తోంది.




## మాదిగల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి : పిడమర్తి రవి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మాదిగ ద్రోహి ప్రధాని నరేంద్ర మోడీ అని మాదిగ పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు ఈరోజు గాంధీభవన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉందని మాదిగలకు సమగ్ర న్యాయం జరిగే విధంగా ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రంలో మాదిగల 12 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా ఒక అడుగు ముందుకు వేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు.బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎన్నో ఉద్యోగ నియామకాలు అవుతుంటే అక్కడ వర్గీకరణ అమలు చేయమని ఎందుకు పోరాటం చేయడం లేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో మెడికల్ కౌన్సిలింగ్లో మాదిగలకు జరిగే అన్యాయం మందకృష్ణ మాదిగ కు కనిపించడం లేదా అని అన్నారు. కృష్ణ మాదిగల మాటల వెనుక బిజెపి ఉందని, ఎస్సీ వర్గీకరణ విజయం సాధించామని విజయాత్ర చేసి మళ్లీ ఇప్పుడు రేవంత్ రెడ్డి అన్యాయం చేశాడంటూ నిరసన కార్యక్రమాలు చేయడం ఏమిటి అని ప్రశ్నించారు. వర్గీకరణ అయిపోయింది ఇక ఉద్యమాలు లేవు అని చెప్పి మళ్ళీ ఉద్యమం ప్రారంభించడం వెనక బిజెపి పార్టీ ప్రమేయం ఉంది అని అన్నారు. 30 సంవత్సరాల వర్గీకరణ ఉద్యమంలో నీకు కుటుంబ సభ్యుల పాత్ర ఏంటి అని అన్నారు..ఇక్కడ సీఎం రేవంత్ రెడ్డి ఏబిసిడి చేస్తారో అని ఎమ్మార్పీఎస్ లో వణుకు ప్రారంభమైందన్నారు.

ఎస్సీ వర్గీకరణపై రేవంత్ రెడ్డి వెనకడుగు వేయలేదు ముందడుగు వేశారు అని మేము మాదిగ సమాజం మొత్తం భావిస్తుందన్నారు. భారతదేశంలో ఎస్సీ వర్గీకరణ చేసే ఏకైక రాష్ట్ర తెలంగాణ రాష్ట్రం. ఉత్తంకుమార్ రెడ్డి మంత్రివర్గ ఉప సంఘం దాని సిఫార్సులు మాదిగలకు అనుకూలంగా ఉంటాయని అన్నారు ఏకసభ్య కమిషన్ నియర్ నియం మాదిగల రాష్ట్రంలో 12% రిజర్వేషన్ సాధించడం కోసమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు రాపోలు రాములు , కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరుమర్తి రాజు బొరెల్లి సురేష్ నక్క మహేష్ పాల్గొన్నారు.

# దసరా పండుగ ముందే వచ్చింది

## ఉపాధ్యాయులకు నియామక పత్రాలు ఇవ్వడం అనందంగా ఉంది

● కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో రెండు సార్లు కొరివి దయ్యాన్ని తెచ్చుకున్నాం ● నిరుద్యోగుల సమస్యలను గత ప్రభుత్వం పట్టించుకోలేదు ● ఉద్యోగాలు ఇస్తుంటే కొందరు కళ్లల్లో నిప్పలు పోసుకుంటున్నారు ● ఎల్బీస్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో దసరా పండుగ ముందే వచ్చిందని ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందించడం ఇంతకంటే ఆనందం మరొకటి లేదన్నారు. కొత్తగా టీచర్ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నగరంలోని ఎల్బీ స్టేడియంలో ప్రభుత్వం నియామక పత్రాలను అందజేసింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.మిమ్మల్ని చూస్తే దసరా పండుగ మూడు రోజుల ముందే వచ్చిందా అని అనిపిస్తోందంటూ సీఎం సంతోషం వ్యక్తం చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో రెండుసార్లు కోరి కొరివి దెయ్యాన్ని తెచ్చుకున్నాం. నిరుద్యోగుల సమస్యలను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. మీ కుటుంబ సభ్యులకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే పదవులు ఇచ్చుకున్నారు. కానీ, పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని ఏనాడైనా ఆలోచన చేశావా?. సాధించిన తెలంగాణలో ఉద్యోగాలు వస్తాయని గతంలో ఆశించారు. కానీ, గత ముఖ్యమంత్రి నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించే ప్రయత్నం ఏనాడు చేయలేదు. ఉద్యోగాలు రావాలంటే కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, కవిత ఉద్యోగాలను ఊడగొట్టాలని ఆనాడే చెప్పాను.

### ప్రజా పాలనలో యువత కలలు నెరవేరుతున్నాయి

ప్రజా పాలనలో యువత కలలు క్రమంగా నెరవేరుతున్నాయి. ఎల్బీ స్టేడియం వేదికగా వేలాది మంది కొత్త ఉపాధ్యాయులకు నియామక పత్రాలను అందజేశారు. సీఎం రేవంతడ్డి. పరీక్షలు ముగిసిన 56 రోజుల వ్యవధిలో ఫలితాలు వెల్లడించింది ప్రభుత్వం. ఈ విషయంలో రేవంత్ రెడ్డి సర్కార్ సరికొత్త రికార్డు నెలకొల్పింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక యువత ఆశలు క్రమంగా నెరవేరుతున్నాయి. ఏళ్ల తరబడి పెండింగ్లో పోస్టులను భర్తీ చేసేందుకు చకచకా పావులు కదువుతోంది. ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వడమేకాదు, పరీక్షలు నిర్వహించిన వెంట వెంటనే అపాయింట్మెంట్ పత్రాలను అందజేశారు. ఈ విషయంలో దూసుకుపోతోంది ప్రజా ప్రభుత్వం.

ఏడాది మార్చి ఒకటిన 11,062 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది ప్రభుత్వం. జులై 18 నుంచి ఆగస్ట్ 5వ వరకు డీఎస్సీ పరీక్షలను పూర్తి చేసింది. తెలంగాణ వ్యాప్తంగా దాదావు 2.45 లక్షల మంది డీఎస్సీ పరీక్షలు రాశారు. పరీక్షలు ముగిసిన తర్వాత 56 రోజుల వ్యవధిలోనే ఫలితాలను వెల్లడించింది. అందులో సెలక్ట్ అయిన 11, 062 మందికి నియామక పత్రాలు అందించనున్నారు సీఎం రేవంతడ్డి. ఎల్బీస్టేడియం వేదికగా సాయంత్రం నాలుగు గంటలకు జరగనున్న కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. అందులో స్కూల్ అసిస్టెంట్-2629, లాంగ్వేజ్ పండిత్- 727, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్-182, సెకండ్ గ్రేడ్ టీచర్- 6508, స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేటర్) 220, సెకండ్ గ్రేడ్ టీచర్ (స్పెషల్ ఎడ్యుకేటర్ )- 796 మంది ఉన్నారు. ఈ ఏడాది జనవరిలో దాదావు 7 వేల మంది నర్సింగ్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు అందజేశారు. సింగరేణిలో 441 కారుణ్య నియామకాలను భర్తీ చేసింది. ఫిబ్రవరిలో 13, 444 పోలీసు, ఫైర్, ట్రాన్స్ పోర్టు, ఎక్సైజ్, జైళ్ల శాఖల్లో పోస్టులను భర్తీ చేశారు. ఇప్పుడు టీచర్ల వంతైంది. సింపుల్గా చెప్పాలంటే తెలంగాణ యువతకు-2024 ఏడాది ఉద్యోగాల ఏడాదనే చెప్పవచ్చు.



తండ్రీ కొడుకుల కొలువులు ఊడగొడితే మీకు ఉద్యోగాలు వస్తున్నాయి. మా ప్రభుత్వం వచ్చాక విద్యాశాఖలో కీలక నిర్ణయాలు తీసుకున్నాం. 21 వేలమంది టీచర్లకు ప్రమోషన్లు ఇచ్చాం. ఏదో రకంగా నోటిఫికేషన్లను అడ్డుకోవాలని కుట్రలు చేశారు. ఉద్యోగాలు ఇస్తుంటే కొందరు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారు. మీ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే, మంత్రి, ఎంపీ పదవులు ఇచ్చావు. కానీ, మా పిల్లల కోసం ఏనాడైనా నిరుద్యోగుల కోసం ఆలోచించావా.?అసెంబ్లీకి రావు.. సలహాలు, సూచనలు ఇవ్వవు. మంచి పనులు చేస్తుంటే కాళ్లల్లో కట్టెలు పెట్టి అడ్డుకుంటున్నారు. తెలంగాణ సమాజం మీద మీకెందుకంత కోపం. ఇకపై తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాదు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని పడగొడుతామని బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నాను. ప్రభుత్వ స్కూళ్లకు పంపడానికి కొందరు నామోషీగా ఫీలవుతున్నారు. పేదోళ్లు తాళిబొట్టు తాకట్టు పెట్టి ప్రైవేట్ స్కూళ్లకు పంపిస్తున్నారు. బడ్జెట్ లో విద్యారంగానికి రూ. 21 వేల కోట్లు కేటాయించాం. ప్రతీ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ను ఏర్పాటు చేస్తున్నాం. ఇందుకు సంబంధించి 25 నియోజకవర్గాల్లో ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గత పదేళ్ల కాలంలో యువత గంజాయి, డ్రగ్స్ విచ్చల విడిగా పెరిగింది. త్వరలోనే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ రాబో తుంది. యువతను క్రీడలవైపు ప్రోత్సహించాలి. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూని వర్సిటీ ద్వారా మంచి మంచి క్రీడాకారులను తయారు చేస్తాం. వచ్చే ఒలింపిక్స్ లో తెలంగాణ నుంచి గోల్డ్ మెడల్ సాధించేలా శిక్షణ ఇస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

### తక్షణమే రంగంలోకి దిగండి....

తెలంగాణలో బీసీ సామాజిక, ఆర్థిక, కుల సర్వే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. బీసీ సామాజిక, ఆర్థిక కుల సర్వేపై బిహార్, కర్ణాటకతో పాటు పలు రాష్ట్రాలు అనుసరించిన విధానాలను అధికారులు వివరించారు. బీసీ సామాజిక, ఆర్థిక కుల సర్వే చేపట్టేందుకు అవసరమైన యంత్రాంగం తమ వద్ద లేనందున, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ఓ నిర్ణయం తీసుకోవాలని బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. బీసీ కమిషన్ ఛైర్మన్ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రణాళిక విభాగాన్ని అందు కు కేటాయిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. బీసీ కమిషన్కు.. రాష్ట్ర ప్రణాళిక విభాగానికి సమన్వయకర్తగా ఓ సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని సీఎం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. 60 రోజుల్లోనే సామాజిక, ఆర్థిక సర్వే పూర్తి చేయాలని డిసెంబరు 9లోపే నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సర్వే పూర్తయితే వెంటనే స్థానిక సంస్థలు ఎన్నికలకు వెళ్లొచ్చని సీఎం అన్నారు.సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, న్యాయ శాఖ కార్యదర్శి రెండ్ల తిరుపతి, ముఖ్యమంత్రి కార్యదర్శులు మాణిక్ రాజ్, షానవాజ్ ఖాసీం, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ నివేదిక వచ్చాకే నూతన నోటిఫికేషన్లు



సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా ఎస్సీ కులాల వర్గీకరణ అమలుకు ఏక సభ్య కమిషన్ నియామకం వెంటనే చేపట్టడంతో పాటు 60 రోజుల్లోనే కమిషన్ నివేదిక సమర్పించేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏకసభ్య కమిషన్ నివేదిక సమర్పించిన అనంతరం దానికి అనుగుణంగా రాష్ట్రంలో నూతన నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు, బీసీ సామాజిక, ఆర్థిక కుల సర్వేపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణపై తమకు అందిన వినతులు, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల్లో వర్గీకరణ అమలవుతున్న తీరు, హర్యానాలో తీసుకుంటున్న చర్యలను ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన మంత్రివర్గ ఉప సంఘంలోని సభ్యులైన మంత్రులు ఉత్తమ్కుమార్రెడ్డి, దామోదర రాజనరసింహ, శ్రీధర్బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్ సమావేశంలో వివరించారు. ఎటువంటి న్యాయపరమైన ఇబ్బందులు ఎదురవకుండా హైకోర్టు మాజీ న్యాయమూర్తితో కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ కమిషన్ 60 రోజుల్లో నివేదిక సమర్పించాలని గడువు నిర్దేశించారు. ఎస్సీ జనాభా లెక్కలకు సంబంధించి 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించారు. ఏక సభ్య కమిషన్కు అవసరమైన సమాచారాన్ని అన్ని విభాగాల నుంచి అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎస్కు అందజేశారు. రాష్ట్రంలో వర్గీకరణ అమలు, కులాల రీగ్రూపింగ్కు సంబంధించి ఇప్పటికే మంత్రివర్గ ఉప సంఘానికి అందిన వినతులపైనా సమావేశంలో విశ్లేషించారు. వాటన్నింటిని ఏక సభ్య కమిషన్కు అందజేయాలని నిర్ణయించారు. ఏక సభ్య కమిషన్ క్షేత్ర స్థాయి నుంచి విజ్ఞప్తులు, ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా ఉమ్మడి పది జిల్లాల్లో ఒక్కో రోజు పర్యటించేందుకు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## ప్రతిపక్షం ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా
# డీఎస్సీ ప్రక్రియ ఆగలేదు
ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కొలువుల కోసమే ప్రత్యేక తెలంగాణ పోరాటం జరిగిందని.. అయినా, గత ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై ఎలాంటి చర్య తీసుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. దశాబ్ద కాలం డీఎస్సీ గురించి ఆలోచన చేయలేదని ఆక్షేపించారు. పేదలకు నాణ్యమైన విద్య అందించాలనే తపనతోనే టీచర్ పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నామన్నారు. ప్రతిపక్షం డీఎస్సీపై ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా, ఆటంకాలు సృష్టించినా అనుకున్న సమయానికి డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియంలో టీచర్లకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత కార్యక్రమంలో భట్టి మాట్లాడారు. ఏళ్ల తరబడి పదోన్నతులు, బదిలీల్లేక టీచర్లు ఇబ్బందులు పడ్డారు. మా ప్రభుత్వం రాగానే టీచర్ల పదోన్నతులు, బదిలీలు పూర్తి చేసింది. డీఎస్సీపై ప్రతిపక్షం చాలా కుటిల ప్రయత్నాలు చేసింది. అయినా.. డీఎస్సీ ప్రక్రియ ఆగలేదు అన్నారు. మరోవైపు, రాష్ట్రంలో 10వేల మందికి పైగా అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈ ఏడాది పిబ్రవరిలో 11,062 పోస్టుల భర్తీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. కేవలం ఏడు నెలల్లోనే మెగా డీఎస్సీ ప్రక్రియను రేవంత్ సర్కార్ పూర్తి చేసింది. డీఎస్సీ పరీక్షలకు 2.46లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. బ్యాక్లాగ్ పోస్టులు మిగిలిపోకుండా మొత్తం ప్రక్రియను ప్రభుత్వం పూర్తి చేసింది. మొత్తం 2,515 స్కూల్ అసిస్టెంట్లు, 685 భాషా పండితులు, 6277 ఎస్జీటీ, 145 పీఈటీ, 103 స్పెషల్ ఎడ్యుకేటర్ల పోస్టులు, 281 ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్టులను భర్తీ చేశారు. అత్యధికంగా హైదరాబాద్ జిల్లా నుంచి 761మంది, అత్యల్పంగా పెద్దపల్లి జిల్లా నుంచి 82మందినియామక పత్రాలు అందుకోనున్నారు. కోర్టు కేసులు, ఇతర సమస్యలతో 1056 పోస్టుల భర్తీ ప్రక్రియ పెండింగ్లో ఉంది.

## మైనారిటీలను వాడుకున్నది కాంగ్రెస్..
# ఆదుకున్నది మోడీ
చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: స్వాతంత్ర్యం సిద్దించిననాటి నుంచి మైనారిటీలను వాడుకున్నదని కాంగ్రెస్ పార్టీ అని వారిని ఆదుకున్నది మాత్రం నరేంద్రమోదీ అని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని ఆర్కేపురం డివిజన్లో స్థానిక కార్పొరేటర్ రాధధీరజడ్డితో కలిసి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేర్పాటువాదులతో పొత్తు పెట్టుకునే కాంగ్రెస్ నేత రాహుల్గాంధీకి భారతదేశం గురించి మాట్లాడే అర్హతే లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు వ్యతిరేకమైన నేషనల్ కాన్ఫరెన్స్తో పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్ వారికి రిజర్వేషన్లు ఇస్తామని ఎలా చెబుతారన్నారు. రాహుల్గాంధీ ప్రజల మధ్య చిచ్చుపెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. రాబోయే రోజుల్లో మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాలలో జరగనున్న ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయాన్ని సాధిస్తుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. దేశం సుభిక్షంగా ఉండాలన్నా... అభివృద్ధి పథం వైపు నడవాలన్నా బీజేపీకి అండగా నిలవాలన్నారు. హరియాణా ఎన్నికల్లో బీజేపీ హ్యాట్రిక్ సాధించడంతో హర్షం వ్యక్తం చేస్తూ ఆర్కేపురం బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు ధీర్రజడ్డి, బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధానకార్యదర్శి పిట్టా ఉపేందర్రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్రెడ్డి, జంగయ్యయాదవ్, అరుణ, రాములు యాదవ్, సంతోష్, వెంకట్రెడ్డి, రమేష్, శ్రీనివాస్, సుమ, భవాని పాల్గొన్నారు.

# నేడు రాష్ట్రవ్యాప్తంగా సద్దుల బతుకమ్మ పండుగ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ బతుకమ్మ పండుగ మొత్తం పూలతోనే చేస్తారు. రంగు రంగుల పూలతో బతుకమ్మ పేర్చి ఊరి నడిబొడ్డున బతుకమ్మ ఆడుతారు మహిళలు. ఇలా తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగ కొనసాగుతుంది. మొదటి రోజున ప్రారంభమైన ఎంగిలిపూల బతుకమ్మ సద్దుల బతుకమ్మతో పూర్తి అవుతుంది. ఈ ఏడాది ఎంగిలి బతుకమ్మ.. అక్టోబర్ మూడవ తేదీన వచ్చింది. అక్టోబర్ 11వ తేదీన అంటే శుక్రవారం రోజున సద్దుల బతుకమ్మతో పండుగ పూర్తి కానుంది. ఈ రోజున రకరకాల వంటకాలు చేసుకొని.. చెరువుగట్టున బతుకమ్మ ఆడి అక్కడే తిని వస్తారు. ఈ సారి బతుకమ్మ ఉత్సవాల ముగింపు సందర్భంగా సద్దుల బతుకమ్మ 11 అక్టోబర్ 2024న జరుగుతుంది.

**సద్దుల బతుకమ్మ ప్రాముఖ్యత...**

సద్దుల బతుకమ్మ తొమ్మిది రోజుల పూల పండుగ చివరి రోజు. తెలంగాణలో అపారమైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఈ సద్దుల బతుకమ్మ రోజున ఉత్సవాలు గ్రాండ్ గా చేస్తారు. పువ్వులు, పసుపు, వెర్మిలియన్లతో అలంకరించబడిన అద్భుతమైన బతుకమ్మను తయారు చేస్తారు. అనంతరం ఊరి చివరగా లేదా చెరువుల దగ్గర పాటలు పాడుతూ, నృత్యం చేస్తారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేస్తారు.

**సద్దుల బతుకమ్మ ఆచారాలు...**

చివరి రోజైన సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు తెల్లవారుజామున స్నానాలు ప్రారంభిస్తారు. బతుకమ్మ పేర్చిన తర్వాత..అందరూ ఒకే దగ్గర పేర్చి ఊయల, గౌరమ్మ పాటలతో బతుకమ్మ ఆడతారు. ముఖ్యంగా గౌరమ్మకు పూజలు చేస్తారు. అలాగే సద్దుల బతుకమ్మ రోజున మహిళలు.. నగలు, కొత్త వస్త్రాలు ధరించి.. సందడి చేస్తారు. బతుకమ్మ పేర్చడం, గౌరమ్మను చేసుకోవడం.. కొత్త వస్త్రాలు ధరించి.. బతుకమ్మ ఆడటం ఆచారంగా తెలంగాణలో మారింది.



## శాసన మండలి చీఫ్ విప్గా పట్నం మహేందర్ రెడ్డి బాధ్యతలను స్వీకరణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి :రాష్ట్ర శాసన మండలి చీఫ్ విప్గా డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి సెక్రటరీ నరసింహచార్యులు సమక్షంలో బుధవారం బాధ్యతలను స్వీకరించారు. అనంతరం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలవగా మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్ ,ఈర్లపల్లి శంకర్, మల్రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీలు కోదండరాం,బల్మూరి వెంకట్, ఎగ్గే మల్లేష్, భాను ప్రకాష్, ప్రభాకర్ ఈ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, మండలి చీఫ్ గా అవకాశం కల్పించినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

మండలి లో సీనియర్ సభ్యుడిగా సభ్యులందరికీ చేదోడు వాదోడుగా ఉంటాను.రాష్ట్రంలో ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందరితో కలిసి చట్టసభల ద్వారా ప్రజలకు అందుబాటులో వచ్చేందుకు నా వంతు కృషి చేస్తా అన్నారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా తరపున స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఉండడం సంతోషం.వారితో కలిసి అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తాం ,అందరికి అందుబాటులో ఉంటామన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర చట్టసభల్లో సుదీర్ఘ అనుభవమున్న మహేందర్ రెడ్డికి మండలి చీఫ్ విప్ రావడం సంతోషకరం అని శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ సభ్యులు గా మహేందర్ రెడ్డి మండలిలో శాసన తయారీ ప్రక్రియ, చర్చ లాంటి అంశాల్లో తోటి సభ్యులకు చేదోడు వాదుడుగా ఉంటారు.

ఆయనతో కలిసి అభివృఎద్ధి కార్యక్రమాలకు మరింత సహాయ సహకారాలు అందిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, వికారాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లాలకు చెందిన నాయకులు వజ్రేష్ యాదవ్ , చరణ్ కౌశిక్ యాదవ్ ,పరమేశ్వర్ రెడ్డి రామ్మోహన్ గౌడ్, రోహిన్ రెడ్డి కొలను హనుమంత్ రెడ్డి, భీమ్ భరత్, పట్నం రినీష్ రెడ్డి తదితరులు మహేందర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు

# యువతను మోసం చేసిన కాంగ్రెస్

## రాహుల్ గాంధీపై కేటీఆర్ సెటైర్స్..

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేటీఆర్ ఎక్స్ వేదికగా సెటైర్లు వేశారు. రాహుల్ జీ, యువతకు ఇచ్చిన హామీలు అమలు చేసినందుకు ధన్యవాదములు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు అందించినందుకు ధన్యవాదాలు చెప్పటానికి అశోక్ నగర్ యువత వేచి ఉన్నారు.. (టీఎస్పీఎస్సీ) 5 లక్షల యువ వికాసం సహాయం, వునరుద్ధరణకు కూడా ధన్యవాదాలు.. మీ హామీ పూర్తయినందున యువకులను కలవడానికి తిరిగి హైదరాబాద్కు రావడానికి స్వాగతం అంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా సెటైర్లు వేశారు..కాగా కర్ణాటకలో ఐదు, తెలంగాణలో ఆరు గ్యారెంటీలంటూ అడ్డగోలు హామీలిచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్.. హరియాణలో ఏడు గ్యారెంటీలని మభ్యపెట్టే ప్రయత్నాన్ని ఆ రాష్ట్ర ప్రజలు తిరస్కరించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హామీల అమలులో కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ప్రదేశ్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు చేస్తున్న మోసాన్ని దేశం మొత్తం గమనిస్తోందనడానికి ఈ ఎన్నికల ఫలితాలు నిదర్శనమని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక్కో రాష్ట్ర ఎన్నికల్లో ఒక్కో గ్యారెంటీ పెంచుకుంటూ గారడీ చేద్దామని చూసిన కాంగ్రెస్ బొక్కబోర్లా పడిందని ఎద్దేవా చేశారు. హరియాణలో కాంగ్రెస్ ఓటమితోనైనా రాహుల్ గాంధీ బుద్ధి తెచ్చుకోవాలని, చెప్పేమాటలకు చేస్తున్న పనులకు పొంతన లేనప్పుడు ఇలాంటి చెంపపెట్టులాంటి ఫలితాలు తప్పవన్నారు. బుల్డోజర్ రాజ్, పార్టీ ఫిరాయింపులు, రాజ్యాంగ పరిరక్షణ పేరుతో ఆయన చేసిన డ్రామాలకు హరియాణ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. సోషల్ మీడియా విస్తృతి పెరిగిన ఈ రోజుల్లో రాష్ట్రాలు వేరైనా ప్రజల నుంచి వాస్తవాలు దాచడం సాధ్యంకాదన్నారు. కాంగ్రెస్తో హోరాహోరీ ఉన్న రాష్ట్రాల్లోనే బీజేపీ గెలుస్తోందని, ఆ పార్టీ ఓటమికి రాహుల్గాంధీ బలహీన నాయకత్వంకూడా ఓ ప్రధాన కారణమన్నారు. బీజేపీని ఢీకొని నిలువరించే శక్తి కేవలం ప్రాంతీయ పార్టీలకు మాత్రమే ఉందన్న విషయం ఆయా రాష్ట్రాల్లో జరిగిన ఎన్నిక లను చూస్తే అర్థమైపోతుందని తెలిపారు. . మరోవైపు.. ప్రభుత్వ శాఖల్లో పనిచేసే చిరుద్యోగులు వేతనాలు రాక విలవిలలాడుతున్నారని, ఈ దండగమారి పాలనలో పండుగపూట వారంతా పస్తులు ఉండాల్సిందేనా? అని కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఐదారునెలలుగా జీతాల్లేవని, పంచాయతీ వర్కర్లు, మునిసిపాలిటీ కార్మికులు, ఆస్పత్రి సిబ్బంది, హాస్టల్ వర్కర్లు, గెస్ట్ లెక్చరర్లు ఇలా ప్రతీశాఖలో వేతనాల పెండింగ్ ఉందన్నారు. ఆయా ఉద్యోగులు తమ కుటుంబాలను నెట్టుకురావడానికి అప్పులుచేసి తిప్పలు పడుతున్నారని పేర్కొన్నారు. ఒకటో తేదీనే జీతాలిస్తామన్న మీ ప్రగల్భాలు ఏమయ్యాయని నిలదీశారు. ఉద్యోగుల అవస్థను గుర్తించి తక్షణం వేతనాలు చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.





**Altum Credo Home Finance — ALTUM CREDO HOME FINANCE PVT. LTD.**
**నమోదిత కార్యాలయం:** ఆఫీస్ నెం. 302, 3వ అంతస్తు, యంపిజె ఛాంబర్స్ వాక్‌దేవాడి, శివాజీనగర్, పూనె - 411 005, మహారాష్ట్ర

**(స్థిరాస్తి కొరకు) స్వాధీనతా ప్రకటన అనుబంధం IV**

దిగువ సంతకం చేసిన వ్యక్తి **అల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL),** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ("**SARFAESI చట్టం, 2002**") మరియు సెక్షన్ 13(12) కింద అందించబడిన అధికారాల వినియోగంలో సెక్యూరిటీ రూల్ 3తో చదవబడిన ఇంట్రెస్ట్ (అమలు) రూల్స్, 2002 ("**ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్**"). కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి (సమిష్టిగా "రుణగ్రహీతలు"గా సూచిస్తారు) క్రింద పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి జారీ చేసిన డిమాండ్ నోటీసు(లు) పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసు. రుణగ్రహీతలు ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైతే, దిగువ సంతకం చేసిన వ్యక్తి సబ్-సెక్షన్(4) కింద అతనికి అందించబడిన అధికారాల యొక్క అతి పెద్ద పరిమాణంలో క్రింద వివరించిన ఆస్తిని సింబాలిక్ / భౌతికంగా స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీతలు మరియు సాధారణంగా ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడిన సెక్షన్ 13లోని సెక్షన్. సురక్షిత ఆస్తులు. ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించకూడదని హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు దాని వడ్డీతో పాటు ఇక్కడ పేర్కొన్న మొత్తానికి ACHFL ఛార్జీకి లోబడి ఉంటాయి.

| Sr. No. | రుణగ్రహీత/ సహరుణగ్రహీత పేరు | డిమాండ్ నోటీసు తేది & వ్యయం (రూ.లలో) | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ దిలీప్ దేవరపల్లి (దరఖాస్తుదారు)<br>2. శ్రీమతి అనూష దేవరపల్లి (సహ-దరఖాస్తుదారు-1<br>3. శ్రీ రత్నాకర్ దేవరపల్లి (సహ-దరఖాస్తుదారు-2<br>4. శ్రీ నాగ చైతన్య యాదల (హామీదారు)<br>LAN: 1462020100028 | 14-05-2024<br>Rs. 9,13,426/-<br>30-04-2024 నాటికి (రూ. తొమ్మిది లక్షల పదమూడువేల నాలుగు వందల ఇరవై ఆరు మాత్రమే)<br>NPA Date: 30-04-2024 | 08-10-2024 |
| | **సురక్షిత ఆస్తి వివరణ:** ప్రాపర్టీ రిజిస్టర్డ్ పార్టిషన్ డీడ్ యొక్క మొత్తం ముక్క మరియు పార్శిల్, Doc.No.8757/2021, తేదీ 22/11/2021 ని చూడండి. 1) దేవరపల్లి రుక్మిణి, W/o. లేట్ దేవరపల్లి చిన్ని, 2) దేవరపల్లి దిలీప్, S/o లేట్ దేవరపల్లి చిన్ని. Regd. RCC భవనం (గ్రౌండ్ ఫ్లోర్)తో పాటు 70.23 చదరపు మీటర్లకు సమానమైన 84 చదరపు గజాల మేరకు ప్రకటన-కొలత R.S. నెం. 289/1, బేరింగ్ డోర్ నెం. 1/20-129, వార్డ్ నెం. 1, ఇంటి పన్ను రసీదు అసెస్మెంట్ నంబర్ 1068000722 ప్రకారం, పంచవటి కాలనీ, గుడివాడ మున్సిపాలిటీ, గుడివాడ టౌన్, కృష్ణా జిల్లా. మరియు సబ్ రిజిస్ట్రార్ గుడివాడ కార్యాలయం అధికార పరిధిలోకి వస్తుంది, ఇది ఈ విధంగా సరిహద్దులుగా ఉంటుంది: తూర్పు వైపు మరియు పంట కాలువ వెస్ట్-మునిసిపల్ రహదారిపై మరియు వైపు ఆన్ మరియు నార్త్-సైట్, ఒంగూరి విజయ బాబు ఇల్లు దక్షిణం వైపు, దేవరపల్లి సుశీలమ్మ ఇల్లు. | | |
| 2 | 1. శ్రీ రమేష్ పావులూరి (దరఖాస్తుదారు)<br>2. శ్రీమతి కుమారి పావులూరి (సహ-దరఖాస్తుదారు-1)<br>3. శ్రీ గణేష్ పావులూరి (సహ-దరఖాస్తుదారు-2)<br>4. శ్రీ ఆది లక్ష్మీ పావులూరి (సహ-దరఖాస్తుదారు-3)<br>LAN: S146202000033 | 09.07.2024<br>Rs. 3,66,122/-<br>30-06-2024 నాటికి (మూడు లక్షల అరవై ఆరువేల నూట ఇరవై రెండు రూపాయలు మాత్రమే)<br>NPA Date: 30-06-2024 | 08-10-2024 |
| | **సురక్షిత ఆస్తి వివరణ:** ఆస్తి సైట్ యొక్క మొత్తం ముక్క మరియు పార్శిల్ కలిగి ఉన్న R.S. సంఖ్య:57 242 చదరపు గజాల విస్తీర్ణంలో. 202.336 చదరపు మీటర్ల స్థలంతో సమానమైన భవనం బేరింగ్ డోర్ నంబర్ 2-7, బండారుగూడెం గ్రామం & గ్రామ పంచాయతీ, బాపులపాడు మండలం, కృష్ణా జిల్లా, మరియు సబ్ రిజిస్ట్రార్ కానుమోలు కార్యాలయ పరిధిలోకి వస్తుంది మరియు పైన పేర్కొన్న సరిహద్దుల వలె ప్రత్యేకంగా వివరించబడింది. తూర్పు- పంచాయతీ రోడ్డు పశ్చిమం- మగసాల కమలం ఆస్తి ఉత్తరం- గోగులమూడి కోటయ్య ఆస్తి దక్షిణ రహదారి. | | |

**రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతలు మరియు హామీదారులకు చట్టబద్ధమైన నోటీసు**

రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీత(లు) మరియు గ్యారంటర్(లు) ఆస్తి గురించి హెచ్చరించడానికి ఇందుమూలంగా ఉంచబడింది. పబ్లిక్ వేలం/టెండర్ల ద్వారా ఇకమీదట ఎప్పుడైనా విక్రయించబడవచ్చు మరియు భద్రతా (ఆసక్తి) అమలు నియమాలు, 2002లోని రూల్ 6,8 & 9 ప్రకారం దీనిని నోటీసుగా కూడా పరిగణించవచ్చు.

సం/-
అధీకృత అధికారి
ALTUM CREDO HOME FINANCE PVT. LTD. (ACHFL)

స్థలం: విజయవాడ
తేది: 10-10-2024

సూర్య
విజయవాడ
గురువారం
10 అక్టోబర్ 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

రోజు రోజుకు తన దైన విప్లవాత్మక పంథాలో కొనసాగుతూ అసాధ్యాలను సుసాధ్యం చేస్తున్నది ఈ టెక్నాలజీ అనే మాయల మరాఠి. అంతు చిక్కని మానవ మేధస్సు,చంద్ర మండలంపై కూడా అవసాలు ఏర్పాటు చేసుకునే దిశగా దూసుకు పోతున్నది ఈ మానవాళి యొక్క విజ్ఞానం.'కొత్త ఒక వింత పాత ఒక రోత ' అనే నీతి సామెత ఈ టెక్నాలజీ పుణ్యమా అని ఇప్పుడు మన పుడమిలో మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది అనే మాట సత్య దూరం కాదు. ఎన్నెన్నో విస్తుగొలిపే సరికొత్త ఆవిష్కరణలు,ఇక పసిపిల్లల మేధోశక్తి అయితే అబ్బుర పరిచేలా వుంది. ఒక విధంగా చెప్పాలంటే వారి జ్ఞాపక శక్తి చెప్పజాలంగా పరిణమించింది,ప్రతి ఒక్కరిని మతిపోగొట్టేలా,చూపరులను తల తిప్పుకోలేని విధంగా

## ఊహకు అందని మాయాజాలం

అమితంగా ఆకట్టుకునేలా ఉంటున్నది. ఈనాడు ప్రతి రంగంలో టెక్నాలజీ తనదైన పాత్రను పోషిస్తూ ఆచరణసాధ్యం కానీ అనేక సవాళ్ళను విజయవంతంగా అధిగమిస్తూ, వాయు వేగంతో దూసుకుపోతూ విజయానికి మరో ప్రతి రూపంగా,పర్యాయ పదంగా నిలుస్తున్నది అనే మాట సత్య దూరం కాదు. అంతేకాదు ఈ కంప్యూటర్ యుగంలో ఏ పెద్ద,చిన్న సంస్థ అయిన అఘా మేఘాల మధ్య విజయాన్ని అతి తక్కువ కాలంలో హస్తగతం చేసుకోవాలంటే మాత్రం టెక్నాలజీ అనే ఆయుధాన్ని వజ్రాన్ని ఎలా సానబెడితే మంచి రూపును, వెలుగును సంతరించుకుంటుందో ఆ విధంగా ఒక సక్రమమైన పంథాలో ఉపయోగించుకుంటే మాత్రమే ఈ వజ్రాయుధం వంటి టెక్నాలజీ ఏ సంస్థ ను అయిన మనం కలలో కూడా ఊహించని విధంగా ఉన్నత శిఖరాలను తీసుకువెళ్ళగలదు అనడంలో ఎలాంటి సందేహం లేదు. అదే ఈ టెక్నాలజీ ప్రత్యేకత,గొప్పతనం. అంతేకాదు ఈ టెక్నాలజీ పుణ్యమా అని గతం కంటే కూడా ఇప్పుడు ప్రతి రంగంలో ఎక్కువ శ్రమకు ఏ మాత్రం తావులేకుండా అతి తక్కువ కాలంలోనే మంచి ఫలితాలు రాబట్టడానికి ఈ నూతన టెక్నాలజీ ఆవిష్కరణ ఓ చుక్కానిలా,దిక్సూచిలా,ఒక అపద్బాంధవునిలా ఓ అసాధారణ పాత్రను పోషిస్తున్నది అనే మాట అక్షర సత్యం. ఏదిఏమైన ముమ్ముందు ఈ విశాల ప్రపంచంలో ఇంకెన్ని వింతలు,విడ్డురాలు సాక్షాత్కారించబోతున్నాయో ఒక్కసారి మనం తలుచుకుంటేనే మన రోమాలు నిక్కబోడుసుకుంటాయి అనే మాట ఎవ్వరూ కాదనలేని ఓ పచ్చి నిజం. ఇక కంప్యూటర్ అనుసంధానంగా అన్ని చోట్ల,దాదాపుగా ప్రతి రంగంలో పనిచేయగలిగే రోబోల కాలం ఈ టెక్నాలజీ విప్లవం మూలాన ఓ వాయువేగంలా వచ్చిపడి ఈ మానవమేధస్సుకే పరీక్ష పెట్టేలా తమ సత్తా చాటుతున్నది అనే మాట నూటికి నూరుపాళ్ళు సత్యం అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఏమైనా ' ఆకాశానికి నిచ్చెన వేయడమా అనేది ఒకప్పుడు గోంతెమ్మ కోరికలా ఉండేది,కానీ ఇప్పుడు నిజంగానే ఈ టెక్నాలజీ మాయతో అది నిజం కాబోతున్న తీరుతెన్నులు నమ్మశక్యం కానీ వాస్తవం మన కళ్ళ ముందు సాక్షాత్కరిస్తున్నది. ఒక మాటలో చెప్పాలంటే ఈ మాయల పక్కిరి లాగా ' తిమ్మిని బమ్మి బమ్మిని తిమ్మి చేసేలా ' ఈ టెక్నాలజీ విప్ల వం,అలజ డి,వైభవం ఇప్పుడు తన విశ్వరూపం చూపుతూ ఓ కొత్త శకానికి నాంది పలికేలా మన మానవాళిని ఏ మాత్రం ఊపిరి సడలని వ్వకుండా ఉక్కిరి బిక్కిరి చేస్తున్నది అనే మాట ఎవ్వరూ కాదనలేని అక్షర సత్యం. ఈ సందర్భంగా మన టెక్నాలజీ మాయ ప్రపంచానికి ఒక్కసారి మనమంతా లాల్ సలాం,సెల్యూట్ చేద్దాం! జైహింద్

# ప్రజాస్వామ్య పటిష్టతకు జమిలి ఎన్నికలు కాదు, దామాషా ఎన్నికలే పరిష్కారం !

- అనేక వైఫల్యాలు, వ్యవస్థాగత లోపాలున్నప్పటికీ మన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచ దేశాల ప్రశంసలనందుకుంది.
- జమిలి ఎన్నికల అనుకూల వాదనలు సహేతుకమైనవా? జమిలి ఎన్నికల నిర్వహణను సమర్థించుకుంటూ బి.జె.పి చేస్తున్న వాదనలను పరిశీలిద్దాం
- పార్లమెంట్ లేదా అసెంబ్లీకి ఎన్నికైన ప్రజాప్రతినిధి వెంటనే మరణిస్తే ఏమి చేస్తారు?

వి.వి.కే సురేష్
9440345850



ఏ ప్రజాస్వామ్యంలోనైనా ఎన్నికలను ప్రజలు ఒక పెద్ద పండుగగా భావిస్తారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ విశిష్టమైనది మరియు అత్యంత విలక్షణమైనది. కోట్లాది మంది ఓటర్లు తమకున్న అత్యంత విలువైన మరియు రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన ఓటుహక్కును వినియోగించుకునే గొప్ప సందర్భమది. అనేక వైఫల్యాలు, వ్యవస్థాగత లోపాలున్నప్పటికీ మన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచ దేశాల ప్రశంసలనందుకుంది. ఒకే దేశం – ఒకే సంస్కృతి – ఒకే పన్ను అంటూ నిరంతరం ప్రచారం చేసే అధికార బి.జె.పి. ఇప్పుడు ఒకే ఎన్నిక నినాదంతో జమిలి ఎన్నికలకు సన్నద్ధమవుతోంది. బి.జె.పి. తన ఎన్నికల ప్రణాళికలో కూడా ఈ అంశాన్ని పేర్కొన్నది. కేంద్ర మంత్రివర్గం ఇటీవల జమిలి ఎన్నికలకు ఆమోదాన్ని తెలిపింది. దేశంలో సవివరమైన చర్చలు జరగకుండానే మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పడిన ఉన్నతస్థాయి కమిటీ చేసిన సూచనలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. జమిలి ఎన్నికలను పూర్తిగా సమర్థించేవారే కమిటీలో ఉన్నప్పుడు అది నిపుణుల కమిటీ ఎలా అవుతుంది? మొదటి దశలో లోక్‌సభ మరియు రాష్ట్రాల అసెంబ్లీలకు, రెండవ దశలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయని, ఈ ప్రక్రియను 2029 నుండి అమలు చేస్తామని కేంద్ర కేబినెట్ అనంతరం ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. దీనికి సంబంధించిన పలు రాజ్యాంగ సవరణలను మూడింట రెండొంతుల మెజారిటీతో పార్లమెంట్ ఆమోదించాల్సి ఉంటుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సగానికి పైగా రాష్ట్రాల శాసనసభలు తమ అంగీకారం తెలియచేయాలి. జమిలి ఎన్నికలు ఆచరణ సాధ్యంకాదని, అధికార కేంద్రీకరణకు మార్గాన్ని సుగమం చేయడమేనని, మన దేశ సమాఖ్య వ్యవస్థ మరియు రాజ్యాంగ మౌలిక సూత్రాలపైన దాడి చేయడమేనని ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఈ అంశంపై దేశవ్యాప్తంగా తీవ్రమైన చర్చ జరుగుతోంది. జమిలి ఎన్నికల అనుకూల వాదనలు సహేతుకమైనవా? జమిలి ఎన్నికల నిర్వహణను సమర్థించుకుంటూ బి.జె.పి చేస్తున్న వాదనలను పరిశీలిద్దాం. దేశంలో తరచూ ఎక్కడోక్కడ జరుగుతున్న ఎన్నికల వల్ల అభివృద్ధికి ఆటంకమేర్పడుతుందనేది ఒక అభిప్రాయం. ప్రపంచంలోనే మన ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోందని, దీనికి మన జి.డి.పి గణాంకాలే రుజువని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. కోట్లాది మందిని పేదరికం నుండి బయటపడేశామని, అనేక అభివృద్ధి పథకాలు అమలు చేయడం వల్లనే ఇది సాధ్యపడిందని పదే పదే ప్రధానమంత్రి స్వయంగా అంటున్నారు. ఐదు ట్రిలియన్ డాలర్ల జి.డి.పితో త్వరలో అమెరికా, చైనా తర్వాత మూడవ స్థానంలోకి మన ఆర్థిక వ్యవస్థ చేరుకుంటుందని కేంద్ర ఆర్థికమంత్రి తన బడ్జెట్ ప్రసంగంలోనూ చెప్పారు. దేశ ఆర్థిక ప్రగతికి సంబంధించిన గణాంకాలతో ప్రతిపక్షాలతోపాటు అనేకమంది ఆర్థికవేత్తలు కూడ విభేదిస్తున్నారు. అది వేరే రకమైన చర్చ. మరి ప్రభుత్వం చెబుతున్న లెక్కలు నిజంగా సరైనవనుకుంటే అభివృద్ధికి తరుచూ జరిగే ఎన్నికలు ఎలా ఆటంకమవుతాయి ?

జమిలి ఎన్నికల ప్రస్తావన దేశం ముందున్న మౌలిక సవాళ్ళ నుండి ప్రక్కదారి పట్టించేందుకే అన్న చందాన ఉంది. కోట్లాది మంది ప్రజల కొనుగోలు శక్తి పడిపోయింది. దేశంలో ఉపాధి కొరత చరిత్రలో ఎన్నడూ లేని స్థాయికి చేరుకుంది. అధిక ధరలు ప్రజల ఆదాయాల్ని హరిస్తున్నాయి. విద్య, ఆరోగ్యం ఖర్చులు పెను భారమయ్యాయి. తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించక దేశ రైతాంగం అల్లాడుతున్నారు. రోడ్లపైకి కుటుంబాలతో వచ్చి అన్నదాతలు దీర్ఘకాలంగా పోరాడుతున్నారు. జి.ఎస్.టి భారం వల్ల చిన్న, మధ్యతరహా పరిశ్రమలు లక్షల సంఖ్యలో మూతపడుతున్నాయి. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సి.ఎమ్.ఐ.ఇ) నివేదిక ఉపాధి సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సాఫ్ట్‌వేర్ రంగంలోను ఉపాధి పరిస్థితి క్లిష్టతరంగా మారింది. పలు కంపెనీలు ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఉద్యోగుల వేతనాలను నియంత్రిస్తున్నాయి. ముఖ్యమైన ఇటువంటి సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాల్సి ఉంది. అందువల్ల అభివృద్ధికి తీవ్ర అవరోధం లేదా అసలు కారణం స్పష్టమైన ఆర్థిక విధానాల నమూనా కొరవడటమేకానీ, ఎన్నికలు ఎంతమాత్రం కాదు. ఇక రెండవ వాదన – జమిలి ఎన్నికల ప్రభుత్వ ఖర్చు తగ్గిపోతుందని. ఈ వాదనను సరిగ్గా విశ్లేషిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. 2023–24 సంవత్సరానికి ఎన్నికల కోసం కేంద్రం కేటాయించింది కేవలం రూ. 466 కోట్లు మాత్రమే. పైగా అది ఎన్నికల సంవత్సరం కాబట్టి. అదే 2022–23 సంవత్సరానికి కేటాయించినది రూ. 320 కోట్లు మాత్రమే. రాష్ట్రాలు కూడా ఎన్నికల ఖర్చును భరిస్తాయి. అసలు దేశంలోని శతకోటీశ్వరులు, సంపన్నులపై 0.01శాతం అదనంగా పన్ను విధిస్తే ఎన్నికల ఖర్చుతోపాటు ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుతుంది. నేటికీ కోట్లాదిమంది పేదలున్న దేశంలో ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వం చేసే ఖర్చు వల్ల ప్రజలకు అనేక రూపాల్లో మేలు చేకూరుతుంది. జమిలి ఎన్నికల వల్ల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి పెద్ద సంఖ్యలో ఇ.వి.ఎమ్‌లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిని, రక్షణ సిబ్బందిని కేటాయించాలి. వారి శిక్షణ కోసం కూడా ఖర్చు పెట్టాలి. అందువల్ల ఖర్చు విషయంలో ప్రభుత్వం చేస్తున్న వాదనలు వాస్తవ విరుద్ధంగా ఉన్నాయి. ఎన్నికలు తరచూ జరగడం వల్ల ఇప్పటి వరకు విధానపర నిర్ణయాలు చేయడంలో ఏనాడూ ఆటంకమేర్పడలేదు. ప్రజల ప్రయోజనాలకు, వారి స్వేచ్ఛకు జమిలి ఎన్నికలు విఘాతమే. ప్రభుత్వాల దూకుడుకు, ప్రజావ్యతిరేక నిర్ణయాలకు కళ్ళెం వేసేది ప్రజలు మాత్రమే. మధ్యమధ్యలో జరిగే ఎన్నికల వల్ల అధికారంలో ఉన్న వారికి చెక్‌పెట్టి నియంత్రించేది ప్రజలే. మొత్తం అన్ని ఎన్నికలు ఒకేసారి జరిగితే ప్రజలు తమ స్వేచ్ఛను కోల్పోవడమే. పైగా బడా కార్పోరేట్ వర్గాల దోపిడీకి ఐదేళ్ళపాటు స్వేచ్ఛ నివ్వడమే. సామాన్యులకు మాత్రం ఇక్కట్లు తప్పవు. జమిలి ఎన్నికల వల్ల పలు సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశముంది. పార్లమెంట్ లేదా అసెంబ్లీకి ఎన్నికైన ప్రజాప్రతినిధి వెంటనే మరణిస్తే ఏమి చేస్తారు? అధికార పార్టీ మధ్యలో మెజారిటీ కోల్పోయి ప్రభుత్వం కూలిపోతే ప్రత్యామ్నాయ మేమిటి? అటువంటి ప్రత్యామ్నాయం ప్రజాస్వామ్యయుతమవుతుందా? రాజ్యాంగ బద్ధమవుతుందా? 2026, 2027లో జరగాల్సిన కొన్ని రాష్ట్రాల అసెంబ్లీల భవితవ్యం ఏమిటి ? దామాషా ఎన్నికలే పరిష్కారం ! మన దేశ ప్రజాస్వామ్య పటిష్టతకు అవసరమైన పరిష్కారాలను అన్ని రాజకీయపార్టీలు కలసికట్టుగా ఆలోచించి అందుకు తగిన కార్యాచరణ రూపొందించి దానికి చట్టబద్ధత కల్పించాలి. ఎన్నికల సంస్కరణలను తక్షణమే చేపట్టి దామాషా

– ఎన్నికల పద్ధతిని ప్రవేశ పెట్టాలి. పార్టీల మ్యానిఫెస్టోలను, వారి విధానాలను సమగ్రంగా విశ్లేషించుకుని రాజకీయపార్టీలకు ప్రజలు ఓటు వేయడం న్యాయ సమ్మతమైన, ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య ప్రక్రియ. ప్రస్తుత పద్ధతిలో రాజకీయ పార్టీలకు లభించిన ఓట్లశాతం, ఆయా పార్టీలు గెలిచిన సీట్లకు ఉన్న తేడా అసంబద్ధంగా ఉంటోంది. ఎన్నో సందర్భాల్లో ఇది రుజువైంది. అనేక దేశాల్లో దామాషా ఎన్నికల విధానం అమలవుతోంది.

– పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని తక్షణమే మార్చాలి. 10వ షెడ్యూల్‌ను సవరించి 1985లో ఫిరాయింపుల చట్టాన్ని చేశారు. దాదాపు ప్రధాన రాజకీయ పార్టీలన్నీ అవకాశవాదంగా మారిపోయాయి. ఎలాగో పార్టీ టికెట్ దక్కించుకుని ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలోకి అకస్మాత్తుగా జొరబడటం, కనీస విలువలను పాటించక పోవడం నేటి రాజకీయ వ్యవస్థలో నున్న పెద్ద బలహీనత. పార్టీకోసం దశాబ్దాలుగా కష్టపడి త్యాగాలు చేసిన సొంత పార్టీ వారిని విస్మరించడం, నిర్లక్ష్యం చేయడం క్షమించరానిది. ఫిరాయింపుల ఫలితంగా ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలే పలు రాష్ట్రాలలో మారిపోయాయి. దీనికి చట్ట సవరణల ద్వారా అడ్డుకట్ట వేయాలి.

– పార్లమెంట్, రాష్ట్రాల అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు ఖచ్చితమైన షెడ్యూలు విడుదల చేయాలి. చట్ట సభల సమావేశాలు తక్కువ రోజులు జరుగుతున్నాయి. కనీసం 100 రోజులు జరగాలి. 17వ లోక్‌సభ సమావేశాలు చరిత్రలో లేని విధంగా అతి తక్కువ రోజులు జరిగాయి. పార్లమెంట్ స్టాండింగ్, సెలెక్ట్ కమిటీలకు ప్రాధాన్యత లేకుండా పోయింది. అత్యంత ముఖ్యమైన బిల్లులపై అర్థవంతమైన చర్చలు జరగడం లేదు. దీన్ని అధిగమించాలి.

– చట్ట సభలలో మహిళల ప్రాతినిధ్యం అత్యంత తక్కువగా ఉంది. మహిళా రిజర్వేషన్ చట్టరూపం దాల్చింది. నేటికీ అమల్లోకి రాలేదు. అన్ని రాజకీయ పార్టీలు చట్టసభల్లోను, తమ పార్టీలకు సంబంధించిన వేర్వేరు కమిటీల్లోను మహిళలకు సరైన అవకాశాలను కల్పించాలి. అప్పుడే మన ప్రజాస్వామ్య వ్యవస్థ పురోగమిస్తుంది.

– ఇటీవల కాలంలో గవర్నర్లు, స్పీకర్లు నిర్వహిస్తున్న పాత్ర వివాదస్పదమవుతోంది. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాల నిర్ణయాలకు గవర్నర్లు ఉద్దేశపూర్వకంగా చెక్ పెడుతున్నారు. కేరళ, తమిళనాడు, ఢిల్లీ వంటి రాష్ట్రాలలో గవర్నర్ల తీరు ఆందోళన కల్గిస్తోంది. పార్టీ ఫిరాయింపుల విషయంలో అసెంబ్లీ స్పీకర్లు అనుసరిస్తున్న వైఖరి, చేస్తున్న జాప్యం రాజ్యాంగ నియమాలకు విరుద్ధంగా ఉంటోందనే ఆరోపణలు వస్తున్నాయి. అనేక సందర్భాలలో చివరకు సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. రాజ్యాంగ పరిరక్షకులైన గవర్నర్లు, స్పీకర్ల పాత్రపై చర్చ జరగాలి.

– ఎన్నికల్లో డబ్బు పాత్ర పెచ్చురిల్లిపోయింది. కార్పోరేట్స్, క్రిమినల్స్ అడ్డగోలుగా రాజకీయాల్లోకి ప్రవేశించి తమకనుకూలమైన రాజకీయ పార్టీలను గుప్పిట్లో పెట్టుకుని వ్యవస్థల్ని శాసిస్తున్నారు. అసోసియేషన్ ఆఫ్ డెమోక్రాటిక్ రిఫామ్స్ (ఎ.డి.ఆర్) విడుదల చేస్తున్న నివేదికలను పరిశీలిస్తే మన రాజకీయ వ్యవస్థపై ఎటువంటి దుష్ప్రభావం పడిందో స్పష్టమవుతుంది. రాజకీయాలపట్ల ఆసక్తి గలవారు, నిజాయితీపరులు, మేధావులు చట్టసభల్లో ప్రవేశించే అవకాశాలను కోల్పోతున్నారు. చివరకు ఎన్నికల కమీషన్ స్వతంత్రత కూడ ప్రశ్నార్థకంగా మారిపోతోంది. వీటిని అరికట్టే సకల ప్రయత్నాలు ముందు జరగాలి. జమిలి ఎన్నికల వల్ల ప్రజలకు మేలు కలుగుతుందా !అంతర్జాతీయ పరిణామాల నుండి జాతీయ పరిస్థితులు, ప్రభుత్వ విధానాలు, పార్టీల వైఖరి, వారి మ్యానిఫెస్టోలు, రాష్ట్ర పరిస్థితులు, స్థానిక సమస్యల వరకు – వీటన్నింటిని ఏకకాలంలో బేరీజు వేసుకుని, సమగ్రంగా విశ్లేషించుకుని, సరిగ్గా సమీక్షించుకుని తమ ఓటుపై నిర్ణయం తీసుకోగల్గిన అవగాహన, సమర్థత, విజ్ఞత మొత్తం ఓటర్లందరికీ ఉంటాయని ఆశించడం అత్యాశే అవుతుంది. విడివిడిగా ఎన్నికలు జరిగితేనే ప్రజలకు మేలు. లోక్‌సభ ఎన్నికలతోపాటు ఏ ఇతర ఎన్నికలు జరుగకూడదు. మధ్యమధ్యలో ఎన్నికలు జరిగితేనే రాజకీయ పార్టీలకు జవాబుదారీతనం ఉంటుంది. రాజకీయ పార్టీల నాయకులకు ప్రజల దగ్గరకు నిరంతరం వెళ్ళాల్సిన పరిస్థితులు ఉండాలి. ప్రజల ఆకాంక్షలను, అభిప్రాయాలను తెలుసుకునే అవకాశం వారికి కూడా కలుగుతుంది. ప్రజలకు, పార్టీలకు మధ్య ముఖ్యమైన వారధి ఎన్నికలే. ఎన్నికల తర్వాత పార్టీల నాయకులు ప్రజలకు కనిపించరనే ఆరోపణలు నిత్యం చూస్తూనే ఉన్నాం. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికల ప్రక్రియను అమలు చేసే ఆలోచనను విరమించి ప్రజాస్వామ్య పటిష్టతకు, పరిరక్షణకు అవసరమైన అన్ని మార్పులను మన రాజకీయ వ్యవస్థ చేపట్టాలి. అధికార బి.జె.పి దీనికి ముందుగా చొరవ చూపాలి. ఎన్నికల సంస్కరణలను తక్షణమే చేపట్టాలి. రాజకీయ, ఆర్థిక, సామాజిక సవాళ్ళను ధీటుగా అధిగమించేందుకు కృషిచేయాలి. దేశహితం కోసం ప్రజాస్వామ్యవాదులు, వివిధ రంగాల నిపుణులు, అనుభవజ్ఞులు, మేధావులు తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలి. దేశంలోని మన రాజకీయ వ్యవస్థపై ఒత్తిడి తీసుకురావాలి.

# ప్రమాదంలో మానవ మనుగడ

- భూగ్రహం పై ఉన్న వేలాది లక్షలాది జీవాల్లో బుద్ధిగల జీవి మానవ జాతి
- మానవ సాంస్కృతిక విప్లవంలో భాగంగా మానవుడు వర్ణం,మతం,కులం, ప్రాంతీయ,భాషా పర తారతమ్యాలని పెంచి పోషించుకుంటున్నాడు
- ఆధునిక సమాజంలో జీవిస్తూ కూడా తెలియకుండానే ప్రాకృతిక వ్యవస్థని అమలు పరుస్తున్నాం

బి పుల్లెంల గణేష్
9553041549



జీవ పరిణమ పరివర్తన సిద్ధాంతం ఆధారంగా కొన్ని వేల లక్షల సంవత్సరాల క్రితం ప్రకృతిలో ఉన్న పంచభూతాల మధ్య జరిగిన సంఘర్షణలో భాగంగా.. భూ గ్రహంపై ఎన్నో వేల లక్షల జాతుల జీవాలు పురుడు పోసుకున్నాయి. అయితే నేడు మానవుడు సాధించిన నాగరికత ప్రగతిలో భాగంగా ఒక భూ గ్రహం మాత్రమే వివిధ జీవరాశు లకి మనుగడ సాగించడానికి అనుకూలపైన ప్రాంతం కాగా, భూగ్రహం పై ఉన్న వేలాది లక్షలాది జీవాల్లో బుద్ధిగల జీవి మానవ జాతి మాత్రమేనని జగమెరిగిన సత్యం. అయితే ఆనాటి ప్రాచీన కాలం నుండి నేటి ఆధునిక సమాజం వరకు అన్ని జీవరాశుల మనుగడ లో భాగంగా మానవుడు కూడా మనుగడ సాగించడానికి పోరాటం చేస్తూనే ఉన్నాడు. నాటి ప్రాచీన కాలంలో మానవుడు మేధస్సు మెరుగుపడక ఒకరిని ఒకరిని చంపుకొని క్రూరమైన జీవరాశులతో పాటు తేడా లేకుండా జీవిస్తే, నేడు ఇంత ఆధునిక సమాజంలో ఉండి కూడా క్రూరమైన జంతువుల వలె మానవుడు ప్రవర్తిస్తూ జీవిస్తున్నాడని లోతుగా ఆలోచిస్తే నిరూపణ కాపాడుతుంది. అన్ని జీవరాశుల వలె మానవుడు తోటి మానవుడిని చంపుకోకుండా తన ఉనికిని కాపాడుకోవడం కోసం తోటి మానవుడితో రక్త సంబంధాలు, బంధుత్వాలు పెట్టుకొని నేటి వరకు మానవుడు మనుగడలో ఉండగలుగుతున్నాడు. ఇక రోజురోజుకీ మానవుడు సాధించిన ప్రగతి నాగరికతలో భాగంగా మెరుగైన జీవన విధానాన్ని సాగించడం కోసం మానవ సాంస్కృతిక విప్లవంలో భాగంగా మానవుడు వర్ణం,మతం,కులం, ప్రాంతీయ,భాషా పర తారత మ్యాలని పెంచి పోషించుకుంటున్నాడు. వీటిలో భాగంగానే మానవుడు మరింత గొప్పగా జీవించడానికి భయభ్రాంతులతో కూడిన మెరుగైన జీవన విధానం ఉండటం కోసం దైవత్వాన్ని సృష్టించుకుని తనకు తానుగా స్వీయ క్రమశిక్షణ విధానాన్ని పాటిం చుకొని మానవుడు చేసే తప్పు బిఒప్పుల్లో భాగంగా దైవత్వాన్ని సృష్టించుకున్నాడు. ప్రాచీన కాలంలో మానవ మనుగడని కాపాడడం కోసమే దైవత్వాన్ని సృష్టించుకున్న మానవుడు నేడు అదే దైవత్వం పేరుతో సాటి మానవుడి పైనే స్వేచ్ఛ సమానత్వ సోదరభావ నైతిక మానవ విలువ లేకుండా తోటి మానవుడిని బుద్ధిలేని జీవి వలె క్రూరంగా చంపుతూ రాక్షస ఆనందాన్ని పొందుతున్నాడు. ప్రాచీన కాలం నుండి నేటి ఆధునిక సమాజం వరకు మానవుడు తోటి మానవుడితో సంబంధాలు పెట్టుకొని వర్ణం జాతి మతం కులం భాష వివిధ భేదాలతో వివిధ దేశాలుగా ఏర్పాటు చేసుకొని తమ తమ దేశాలను కాపాడుకోవడం కోసం ఎంతో అత్యాధునికమైన రక్షణ ఆయు ధాలని మానవుడు తయారు చేసుకున్నాడు. ప్రాచీన కాలంలో దేవుడే మానవుడిని కాపాడుతాడని దైవత్వాన్ని సృష్టించుకుని నేడు అదే మానవ మనుగడని ఉనికిలో ఉంచడం కోసం కాకుండా వివిధ మతాల దైవత్వాన్ని ఉనికిలో ఉంచడం కోసం సాటి మానవుడి పైనే శత్రుత్వాన్ని పెంచుకొని ప్రతి దినము సాటి మానవుడిని చూసి భయంతో బిక్కు బిక్కున జీవిస్తున్నాడు. ప్రకృతి ధర్మంలో భాగంగా ఒక జీవి బ్రతకా లంటే మరొక జీవి పై ప్రత్యక్షంగా పరోక్షంగా ఆధారపడక తప్పదు, అందులో భాగంగానే అవసరానికి మించి ఒక జీవిని చంపి మరొక జీవి జీవించాల్సిన పరిస్థితి సహజంగా ఉండినప్పటికీ, నేడు ఆ సహజ సూత్రాలను మానవుడు తన స్వార్థ ప్రయోజనల కోసం తోటి మానవుడిని చంపే అనాగరికంలోకి నెట్టివేయబడ్డాడు. కానీ నేడు మానవుడు ఏర్పాటు చేసుకున్న కుల మత వర్ణం ప్రాంతం భాష వివిధ తారతమ్యాల్లో భాగంగా సాటి మనిషిని చంపే పరిస్థితిలోకి మానవుడి ఉనికి నెట్టి వేయబడింది. అంటే ఆధునిక సమాజంలో జీవిస్తూ కూడా తెలియకుండానే ప్రాకృతిక వ్యవస్థని అమలు పరుస్తున్నాం. ప్రాకృతిక వ్యవస్థ అంటే ఎంతోమంది రాజనీతిజ్ఞుల అభిప్రాయం ప్రకారం రాజ్యం రాజకీయ జీవితం ఏర్పడక ముందు మానవుడు కొనసాగించిన జీవన విధానమే "ప్రాకృతిక వ్యవస్థ" ఈ ప్రాకృతిక వ్యవస్థలో మనిషి మనిషికి మధ్య స్వేచ్ఛ సమానత్వ సోదరభావ వివిధ మానవతా విలువలు లేవు. ప్రాచీన కాలంలో మానవుడు వివిధ క్రూరమైన జంతువుల నుండి తనను తాను కాపాడుకోవడం కోసం రక్షణ కోసం వివిధ మూలకాలతో ఆయుధాలని తయారు చేసుకుంటే నేడు అదే మానవుడు తోటి మానవుడి నుండి రక్షణ పొందడం కోసం ఎంతో ప్రమాదకరమైన మరణాయుధాలను తయారు చేసుకొనిన నేటి ఆధునిక మానవులుగా గొప్ప నాగరికతనీ ప్రగతిని సాధించామని చెప్పుకోవాలో సాటి మనిషిని చూసి ఎలాంటి వివక్షతలు చూపకుండా సాటి మనిగా చూడలేక పోతున్నందుకు సిగ్గు పడే పరిస్థితులకు మానవ సమాజం నెట్టి వేయబడినందుకు బుద్ధి జీవులుగా నేడు మనం ఆలోచించాల్సిన సందర్భం నెలకొన్నది. మానవ నాగరికతలో భాగంగా మా దేశం, మా మతం, మా ప్రాంతం మాత్రమే గొప్పగా విరిజిల్లాలని రక్షణ ఆయుధాలని తాయారు చేసుకొని మానవ జాతి భవిష్యత్ లో అన్ని జీవరాశులతో పాటు సమానంగా ఉనికి ఉంటదా..? అనే పరిస్థితి ఎంతో లోతుగా ఆలోచిస్తే కానీ అర్థం కాని పరిస్థితి..! ఎందుకంటే సాటి మనిషిని చూసి స్వేచ్ఛ సమానత్వ సోదరభావ మానవ నైతిక విలువలతో గొప్పగా జీవించకుండా కారణాలు ఏవైనప్పటికీ మానవుడు సృష్టించుకున్న కులం మతం ప్రాంతం వర్ణం భాష దైవత్వం వివిధ తారతమ్యాలు మూలంగా ఒక విధంగా మానవ మనుగడనే ప్రమాదంలోకి నెట్టివేయ బడిందని స్పష్టంగా నిరూపణ కాపాడుతున్నది. ఒకనాడు ప్రాచీన కాలంలో వివిధ క్రూర జంతు సమూహాల నుండి మానవ ఉనికిని కాపాడుకోవడం కోసం వివిధ మూలకాలతో రక్షణ ఆయుధాలను తయారు చేసుకునే మానవుడే నేడు అదే మానవ సమాజం మనిషి మనిషి మధ్య స్వేచ్ఛ సమానత్వ సోదరభావ మానవ విలువలు పాటిస్తూ జీవించకుండా..?మానవ మనుగడకె ముప్పు తెస్తున్న మారణహోమం చేస్తున్న దుర్భేధ్యమైన ఆయుధాలు లేని మానవ సమాజాన్ని చూడగలమా అనే ప్రశ్న వేసుకుంటే సాధ్యమయ్యే పనేనా అని మరో ప్రశ్న రాక మానదు...? మొదటి ప్రపంచ యుద్ధ తదనంతరం ఏర్పడిన నానజాతి విఫలం అవ్వడం మూలంగానే రెండవ ప్రపంచ యుద్ధం జరిగి ఐక్యరాజ్య సమితి ఏర్పాటు అయ్యింది. దాదాపుగా ఏడాది పైగా రష్యా ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న భీకర యుద్ధం మూలంగా ఐక్యరాజ్య సమితి విఫలం అయ్యి మూడవ ప్రపంచ యుద్ధమే జరిగితే నేడు ప్రపంచ దేశాలకు ఉన్న అత్య ఆధునిక సంకేయ పరిజ్ఞానం మూలంగా అణు అనుబాంబుల తో యుద్ధాలు జరిగితే ఈ భూమి పై ఒక్క మానవ మనుగడకే కాదు సమస్త జీవరాశు లకే మానవుడు ముప్పు తెచ్చినవాడు అవుతాడు. అంటే ఒక విధంగా మానవుడు ప్రాచీన కాలం నుండి నేటి ఆధునిక కాలం వరకు సాధించిన ప్రగతిలో భాగంగా నేడు మరణహోమం చేసే రక్షణ ఆయుధలకే ప్రాముఖ్యతనిస్తున్నాడు కానీ సాటి మనిషితో మారణహోమం చేసే అనుబాంబులు,వివిధ ఆయుధాలు లేకుండా మానవతా విలువలతో గొప్పగా జీవించగలుగుతామనే పరిస్థితులు లేవని స్పష్టమవుతున్నది. కానీ ఒక మానవ సమాజం తప్ప మిగతా జీవరాశులన్నీ కూడా వాటికి ఎలాంటి రక్షణ ఆయుధాలు లేకుండా అయా జీవరాసులు బతకడం కోసమే మరో జీవి పై ఆధారపడుతూ సజాతి గల జీవరాశులు అన్నీ కూడా బుద్ధిలేని జీవరాశులు అయినప్పటికి ఐకమత్యంగా జీవించగలుగుతున్నాయి కానీ ఈ అనంత విశ్వంలో ఒక్క మానవ సమాజం మాత్రమే బుద్ధిగల జీవజాతి అయినప్పటికీ మానవులుగా తమకు తాము సృష్టించుకున్న మతం కులం వర్ణం ప్రాంతం భాష దైవత్వం మరియు మరెన్నో తారతమ్యాల మూలంగా మానవ సమాజమంతా సజాతీయంగా ఐకమత్యంగా జీవించలేక పోతున్నాం. అంటే బుద్ధిలేని ఇతర జీవరాశులను చూసి బుద్ధిజీవి అయినా మానవుడే నేడు సిగ్గు శరం బుద్ధి జ్ఞానం తెచ్చుకోవలసిన పరిస్థితిలోకి మానవ సమాజం నెట్టివేయబడింది. అంతిమంగా వేల లక్షల కోట్ల సంవత్సరాల పాటు మానవ సమాజం మనుగడ కొనసాగించాలంటే వివిధ జీవరాశులలో ఎలాగైతే బ్రతకడం కోసమే మనుగడ కొనసాగిస్తున్నయో మానవుడు కూడా అత్యాశని స్వార్థ బుద్ధిని పక్కకు పెట్టి మానవులుగా మనం సృష్టించుకున్న కుల మత వర్గ ప్రాంత దైవత్వం భాష వివిధ భేదాభిప్రాయాలని పాటించకుండా మానవ సమాజమంతా ఒక్కటేనని బ్రతకడానికి ఇలాంటి తారతమ్యాలు అవసరం లేదు..? అందులో భాగంగానే క్రూరమైన రక్షణ ఆయుధాలు అవసరత కూడా ఉండదు. ఇదంతా నేడు ఆధునిక సమాజంలో సాధ్యమానని ఆలోచిస్తే అసాధ్యంగా అనిపించినప్పటికీ, ఒక్కసారి మానవ పరిణామ క్రమాన్ని, గత చరిత్రను క్షుణ్ణంగా పరిశీలిస్తే ప్రాచీన కాలంలో మానవులుగా సృష్టించుకున్న కులం మతం దైవత్వం వివిధ విలువలు లేకపోయినప్పటికీ మానవుడికి ఆనాడు ఉనికి ఉన్నదని చరిత్ర నిరూపిస్తున్నది కానీ నేడు ప్రాచీన కాలం వలె ఆధునిక సమాజంలో మరి అనాగరికంగా జీవించాల్సిన పరిస్థితుల్లో కాకుండా మానవులుగా మనం తయారు చేసుకొనిన విలువలు,ధర్మాలు మానవుని ఉనికికి ప్రయోజనకరంగా ఉండాలి తప్ప, భవిష్యత్తు కాలంలో మానవ మనుగడకే ప్రమాదకంగా మారే మానవ విలువలని విస్మరించి మానవుని ఉనికి ఎల్లకాలం సస్యశ్యామలంగా ఉండే విలువలని సంస్కృతిని ఏర్పాటు చేసుకొని భవిష్యత్ తరాలకి గొప్ప ఆదర్శవంతమైన మార్గాన్ని చూపించాల్సిన సహజమైన బాధ్యత,విధి నేటి ప్రపంచ మానవులందరి పై ఉన్నదనే విషయాన్ని విస్మరించకుండా ఎంతో బాధ్యత యుతంగా జీవించాల్సిన ధర్మం మనందరిపై ఉన్నది.

## నులిపురుగు తెచ్చిన నోబెల్ పురస్కారం

ఈ సంవత్సరం వైద్య రంగంలో నోబెల్ ప్రైజ్ ఇద్దరు శాస్త్రవేత్తలు, అంబ్రోస్, రువ్ కున్ లకు సంయుక్తంగా లభించింది. జన్యువులను నియంత్రించే సూక్ష్మ ఆర్ ఎన్ ఏ ని కనుగొనడం ద్వారా వారు చరిత్రను సృష్టించారు. ఈ ఆవిష్కరణ ముమ్ముందు వైద్య రంగంలో ప్రత్యేకించి వ్యాధుల్ని అర్థం చేసుకోవడం,నియంత్రించడం,మెరుగైన చికిత్సలను అందించడంలో విప్లవాత్మక మార్పులు తీసుకురాగల ప్రాముఖ్యత కలది. ఇంతవరకూ అసంపూర్ణంగానే కొరుకుడు పడిన జన్యువుల నియంత్రణ విధానం అన్నది ఈ ఆవిష్కరణతో తేటతెల్లం అయ్యింది. శాస్త్రజ్ఞులు ఇరువురూ ఒక మిల్లీమీటరు మాత్రమే పొడవున్న నులిపురుగు( రౌండ్ వార్మ్)లో వివిధ రకాల కణాలుండడం చూసి తమ పరిశోధనకు ఎంచుకున్నారు. ఒక్కో రకం కణాల సముదాయం ఏర్పడడం లో సూక్ష్మ ఆర్ ఎన్ ఏ ల పాత్ర ఉన్నట్టు గుర్తించారు. ఆ సూక్ష్మ ఆర్ ఎన్ ఏ ని ప్రభావితం చెయ్యడం ద్వారా,ఏర్పడబోయే కణ సముదాయాల్లో మార్పులు తీసుకురాగలిగారు. 1993 లో గుర్తించిన విషయం,దశాబ్దం తర్వాత నిర్ధారణ అయింది. అదే పద్ధతి లో జంతు,మానవ జన్యువుల పనితీరులో సూక్ష్మ ఆర్ ఎన్ ఏ లు కీలక భూమిక పోషిస్తున్నట్లు వారి పరిశోధనల ఫలితంగా అర్థమైంది. ప్రతీ జీవిలో,ఒక్కో జీవకణం లో కేంద్రకం,ఆ కేంద్రకంలో డీఎన్ఏ, జన్యువులు ఉంటాయి. వాటిలో నిక్షిప్తమైన సకల సమాచారం ద్వారా,అవసరానికి అనుగుణమైన ప్రత్యేక ప్రోటీన్లు తయారై,వాటికి కేటాయించబడిన పాత్ర నిర్వహిస్తుంటాయి. అయితే సమాచారం అందించే జన్యువులను కొన్ని రకాల ప్రోటీన్లు నియంత్రించడం ద్వారా ఫలితాలు తారుమారు జరిగి కొన్ని రకాల వ్యాధులు,లోపాలు సంభవిస్తుంటాయి అని ఇంతవరకూ అనుకున్నారు. అయితే ఆ పాత్ర పోషించేది సూక్ష్మ ఆర్ ఎన్ ఏ లు అని తెలిసింది. కనుక భవిష్యత్ లో వాటినే టార్గెట్ చేసి పరిశోధించి, వైద్య రంగం కొత్త పుంతలు తొక్కగలదు. ( మిల్లీమీటర్ నులిపురుగు అయినా,టన్నుల బరువున్న ఏనుగు అయినా కణాలు,వాటిలో జన్యువులు వేటికవే ప్రత్యేకంగా పద్ధతిగా పనిచేస్తూ పోవడం ఎంత అద్భుతం!)

డా.డి.వి.జి. శంకరరావు, మాజీ ఎంపీ.
9440836931

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# దొడ్డిదారిలో రిజిస్ట్రేషన్ల పరంపర ఉపందుకున్నది!

ఈ మధ్యకాలంలో ఏదైనా ఉమ్మడి స్థిరాస్తి విషయంలోనో లేదా సొంత స్థలాల విషయంలోనే దొడ్డిదారిన ఒకరికి తెలియకుండా మరొకరి ఆస్తిని రిజిస్టర్ చేయించుకోవడం అనేది ఒక సర్వ సాధారణ విషయంగా మారిపోవడం అత్యంత బాధాకరమైన విషయం.'మోసే గాడిద కూసే గాడిదను చెడగోడుతుంది ' ఆ విధంగా రిజిస్ట్రేషన్ ఆఫీసులో ఒకరి మించి మరొకరు అన్నట్లుగా లాభాలకు రుచి మరిగిన కొంతమంది కాసులకు కక్కుతి పడి చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తూ నలుగురికి చెందాల్సిన ఉమ్మడి ఆస్తులను ఎదో ఒకరి పేరిట మాత్రమే రిజిస్ట్రేషన్ చేస్తూ మిగతా అందరి జీవితాలతో ఆటలాడుకోవడం అనేది ఈ మధ్యకాలంలో అక్కడక్కడ అడపదడప కొన్ని కేసులలో మన కళ్ళ ముందు బయటపడుతూనే వుంది అనే మాట సత్య దూరం కాదు. ' చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు ' తమ ఆస్తులు చట్ట విరుద్ధంగా వేరే వారి పేరిట రిజిస్టర్ అయిన తరువాత ఎలాగోలా తెలుసుకొని లబోదిబోమంటూ పోలీస్ స్టేషన్ల చుట్టూ,రిజిస్టర్ ఆఫీసుల చుట్టూ తిరిగి తమ గోడు వెళ్ళబోసుకుంటూ వుంటారు బాధితులు. అయితే జరిగిన పొరపాటు గ్రహించి ఎవరైనా మధ్యవర్తుల ద్వారానో,పోలీసుస్టేషన్ల ద్వారానో తిరిగి వేరొకరి పేరిట రిజిస్టర్ అయిన తమ ఆస్తులను తమ పేరిట రిజిస్టర్ చేయించుకోవాలంటే వేలాది,లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టాల్సిన దయనీయ పరిస్థితి నేటి సమాజంలో మనకు గొచరిస్తున్నది. దీనికి ప్రధాన కారణం రిజిస్ట్రేషన్ ఆఫీసులలో డబ్బు ప్రధాన పాత్ర పోషిస్తుండటం,'డబ్బుతో తిమ్మిని బమ్మి బమ్మిని తిమ్మి చేయొచ్చు ' అనే టక్కు టమరా విద్యలను బాగా నేర్చుకున్న కొంతమంది ప్రబుద్దులు ఇలా అడ్డదారిన ఇతరుల ఆస్తులను తమ పేరిట రిజిస్టర్ చేయించుకొని వికట్టహాసం చేస్తూ వుంటారు. ఇలాంటి బడుద్దాయిలు చట్టం అనేది తమ చుట్టంగా భావిస్తూ వాటితో నిత్యం చెలగాట మాడుతూ అక్రమంగా ఆస్తులను కొల్లగొడుతూ వుంటారు. మరికొంతమంది నంగా నాచి కబుర్లు చెప్పే ప్రబుద్దులు ఇతరుల ఆస్తుల నకలును అక్రమ మార్గంలో సృష్టిస్తూ అవి తమ అబ్బ సొత్తుగా భావిస్తూ వారి ఆస్తులను తమ పేరిట రిజిస్టర్ చేసుకొని పైశాచిక ఆనందం పొందుతూ వుంటారు. ఇలాంటి వారి విషయంలో ఉమ్మడి ఆస్తులు వున్న ప్రతి ఒక్క ప్రజానీకం అప్రమత్తం కాకపోతే మాత్రం భారీ మూల్యం చెల్లించుకోకతప్పదు. అలాంటి ఆందోళన, సంకట పరిస్థితులు తలెత్తకముందే నిద్రణావస్థ నుంచి సత్వరమే మేల్కొని ముందు జాగ్రత్త చర్యగా ఎవరికి చెందాల్సిన ఆస్తులు వారి పేరిట రిజిస్ట్రేషన్ చేసుకుంటే భవిష్యత్ లో ఎలాంటి సమస్య ఉత్పన్నం కాబోదు. ఎందుకంటే ఇది ఒక కలికాలం సొంత తమ్ముని,అన్నదమ్ములను, తోబుట్టువులను సైతం ఒక పట్టనా నమ్మలేని దారుణపరిస్థితులు నేటి సమాజంలో పొడచూపుతున్నాయి. కాబట్టి 'అలస్యం అమృతం విషం ' అనే మన పెద్దల నానుడిని ఎలాంటి పరిస్థితుల్లో పెడచెవిన పెట్టకుండా తక్షణమే ప్రతి ఒక్క ప్రజానీకం మేల్కొని లక్షలాది,కోట్లాది రూపాయలు చేసే ఉమ్మడి ఆస్తులను ఉన్న ఫలంగా కాపాడుకోండి. లేకపోతే అన్యాయంగా,చేజేతులారా మీ అమూల్యమైన ఉమ్మడి ఆస్తులను ఇతరులకు ఉడిగంసం లేదా పరుల పాలు చేయాల్సి వస్తుంది. ఏదిఏమైన మన రాష్ట్ర ప్రభుత్వ అధికారులు,పోలీసు యంత్రాంగం రిజిస్ట్రేషన్ ఆఫీసులలో ఎల్లావేళలా ప్రత్యేక నిఘా ఉంచి స్వంత,ఉమ్మడి ఆస్తుల రిజిస్ట్రేషన్ విషయంలో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వకుండా, ఒరిజినల్ గా ఆస్తులు వున్న ప్రజలు ఎలాంటి



మోసాల,దగాల బారినపడకుండా చూడాల్సిన గురుతర బాధ్యత ఎంతైన వారి భుజస్కందాలపై వుంది. ఏమైనా ప్రతి ఒక్క ప్రజానీకం కూడా తమ ఉమ్మడి ఆస్తుల విషయంలో ఎల్లావేళలా అత్యంత జాగురతతో వుంటూ పక్క వారు గాని, తమ బంధువులు గాని ఎవ్వరూ కూడా తమ ఆస్తులను పొరపాటున కూడా వారి పేరిట రిజిస్ట్రేషన్ కాకుండా అప్పుడప్పుడు వీలు చిక్కినప్పుడల్లా మీ ఆస్తులపై మీ సేవా కేంద్రంలో అడంగల్ ను తీయడమో లేదా ఇసి తీయడమో చేస్తే అందులో మీ స్వంత ఆస్తులను ఎవరైనా రిజిస్ట్రేషన్ చేసుకున్నారో లేదో అనే విషయం అత్యంత స్పష్టంగా,అరటి పండు ఓలిచినట్లుగా మనకు కనపడుతుంది. ఈ తరహాలో ప్రజలు తమ స్వంత ఆస్తులను కాపాడుకునే విషయంలో అత్యంత శ్రద్ధాశక్తులు కనబరచకుంటే మాత్రం భవిష్యత్ లో మీకు అనవసర సమస్యలు, ఎనలేని,భరించలేని ఇబ్బందులు ఎదురవ్వడం తథ్యం. తస్మాత్ జాగ్రత్త!జైహింద్!

– బుగ్గన మధుసూదనరెడ్డి, 9000369660

# నష్టాల్లో ముగిసిన సూచీలు

**సెన్సెక్స్ 167, నిఫ్టీ 31 పాయింట్లు చొప్పున నష్టం**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిశాయి. ఉదయమంతా లాభాల్లో కొనసాగిన సూచీ.. ఆఖర్లో అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకుంది. ముఖ్యంగా రిలయన్స్, ఐటీసీ, హెచ్డీఎఫ్సీ షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. వరుసగా ఆరు రోజుల అనంతరం మంగళవారం లాభాల్లో ముగియగా.. నేడు మరోసారి సూచీలకు నష్టాలు తప్పలేదు. దీంతో నిఫ్టీ మరోసారి 25వేల దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 81,954.58 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,634.81) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,319.21 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. 250 పాయింట్లకు పైగా నష్టపోయి 81,342 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 167 పాయింట్ల నష్టంతో 81,467 వద్ద ముగిసింది. నిఫ్టీ 31.20 పాయింట్ల నష్టంతో 24,981 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.96గా ఉంది. సెన్సెక్స్లో ఐటీసీ, నెస్లే ఇండియా, రిలయన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్అండ్టీ షేర్లు ప్రధానంగా నష్టపోగా.. టాటా మోటార్స్, టెక్ మహీంద్రా, మారుతీ సుజుకీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ 77.80 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2636 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




## రిషి సైకియాను కలవండి



నమ్మదగిన వినియోగదారుని, విక్రేత అనుభవాలను అమెజాన్ ఇండియా వేడుక చేసుకుంటోంది. సాఫీగా కార్యాచరణను పూర్తి చేసేందుకు వందల మరియు వేల మంది వ్యక్తులు ఇక్కడ పని చేస్తున్నారు. అమెజాన్లో సీనియర్ మేనేజర్, మార్కెటింగ్ మరియు సెల్లర్ సక్సెస్ రిషి సైకియా ఒకరు. ఆరేళ్లుగా కంపెనీలో పని చేస్తూ, కంపెనీ వృద్ధికి సహకరించారు. ఐఐఎం బెంగుళూరు నుంచి ఎంబీఏతో పాటు సేల్స్, మార్కెటింగ్ మరియు జనరల్ మేనేజ్మెంట్లో రిషికి ఉన్న నైపుణ్యంతో పాటు ఆయనకు ఉన్న సుసంపన్నమైన వ్యాపార చతురతను మరియు భారతదేశంలోని వినియోగదారు ల్యాండ్స్కేప్పై లోతైన అవగాహనను పెంపొందించుకోవడానికి వీలు కల్పించింది. ఢిల్లీ, ముంబై, చెన్నై మరియు బెంగళూరు వంటి నగరాల్లో నిర్వహించిన విధులు ఆయన 20 ఏళ్ల అనుభవాన్ని సుసంపన్నం చేసింది. అమెజాన్ అమెజాన్ కస్టమర్-సెంట్రిక్ ఫిలాసఫీకి రిషి ఆకర్షితులయ్యారు. దీని గురించి ఆయన మాట్లాడుతూ, "వినియోదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏ విషయంలోనూ రాజీపడని అమెజాన్ చర్యలు నన్ను ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఇది ఉత్పత్తుల శ్రేణి అయినా, అంతరాయం లేని వినియోగదారు అనుభవమైనా, లేదా సేవలలో ఆవిష్కరణ అయినా, అమెజాన్ నిలకడగా తన సేవలను అందిస్తుంది. ఈ వాతావరణంలో భాగం కావడం వృత్తిపరంగా, వ్యక్తిగతంగా మార్పుకు అవకాశం దక్కింది. అమెజాన్లో నేను పని చేయడానికి ఒక స్థలం కన్నా ఎక్కువ కనుగొన్నానుబీ మా వినియోగదారులు మరియు విక్రేతల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకువచ్చేందుకు నన్ను అనుమతించే ప్లాట్ఫారమ్ను నేను కనుగొన్నాను. ఇది అభిరుచి, యాజమాన్యం మరియు పెరుగుదల శక్తివంతమైన మార్గాల్లో కలిసి వచ్చే ప్రదేశం. భారతదేశంలో అమెజాన్ విభిన్న వినియోగదారుల ల్యాండ్స్కేప్పై నాకు అవగాహన కల్పిస్తూనే, ముఖ్యంగా పండుగ సీజన్ వంటి అధిక డిమాండ్ ఉన్న సమయాల్లో అమెజాన్ కస్టమర్-సెంట్రిక్ మిషన్కు మద్దతు ఇస్తుంది" అని వివరించారు

## నవంబర్‌లో బుక్‌మైషో 'పెప్పా పిగ్స్ ఎడ్వెంచర్'




పెప్పా పిగ్తో కలిసి హాస్యం, స్నేహం మరియు వినోదంతో మరపురాని సాహసయాత్ర చేసేందుకు సిద్ధంగా ఉండండి! బుక్మైషో లైవ్ ఎంటర్టైన్మెంట్ ఎక్స్పీరియన్స్కు చెందిన బుక్మైషో లైవ్ నిర్మించి, ప్రమోట్ చేస్తున్న సరికొత్త లైవ్ స్టేజ్ షో 'పెప్పా పిగ్స్ ఎడ్వెంచర్'ను ప్రదర్శించేందుకు ప్రముఖ టాయ్ అండ్ గేమ్ కంపెనీ హాస్బ్రో, ఇంటర్నేషనల్ కంపెనీ నుంచి అనుమతి పొందింది. బాలలకు ఇష్టమైన, అత్యంత మనోహరమైన, యానిమేషన్ పాత్రలలో ఒకటైన పెప్పా పిగ్, తన స్నేహితులను, కుటుంబ సభ్యులను విహారయాత్రకు తీసుకువస్తోంది. ఒక సరికొత్త వినోదభరితమైన తన మూడవ సీజన్ను భారతదేశంలోని ప్రేక్షకులకు ఆశ్చర్యాల్ని, వినోదాన్ని అందించేందుకు వస్తోంది. భారతదేశంలోని నగరాల్లో హాస్యాన్ని, చక్కని అభ్యాసాన్ని అందించేలా కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. 'పెప్పా పిగ్స్ ఎడ్వెంచర్' నవంబరు 23-24, 2024 తేదీల్లో శిల్పకళా వేదిక ఆడిటోరియంలో ప్రతిరోజూ మూడు ప్రదర్శనలను ఇస్తుండగా, ఈసారి సరికొత్త స్క్రిప్టో హైదరాబాద్ ప్రేక్షకులను ఇది అలరించనుంది! కోటక్ క్రెడిట్ కార్డ్ వినియోగదారుల కోసం ప్రత్యేకమైన ప్రీ-సేల్ టిక్కెట్ల ప్రీ-సేల్ అక్టోబరు 8, 2024 మధ్యాహ్నం 12 నుంచి బుక్మైషో లో ప్రారంభమవుతుంది. కోటక్ వైట్ మరియు వైట్ రిజర్వ్ క్రెడిట్ కార్డ్ హోల్డర్ల కోసం అధిక డిమాండ్ కలిగిన ఈ షోకు టిక్కెట్లకు మొదటి యాక్సెస్ను ప్రత్యేక ఆఫర్లతో అందిస్తోంది. 'పెప్పా పిగ్స్ ఎడ్వెంచర్' టిక్కెట్ల సాధారణ ఆన్-సేల్ అక్టోబరు 10, 2024 మధ్యాహ్నం 1 నుంచి ప్రత్యేకంగా భారతదేశంలోని ప్రముఖ మనోరంజన గమ్యస్థానం బుక్మైషోలో ప్రారంభమవుతుంది. ప్రీ-సేల్, జనరల్ ఆన్-సేల్ రెండింటికీ టిక్కెట్లు హైదరాబాద్లోని అన్ని షోలకు అందుబాటులో ఉంటాయి. దీని గురించి బుక్మైషో బిజినెస్- లైవ్ ఈవెంట్స్ చీఫ్ ఓవెన్ రాన్కాన్ మాట్లాడుతూ, "పెప్పా పిగ్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న బాలల, కుటుంబాల హృదయాలను కొల్లగొట్టింది. ఈ లైవ్ స్టేజ్ షో అభిమానులకు పెప్పా ప్రపంచాన్ని ఆస్వాదించేందుకు ఒక అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుంది. గత రెండు సీజన్లలో అద్భుతమైన విజయాన్ని సాధించిన అనంతరం, ప్రేక్షకులను ఆకట్టుకునేలా హామీ ఇచ్చే సరికొత్త కథాంశాన్ని పరిచయం చేస్తున్నాము. 'పెప్పా పిగ్స్ ఎడ్వెంచర్'తో భారతదేశానికి ప్రతి ఒక్కరికి ఇష్టమైన పాత్రను తిరిగి తీసుకువస్తున్నామని ప్రకటించేందుకు మేము సంతోషిస్తున్నామన్నారు.'

## హైసీయా ప్రాజెక్ట్ ద్రోణ మొదటి కోహోర్ట్ పూర్తి




హైదరాబాద్ : హైసీయా తన మార్గదర్శక ఫ్యాకల్టీ డెవలప్మెంట్ మరియు ఎన్రిచ్మెంట్ ప్రోగ్రామ్ ప్రాజెక్ట్ ద్రోణ యొక్క మొదటి కోహోర్ట్ను విజయవంతంగా పూర్తి చేసినట్లు సగర్వంగా ప్రకటించింది. పరిశ్రమ ఆలోచనా నాయకులు రూపొందించిన ఈ ఫ్లాగ్షిప్ చొరవ, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో అత్యాధునిక నైపుణ్యాలతో అధ్యాపకులను సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.ప్రాజెక్ట్ ద్రోణా సమకాలీన అభ్యాస వాతావరణాన్ని అందిస్తుంది, ఇది స్వీయ మరియు పీర్ లెర్నింగ్, టాస్క్-సెంట్రిక్ యాక్టివిటీస్ మరియు ఇండస్ట్రీ ప్రాక్టీషనర్ల నుండి మెంటార్షిప్ను నొక్కి చెబుతుంది. ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ ప్రక్రియలు మరియు వృత్తిపరమైన నైపుణ్యం అభివృద్ధిపై దృష్టి సారించి, పరిశ్రమలో లీనమయ్యే అనుభవంతో ప్రోగ్రామ్ ముగుస్తుంది. ఐఐటీ హైదరాబాద్లోని ఎమెరిటస్ ప్రొఫెసర్ డాక్టర్ ఉదయ్ దేశాయ్, హైసీఏ టాలెంట్ ట్రాన్స్ఫర్మేషన్ ఫోరమ్ సలహాదారుతో సహా విశిష్ట అతిథులు ఈ వేడుకను ఘనంగా నిర్వహించారుబీ హైసీయాప్రెసిడెంట్ ప్రశాంత్ నందెళ్ల, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సీఈఓ శ్రీకాంత్ సిన్హాబీ సాయిరామ్ వేదమ్, సిఎంఓ, సిగ్నిటీ టెక్నాలజీస్ , వినయ్ అగర్వాల్, గ్లోబల్ హెడ్-బిజినెస్ హెచ్ఆర్, టెక్ మహీంద్రా లిమిటెడ్, హైసీయా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు, ఫ్యూచర్ రెడీనెస్ కౌన్సిల్ లీడర్, హైసీయా, అమర్నాథ్ రెడ్డి, సిఆర్ఓ , ఐటిఈ &సి, తెలంగాణ ప్రభుత్వం సంగం, రీజియన్ హెడ్, ఇన్ఫోసిస్ తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ మేధస్సుతో మెటా ప్రాంతీయ భాషా కంటెంట్

పండగ సీజన్ పూర్తి ఊపులో ఉండడంతో, మెటా పండగ పోకడలపై తన అధ్యయనంలో గుర్తించిన విషయాలను వెల్లడించింది. ప్రముఖ వినియోగదారు పరిశోధన ప్లాట్ఫారమ్లలో ఒకటైన కన్స్యూమర్ ఇన్సైట్స్ ప్లాట్ఫారమ్ జిడబ్ల్యు ద్వారా సెప్టెంబరులో మెటా ద్వారా నిర్వహించిన అధ్యయనం, ఈ ఏడాది పండగ షాపింగ్ పోకడలను అర్థం చేసుకునేందుకు అవకాశం కల్పించింది. మెటాలో యాడ్స్ బిజినెస్ (ఇండియా) డైరెక్టర్ మరియు హెడ్ అరుణ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఏఐ, క్విక్-కామర్స్ను స్వీకరించడం, మైక్రో ఇన్ఫ్లుయెన్సర్ల వృద్ధి, ప్రాంతీయ ప్రాబల్యంతో భారతదేశంలో పండుగ షాపింగ్ పోకడలు నాటకీయంగా మారుతున్నాయని అధ్యయనం స్పష్టంగా చూపిస్తుంది. పండగ కొనుగోళ్లను ప్రభావితం చేయడంలో భాషా కంటెంట్ ప్రముఖ పాత్ర పోషిస్తోంది. మా ప్లాట్ఫారమ్లలో ప్రత్యేకంగా, ఈ పండగ సీజన్లో మా అన్ని కీలక ఉత్పత్తులను బలంగా స్వీకరించడాన్ని మేము చూస్తున్నాము- ఏఐ ఆధారిత ప్రకటన ఫార్మాట్ల నుంచి వ్యాపార సందేశాలు, రీల్స్ వరకు పోకడల్లో మార్పులు వచ్చాయి" అని వివరించారు.అలాగే, 100 నుంచి 1 మిలియన్ ఫాలోవర్లు ఉన్న స్థూల ఇన్ఫ్లుయెన్సర్ల మాదిరిగానే 10 కె నుంచి 100కె ఫాలోయర్లను కలిగి ఉన్న మైక్రో ఇన్ఫ్లుయెన్సర్లు కూడా పండగ కొనుగోళ్లను ముందుకు తీసుకువెళడంలో ప్రభావం చూపుతారని కూడా అధ్యయనం సూచిస్తుంది. పండగ సీజన్లో బ్రాండ్లు, డీల్స్ మరియు సేల్స్ ఈవెంట్లను కనుగొనేందుకు ఇన్ఫ్లుయెన్సర్లపై ఆధారపడే కొనుగోలు దారులలో, 40% మంది వినియోగదారులు మైక్రో-ఇన్ఫ్లుయెన్సర్ల ద్వారా, 39% మంది మాక్రో-ఇన్ఫ్లుయెన్సర్ల ద్వారా మరియు 23% మంది నానో-ఇన్ఫ్లుయెన్సర్ల (10 కె ఫాలోవర్ల కన్నా తక్కువ)ద్వారా ప్రభావితమవుతున్నారని అధ్యయనం వెల్లడించింది. అదనంగా, ప్రాంతీయ భాషా ప్రకటనలు పండగ విక్రయాల సమయంలో ఎంగేజ్మెంట్ను పెంచుతాయి, ఎందుకంటే ప్రతి నలుగురిలో (4) ముగ్గురు(3) వినియోగదారులు పండగ షాపింగ్ సమయంలో తమ స్థానిక భాషలో ప్రకటనలను చూసి నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## నికాన్ ఇండియా

## 'అమర్ పూజో విత్ నికాన్' ప్రచారం

ఢిల్లీ, అక్టోబర్ 2024: నికాన్ కార్పొరేషన్కు చెందిన 100% అనుబంధ సంస్థ అయిన నికాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, అక్టోబర్ 1 నుండి అక్టోబర్ 13, 2024 వరకు అమలులో ఉన్న 'అమర్ పూజో విత్ నికాన్' ప్రచారాన్ని ప్రారంభించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తోంది. ఈ ప్రచారం క్యాప్చర్ చేయడానికి రూపొందించబడింది. భారతదేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పండుగలలో ఒకటైన దుర్గాపూజ యొక్క సారాంశం, ముఖ్యంగా బెంగాల్ మరియు దేశంలోని ఇతర తూర్పు ప్రాంతాల్లో గొప్ప ఉత్సాహంతో మరియు భక్తితో జరుపుకుంటారు. మీరు పండల్ హోపింగ్ చేసినా, రుచికరమైన భోగ్ని ఆస్వాదించినా, మీ పండుగ వార్డ్రోబ్ని ప్రదర్శించినా లేదా వేదికపై ప్రదర్శన ఇచ్చినా, మీ ప్రత్యేకమైన పూజో అనుభవానికి సంబంధించిన ప్రతి ప్రత్యేక క్షణాన్ని కాపాడుకోవడానికి నికాన్ ఉంటుంది. నికాన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సజ్జన్ కుమార్ మాట్లాడుతూ , "దుర్గాపూజ అనేది భక్తి, సంస్కృతి మరియు వ్యక్తిగత వ్యక్తీకరణల వేడుక. నికాన్ ఇండియా 'అమర్ పూజో విత్ నికాన్' ప్రచారాన్ని ప్రారంభించింది, విలువైన వినియోగదారుల కోసం ప్రత్యేకమైన ఆఫర్లను అందిస్తుంది అన్నారు.

## హైదరాబాద్‌లో రైజింగ్ ఈక్వాలిటీ

## ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఫోరం



హైదరాబాద్ : , వ్యాపార, ఆర్థిక మరియు సాంకేతిక రంగాలను అన్వేషించే ఒక వ్యవస్థాపక సమాచార నెట్వర్క్ రైజింగ్టివి , ది క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ప్రైజెస్ భాగస్వామ్యంతో భారత ప్రభుత్వం, ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ మరియు ఎస్ఐబిడిఐ సంయుక్త నిర్వహణలో ది హైదరాబాద్ చాప్టర్ను క్యూరేట్ చేయడానికి. రైజింగ్ ఈక్వాలిటీ ఎంటర్ప్రెన్యూర్షిప్ ఫోరమ్ ఏర్పాటు చేసింది . భారతదేశంలోని ప్రముఖ న్యాయ సంస్థలలో ఒకటైన ఖైతాన్ & కో మద్దతుతో, ఈ ఈవెంట్ అక్టోబర్ 5, 2024న హైదరాబాద్లోని టి-హబ్ ఒయాసిస్లో జరిగింది. రైజింగ్ టీవీ తన సిరీస్ యొక్క తదుపరి పిట్ స్టాప్ను ఏఐ రాజధానిగా అవతరించాలని ఈ సిరీస్లో మూడవ ఈవెంట్గా గుర్తించబడింది. ఖైతాన్ & కోకి చెందిన ఉదయార్కర్ రంగరాజన్ మరియు అనిరుద్ధ బసు, 35నార్త్ వెంచర్స్కి చెందిన అశ్వనీ సింగ్, సద్గురు క్యాటలైజర్ ఫండ్కి చెందిన అరవింద్ మోడీ, ఓపెన్హే టెక్నాలజీస్కి చెందిన దీపక్ ఎంవి, ఒమేగా హెల్త్కేర్ ఆఫ్ సర్వీస్, రాజ్క్ సమలా మేనేజ్మెంట్కు చెందిన నమిత్ అగర్వాల్ వంటి ప్రముఖ వక్తలు ఉన్నారు

## వెస్టీజ్ మార్కెటింగ్ నుంచి వినూత్న ఉత్పత్తులు




న్యూఢిల్లీ: ప్రముఖ స్వదేశీ ప్రత్యక్ష-విక్రయ సంస్థ వెస్టీజ్ మార్కెటింగ్ ప్రైవేట్. లి. ఈరోజు రెండు కొత్త వినూత్న ఉత్పత్తులను ప్రారంభించినట్లు ప్రకటించింది ఎఅబ్సార్విట్ బయోటిన్ సబ్లింగువల్ స్ప్రే మరియు మెలటోనిన్ సబ్లింగువల్ స్ప్రే. వెస్టీజ్ ప్రైమ్ బ్రాండ్ క్రింద ఈ రెండు చేర్పులు సులువుగా ఉపయోగించగల సబ్లింగ్యువల్ స్ప్రేలు, ఇవి శీఘ్ర శోషణ మరియు వేగవంతమైన ఫలితాలను నిర్ధారిస్తాయి. నేటి వేగవంతమైన ప్రపంచంలో, ఒత్తిడి, కఠినమైన గడువులు మరియు తీవ్రమైన షెడ్యూల్లు మన జీవితాల్లో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి, చాలామంది జుట్టు రాలడం మరియు నిద్రలేమి వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు-ఈ రెండూ విశ్వాసాన్ని మరియు మొత్తం జీవన నాణ్యతను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. ఈ ఆందోళనలను పరిష్కరించడానికి, అబ్సార్విట్ మెల టోనిన్ సబ్లింగువల్ స్ప్రేలు మరియు బయోటిన్ సబ్లింగువల్ స్ప్రేలను అంద జేస్తుంది, ఇది మంచి నిద్ర మరియు ఆరోగ్యకరమైన జుట్టును లోపల నుండి అందించడానికి రూపొందించబడింది. విప్లవాత్మక వెస్టీజ్ ప్రైమ్ అబ్సార్విట్ - బయోటిన్ సబ్లింగువల్ స్ప్రే అనేది జుట్టు రాలడం, సన్నబడటం లేదా నెమ్మదిగా పెరగడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్న వ్యక్తుల కోసం రూపొందించబడింది. ఈ స్ప్రే బలమైన, మెరిసే జుట్టును ప్రోత్సహించడం ద్వారా ఆత్మగౌరవాన్ని పునరుద్ధరించడంలో సహాయప డుతుంది. 90% శోషణ రేటుతో, దాని అధునాతన సబ్లింగ్యువల్ డెలివరీ సిస్టమ్ సమర్థవంతమైన బయోటిన్ తీసుకోవడం నిర్ధారిస్తుంది, ఆరోగ్యకరమైన జుట్టుకు సులభమైన మరియు సమర్థవంతమైన పరిష్కారాన్ని అందిస్తుంది. ఉత్పత్తి వారి క్యాలరీల తీసుకోవడం గురించి జాగ్రత్త వహించే వారికి కూడా అనువైనది, ఎందుకంటే ఇది తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది, ఇది క్యాలరీ-అవగాహన ఉన్నవారికి తగిన ఎంపికగా చేస్తుంది.

## పదవీ విరమణ చేస్తున్నా

స్టాండర్డ్ చార్టర్డ్, ఇండియా & సౌత్ ఆసియా సిఈఓ జరీన్ దారువాలా స్టాండర్డ్ చార్టర్డ్ ('ద గ్రూప్') సిఇఓ, స్టాండర్డ్ చార్టర్డ్, ఇండియా & సౌత్ ఆసియా, 1 ఏప్రిల్ 2025 నుండి పదవీ విరమణ చేయాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించింది. 35 సంవత్సరాలకు పైగా బ్యాంకింగ్ వృత్తిని కలిగి ఉన్న జరీన్, 2016లో స్టాండర్డ్ చార్టర్డ్, ఇండియా సిఈఓగా బ్యాంక్లో చేరారు. ఫ్రాంచైజీ ఆమె నాయకత్వం, కార్పొరేట్ & ఇన్వెస్ట్మెంట్ బ్యాంకింగ్ మరియు సంపద మరియు సంపద & రిటైల్ బ్యాంకింగ్ లో సంపన్నులపై వ్యూహాత్మకంగా దృష్టి సారించి, గ్రూప్కు అతిపెద్ద మార్కెట్లలో ఒకటిగా భారతదేశాన్ని మార్చడంలో సహాయపడింది. "భారతదేశం మరియు దక్షిణాసియాతో గొప్ప వారసత్వం మరియు అనుబంధాన్ని కలిగి ఉన్న బ్రాండ్కు నాయకత్వం వహించడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు స్టాండర్డ్ చార్టర్డ్కు నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. స్టాండర్డ్ చార్టర్డ్ కోసం భారతదేశం నేడు అగ్ర మార్కెట్లలో ఒకటిగా ఉంటే, ఆ క్రెడిట్ జట్టుకు మరియు సహచరులకు చెందుతుంది మరియు వారి నిరంతర మద్దతు మరియు సహకారానికి నేను కృతజ్ఞుడను, "అని జరిన్ అన్నారు.

## ఈ ఆర్థిక ఏడాది రెండో త్రైమాసికంలో

## టాటా మోటార్స్ అమ్మకాలు



ముంబై : జాగ్వార్ ల్యాండ్ రోవర్ తో సహా క్యూ2 ఎఫ్వై25లో టాటా మోటార్స్ గ్రూప్ గ్లోబల్ హోల్సేల్స్ 3,04,189 వద్ద ఉన్నాయి, ఇది క్యూ2 ఎఫ్వై24తో పోలిస్తే 11% తక్కువగా ఉంది. క్యూ2 ఎఫ్వై25లో టాటా మోటార్స్ యొక్క అన్ని వాణిజ్య వాహనాల గ్లోబల్ హోల్సేల్స్ మరియు టాటా దేవూ శ్రేణి 86,133 వద్ద ఉంది, ఇది క్యూ2 ఎఫ్వై24 కంటే 19% తక్కువగా ఉంది. క్యూ2 ఎఫ్వై25లో టాటా మోటార్స్ ప్యాసింజర్ వాహనాల గ్లోబల్ హోల్సేల్స్ 1,30,753 వద్ద ఉన్నాయి, ఇది క్యూ2 ఎఫ్వై24 తో పోలిస్తే 6% తక్కువగా ఉంది. జాగ్వార్ ల్యాండ్ రోవర్ గ్లోబల్ హోల్సేల్స్ 87,303 వాహనాలు, క్యూ2 ఎఫ్వై24తో పోలిస్తే 10% తక్కువ. త్రైమాసికంలో జాగ్వార్ హోల్సేల్స్ 5,961 వాహనాలు కాగా, త్రైమాసికానికి ల్యాండ్ రోవర్ హోల్సేల్స్ 81,342 వాహనాలుగా ఉన్నాయి.

## సమగ్ర ఆరోగ్య బీమా పథకం 'సర్వః'ను ఆవిష్కరించిన మణిపాల్‌సిగ్నా




ముంబై: అత్యంత వేగంగా ఎదుగుతున్న స్టాండెలోన్ ఆరోగ్య బీమా సంస్థ మణిపాల్సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ కొత్తగా 'మణిపాల్సిగ్నా సర్వః' పేరిట ఆరోగ్య బీమా పథకాన్ని ఆవిష్కరించింది. సర్వః అంటే అందరికోసం అని అర్థం కలిగిన ఈ పాలసీ ఒక సంపూర్ణమైన, సమగ్రమైన ఆరోగ్య బీమా పథకం. భారతదేశపు 'మిస్సింగ్ మిడిల్' జనాభాపై ప్రత్యేక దృష్టి పెట్టి, విస్తృతంగా వివిధ కస్టమర్ సెగ్మెంట్లకు అఫోర్డబుల్ మరియు సమ్మిళిత ఆరోగ్య కవరేజీని అందించడం దీని లక్ష్యం. కమ్యూనికబుల్, నాన్-కమ్యూనికబుల్ మరియు లైఫ్స్టయిల్ అనారోగ్యాలనే మూడు రకాల అనారోగ్యాల భారంతో భారత పోరాడుతోంది. నీతి ఆయోగ్ రూపొందించిన 'హెల్త్ ఇన్సూరెన్స్ ఫర్ ఇండియాస్ మిస్సింగ్ మిడిల్ ' నివేదిక ప్రకారం జనాభాలో కనీసం 30 శాతం మంది, అంటే 35-40 కోట్ల మంది వ్యక్తులు తమ ఆరోగ్యానికి ఎటువంటి ఆర్థిక భద్రత లేకుండా 'ది మిస్సింగ్ మిడిల్' సెగ్మెంట్లో ఉన్నారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా బీమా విస్తృతిని పెంచేందుకు, మిస్సింగ్ మిడిల్ సహా వివిధ రకాల కస్టమర్ల అవసరాలను తీర్చేందుకు మణిపాల్సిగ్నా 'సర్వః'ను ప్రవేశపెట్టింది. ఇది అనూహ్యమైన భారీ ఆరోగ్య వ్యయాల నుంచి రక్షణ కల్పించే సంపూర్ణమైన హెల్త్ ఇన్సూరెన్సా ఉంటుంది. తద్వారా కుటుంబాలు పేదరికంలోకి నెట్టబడకుండా కాపాడగలదు. మణిపాల్సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈవో ప్రసూన్ సిక్దర్ మాట్లాడుతూ... "కేవలం ఆరోగ్య బీమా అందించడంతోనే సరిపెట్టుకోకుండా హెల్త్కేర్ యాక్సెస్ మరియు అఫోర్డబిలిటీలో అంతరాలను పూడ్చేందుకు, ముఖ్యంగా భారత మిస్సింగ్ మిడిల్ వర్గాలపై ప్రధానంగా దృష్టి పెడుతూ వినూత్నమైన సొల్యూషన్స్ అందించేందుకు మణిపాల్సిగ్నా కట్టుబడి ఉంది. 'మణిపాల్సిగ్నా సర్వః' అనేది వివిధ విభాగాల కస్టమర్ల అవసరాలను తీర్చడంతో పాటు '2047 నాటికి అందరికీ బీమా' అనే ప్రభుత్వ, రెగ్యులేటర్ విజన్ను సాకారం చేసే దిశగా భారతదేశపు మిస్సింగ్ మిడిల్ ఎదుర్కొంటున్న అఫోర్డబిలిటీ మరియు యాక్సెసిబిలిటీ సవాళ్లను కూడా వ్యూహాత్మకంగా పరిష్కరించగలిగే ఒక సంపూర్ణమైన ఆరోగ్య బీమా పథకం కాగలదు" అని తెలిపారు.

## దసరా బుకింగ్స్ 62 శాతం పెరుగుదల షురు : రెడ్ బస్

హైదరాబాద్ - ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలు దసరా సంబరాలకు సిద్ధమయ్యాయి. దీంతో సొంతూళ్లకు వెళ్లే వారి సంఖ్య కూడా భారీ స్థాయిలో పెరిగింది. అయితే గతంతో పోలిస్తే ఈసారి ప్రయాణికుల సంఖ్య దాదాపు 62 శాతం పెరగవచ్చని ప్రముక ట్రావెల్ ప్లాట్ ఫామ్ రెడ్ బస్ అంచనా వేసింది. దసరా సమయాన్ని బట్టి అంటే (అక్టోబర్ 10-14) పండుగేతర కాలం (సెప్టెంబర్ 26-30)తో పోల్చి చూసి ఈ అంచనాల్లో పెరుగుదల ఉందని రెడ్ బస్ భావిస్తోంది. అక్టోబరు 10 నుండి 14, 2024వ తేదీ వరకు దసరా పండుగ సమయంలో ఈ పెరుగుదల ఉండొచ్చని ఊహిస్తున్నారు. ఎక్కువ మంది ప్రయాణికులు తనకు ఇష్టమైన వారితో ఈ పండుగని జరుపుకునేందుకు సోంతూళ్లకు వెళ్తుంటారు. అందుకోసం రకరకలా రవాణా మార్గాలను ఎంచుకుంటారు. అందులో రోడ్డు రవాణా ఒకటి. ఇంకా చెప్పాలంటే త్వరగా గమ్యస్థానం చేరుకునేందుకు ఎక్కువమంది ఇష్టపడేది రోడ్డు రవాణానే. దీంతో పండుగ సమయంలో ఈ పెరుగుదల రాష్ట్రవ్యాప్తంగా బస్సు ప్రయాణానికి డిమాండ్ పెరగడాన్ని సూచిస్తుంది. తద్వారా ప్రాంతీయ మరియు అంతర్రాష్ట్ర రూట్లలో బుకింగ్లు పెరిగాయి.

## అర్బన్ నుంచి టిడబ్ల్యుఎస్ ఇయర్‌బడ్స్




దేశీయంగా అభివృద్ధి చెందిన ప్రముఖ సాంకేతిక బ్రాండ్ అయిన అర్బన్ ఇప్పుడు అర్బన్ స్మార్ట్ బడ్స్ టిడబ్ల్యుఎస్ ఇయర్బడ్స్ను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఆన్-కేస్ బ్లూటూత్ కాలింగ్, అడ్రస్ బుక్ కాన్ఫిగరేషన్ మరియు దయలర్ ప్యాడ్ ఫంక్షన్తో భారతదేశపు మొట్టమొదటి ట్రూ వైర్లెస్ ఇయర్బడ్స్ గా ఇది అవతరించింది. అర్బన్ స్మార్ట్ బడ్స్ టిడబ్ల్యుఎస్ ఇయర్బడ్లు అధునాతన నాయిస్ క్యాన్సిలేషన్ (ఏఎన్సి ం ఈఎన్సి)తో 3 అంకితమైన ఏఎన్సి మోడ్లు, పెద్ద 1.47" హెచ్ డి ఎల్ఈడి డిస్ప్లే అత్యుత్తమ సౌండ్ క్వాలిటీ మరియు టెక్-అవగాహన ఉన్న కస్టమర్ల రోజువారీ అనుభవాన్ని మెరుగుపరచ డానికి కనెక్ట్ చేయబడిన స్మార్ట్ యాప్ ఆధారిత మల్టీ-ఫంక్షనాలిటీతో వస్తాయి.ఈ ఇయర్బడ్లు నిపుణులు, గేమర్లు, ఆరోగ్యాభిలాషులు మరియు సంగీత ప్రియులకు అనువైనవి. అర్బన్ స్మార్ట్ బడ్స్ టిడబ్ల్యుఎస్ ఇయర్బడ్లు రూ. 2499/- ప్రారంభ ధరతో అందుబాటులో ఉన్నాయి. ఈ ఆవిష్కరణ గురించి అర్బన్ సహ-వ్యవస్థాపకుడు ఆశిష్ కుంభట్ మాట్లాడుతూ, "దయలర్-ప్యాడ్ & ఏఎన్సి టిడబ్ల్యుఎస్ ఇయర్బడ్స్తో భారతదేశపు మొదటి ఆన్-కేస్ బిటి కాలింగ్ను పరిచయం చేయడం మాకు సంతోషంగా ఉంది. ఇది ఇండస్ట్రీ యొక్క స్మార్ట్ వైర్లెస్ టిడబ్ల్యుఎస్ ఇయర్బడ్, ఇది టిడబ్ల్యుఎస్ ఇయర్బడ్లలో ఇంతకు ముందెన్నడూ చూడని ఫీచర్లను కలిగి వుంది అర్బన్ లో ఆవిష్కరణలకు మార్గదర్శకత్వం వహించడం మరియు మా వినియోగదారులకు సౌకర్యవంతమైన కనెక్టివిటీని అందించడం, వారి డైనమిక్ జీవనశైలితో ఏకీకృతం చేయడం, వారి ఆడియో అనుభవాలను పునర్నిర్వచించడం మా ప్రయత్నం..." అని అన్నారు.

## హైదరాబాద్‌లో జెడ్.ఎస్ కొత్త కార్యాలయం



ప్రముఖ గ్లోబల్ మేనేజ్మెంట్ కన్సల్టింగ్ మరియు టెక్నాలజీ సంస్థ అయిన జెడ్.ఎస్. భారతదేశంలోని హైదరాబాద్లో తన సరికొత్త కార్యాలయాన్ని ప్రారంభించింది. కొత్త కార్యాలయం ఎండ్-టు-ఎండ్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (జి.సి.సి.) ఆఫర్లను అందించే వ్యూహాత్మక భాగస్వామి కోసం పెరుగుతున్న క్లయింట్ అవసరాలను తీరుస్తుంది. "హైదరాబాద్లోని మా కొత్త కార్యాలయం జెడ్.ఎస్. భారతదేశ ప్రయాణంలో ఒక ఉత్తేజకరమైన అధ్యాయాన్ని సూచిస్తుంది. ఈ చర్య ఆరోగ్య సంరక్షణ మరియు అంతకు మించి మార్చడానికి మా దీర్ఘకాలిక దృష్టిని ప్రతిబింబిస్తుంది. మేము ఇప్పుడు డైనమిక్ జి.సి.సి. పర్యావరణ వ్యవస్థకు మద్దతు ఇవ్వడానికి నగరం యొక్క నైపుణ్యం కలిగిన వర్క్ఫోర్స్ మరియు ఆవిష్కరణల సంస్కృతిని ఉపయోగించుకోవచ్చు. జెడ్.ఎస్. క్లయింట్లకు సలహా సేవలు, నిర్వహించబడే కార్యకలాపాలు, ప్లాట్ఫారమ్ అభివృద్ధి మరియు కార్యకలాపాలు మరియు స్కేల్లో నైపుణ్యాన్ని పెంపొందించడం వంటి వాటితో సహాయం చేస్తుంది. మా విస్తరణ జి.సి.సి. పరిశ్రమలో ఈ సేవలలో స్థానిక ప్రతిభకు కొత్త అవకాశాలను సృష్టిస్తుంది, ఇది భారతదేశంలో అత్యంత ప్రముఖమైన మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలలో ఒకటిగా ఉద్భవించింది, " అని జెడ్.ఎస్. ప్రాంతీయ మేనేజింగ్ ప్రిన్సిపాల్ మోహిత్ సూద్ అన్నారు.

## జాగ్లే అదనపు డైరెక్టర్‌గా విరాట్ దివాన్జీ



హైదరాబాద్ః స్పెండ్ మేనేజ్మెంట్ సొల్యూషన్స్ కోసం భారతదేశపు ప్రముఖ సాస్ ఫిన్టెక్ సొల్యూషన్ ప్రొవైడర్ జాగ్లే, కోటక్ మహీంద్రా బ్యాంక్లో మాజీ కన్స్యూమర్ బ్యాంకింగ్ హెడ్ మిస్టర్ విరాట్ సునీల్ దివాన్జీని అదనపు డైరెక్టర్గా (నాన్-ఎగ్జిక్యూటివ్, నాన్-ఇండిపెండెంట్)గా నియమించింది. బోర్డ్, అక్టోబర్ 4, 2024 నుండి అమలులోకి వస్తుంది. ఈ వ్యూహాత్మక నియామకం కంపెనీ తన వృద్ధి ప్రయాణాన్ని వేగవంతం చేస్తున్నందున బ్యాంకింగ్ నైపుణ్యంతో దాని నాయకత్వ బృందాన్ని మెరుగుపరచడంలో జాగ్లే నిబద్ధతను నొక్కి చెబుతుంది. మిస్టర్ దివాన్జీ యొక్క అనుభవం ఆవిష్కరణ మరియు కస్టమర్ ఎంగేజ్మెంట్ను నడపడంలో కీలకంగా ఉంటుంది, అదే సమయంలో జాగ్లే తన క్లయింట్లకు మరింత ఎక్కువ విలువను అందించడానికి వీలు కల్పిస్తుంది. "నేను జాగ్లే దాని వినూత్న SaaS ఫిన్టెక్ సొల్యూషన్లతో వ్యయ నిర్వహణ రంగంలో అగ్రగామిగా మారిన సమయంలో చేరడానికి నేను సంతోషిస్తున్నాను. తదుపరి దశ వృద్ధిని నడపడానికి మరియు అందరికీ స్థిరమైన విలువను సృష్టించేందుకు నాయకత్వ బృందంతో కలిసి పనిచేయడానికి నేను ఎదురుచూస్తున్నాను. వాటాదారులు", విరాట్ దివాన్జీ చెప్పారు. జాగ్లే వ్యవస్థాపకుడు & ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ రాజ్ నారాయణం, నియామకం గురించి తన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ, "మిస్టర్ విరాట్ దివాన్జీని మా బోర్డుకి స్వాగతిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. బ్యాంకింగ్ మరియు నాయకత్వంలో అతని అపార అనుభవం జాగ్లే విస్తరణ ప్రయత్నాలను పూర్తి చేస్తుంది. మేము రిటైల్ మరియు వాణిజ్య విభాగాలలో మా స్థానాన్ని బలోపేతం చేసుకోవడంలో అతని అంతర్దృష్టులు ఉపకరిస్తాయి మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫిన్టెక్ ల్యాండ్స్కేప్ ద్వారా మాకు మార్గనిర్దేశం చేయడంలో అతని నైపుణ్యం సహాయపడుతుందని మేము నమ్ముతున్నామన్నారు.

**Repco Home Finance**

**REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**విజయనగరం బ్రాంచ్ :** 3వ అంతస్తు, 8 12 5, విజయనగరం లోయర్ ట్యాంక్ బండ్ రోడ్, విజయనగరం.- 535 002.

**ఇ-వేలం విక్రయ ప్రకటన**

రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్కు తనఖా పెట్టిన స్థిరాస్తుల విక్రయం. సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ ఆస్తుల పునర్నిర్మాణం కింద మరియు భద్రతా ఆసక్తి చట్టం 2002 అమలు

**రుణగ్రహీతలు & సహ రుణగ్రహీతలు** విజయనగరం బ్రాంచ్లోని రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి రుణాలు తీసుకున్న వారు మరియు బాధ్యత వివరాలు ఇక్కడ అందించబడ్డాయి, అయితే కంపెనీ SARFAESI చట్టం కింద నోటీసు జారీ చేసింది మరియు అధీకృత అధికారి తనఖా పెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకుని జారీ చేశారు. క్రింద పేర్కొన్న తేదీలపై విక్రయ నోటీసు మరియు కంపెనీ ఇప్పుడు కలిగి ఉంది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 8 & 9 ప్రకారం, "ఎక్కడ ఉన్నట్లే షరతు" మరియు "ఉన్నట్లుగానే" ఆస్తులను విక్రయించాలని నిర్ణయించారు.

**ఇ-వేలం తేది/సమయం : 12-11-2024, సమయం : 11.00 a.m సా॥ 12.30 p.m** (5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో)

ఇ-టెండర్లు సమర్పించుటకు ఆఖరి తేది మరియు సమయం: 11-11-2024 సా॥ 4.00 గంటలు

క్రమ సంఖ్య.1: **రుణగ్రహీత: శ్రీమతి వేండ్ర పద్మ జ్యోతి,** W/o. శ్రీ వేండ్ర రాజేష్, **సహ-రుణగ్రహీత: శ్రీ వేండ్ర రాజేష్,** S/o. శ్రీ V. రామారావు మరియు **హామీదారు: శ్రీ గొండెల బాస్కర రావు,** S/o. శ్రీ జి.నాగరాజు, **డిమాండ్ నోటీసు తేదీ: 26.07.2022 డిమాండ్ నోటీసు (రుణ ఖాతా నం:2321870000067)** ప్రకారం **25.07.2022** నాటికి **క్లెయిమ్ చేయబడిన మొత్తం రూ.21,73,047/-.** తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఖర్చులతో కలిపి స్వాధీనం తేదీ **06.12.2022 25.09.2024** నాటికి **ప్రస్తుత బకాయి మొత్తం: రూ.28,32,433/-**

**ఆస్తి వివరణ: షెడ్యూల్ A :** 194.44 చ.గ.ల విస్తీర్ణంలో ఉన్న మొత్తం భూమి మరియు పార్సిల్. సర్వే నెం.249/7 భాగం, శ్రీ ఉమా మహేశ్వర నగర్ లేఅవుట్, సారిక మధుర రీంపాట గ్రామం, సారిక గ్రామ పంచాయతీ, విజయనగరం మండలం, విజయనగరం SRO, ప్లాట్ నెం.150A పేరుతో "శ్రీనివాస నిలయం-6" పేరుతో నివాస అపార్ట్మెంట్లు విజయనగరం జిల్లా, కింది విధంగా సరిహద్దులుగా ఉంది: తూర్పు: ఇతరుల ఖాళీ స్థలం, ప్రస్తుతం శ్రీనివాస నిలయం-4, దక్షిణం: లేఅవుట్ ప్రకారం ఖాళీ స్థలం, పశ్చిమం: 33 అడుగుల వెడల్పు లేఅవుట్ రోడ్, ఉత్తరం: 33 అడుగుల వెడల్పు లేఅవుట్ రోడ్డు మరియు ఖాళీ స్థలం, **షెడ్యూల్ B :** రెసిడెన్షియల్ ఫ్లాట్ No.G-1, గ్రౌండ్ ఫ్లోర్, 1000 చ.అ.లతో. (సాధారణ ప్రాంతంతో సహా) మరియు 100 చ.అ. కార్ పార్కింగ్ ప్రాంతం, షెడ్యూల్ A నుండి 38.88 చదరపు గజాల అవిభాజ్య మరియు పేర్కొనబడని వాటాతో పాటు ఫ్లాట్ సరిహద్దులు క్రింది విధంగా ఉన్నాయి: తూర్పు: బహిరంగ ప్రదేశం పశ్చిమం: బహిరంగ ప్రదేశం, దక్షిణం: బహిరంగ ప్రదేశం, ఉత్తరం: సాధారణ కారిడార్.

**రిజర్వ్ ధర : రూ. రూ.25,85,000/- EMD (రిజర్వ్ ధరలో 10%) రూ. 2,58,500/-**
**కనీస బిడ్ ఇంక్రిమెట్ వ్యయం : రూ. 25,000/-**

క్రమ సంఖ్య .2: **రుణగ్రహీత: శ్రీమతి రావిపాటి పద్మావతి,** W/o. శ్రీ R. నరసింహారావు, **సహ-రుణగ్రహీత: శ్రీ రావిపాటి నరసింహారావు,** S/o. శ్రీ R. సాంబ శివ రావు మరియు **హామీదారు : శ్రీ లెక్కల రమేష్,** S/o. శ్రీ ఎల్. దేముడు, **డిమాండ్ నోటీసు తేదీ: 20.01.2020, డిమాండ్ నోటీసు (లోన్ ఖాతా నెం:2321870000109)** ప్రకారం **18.01.2020** నాటికి **క్లెయిమ్ చేయబడిన మొత్తం రూ.12,78,839/-** మరియు తదుపరి వడ్డీతో కలిపి స్వాధీనం తేదీ **18.03.2021. 26.09.2024** నాటికి **ప్రస్తుత బకాయి మొత్తం: రూ.26,94,387/-.**

**ఆస్తి వివరణ: షెడ్యూల్ ఎ :** 302.22 చ.గజాల విస్తీర్ణంలో ఉన్న మొత్తం భూమి మరియు పార్సిల్ మొత్తం భూమి, 1వ మరియు 2వ అంతస్తులతో కూడిన "శ్రీ మహాలక్ష్మీ నిలయం" పేరుతో RCC స్లాబ్ భవనంతో సర్వే నెం.211/2లో సర్వే నెం.211/2లో ఉంది. బొబ్బిలి నుండి బలిజిపేట, కోమటిపల్లి గ్రామం, బొబ్బిలి మండలం, విజయనగరం జిల్లా సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: తూర్పు : రోడ్డు బొబ్బిలి నుండి బలిజిపేట, పశ్చిమం: గొట్టపు తవిటినాయుడు ఖాళీ స్థలం, ఉత్తరం: వెలమల వేణు మరియు గొట్టపు అప్పారావు ఇళ్ళు, దక్షిణం: ఖాళీ స్థలం. మల్లయాడ అప్పల స్వామి **షెడ్యూల్ B :** RCC ఫ్లాట్ నం.202, 1వ అంతస్తు, 930 చ.అ. (సాధారణ ప్రాంతంతో సహా) 48.3 చదరపు గజాల అవిభక్త మరియు పేర్కొనబడని వాటా. షెడ్యూల్ A నుండి ఈ క్రింది విధంగా సరిహద్దు చేయబడింది: తూర్పు : కారిడార్, పశ్చిమం : ఓపెన్ టు స్కై, ఉత్తరం : మెట్లు, దక్షిణం : ఫ్లాట్ నం.201.

**రిజర్వ్ ధర : రూ. రూ.18,93,000/- EMD (రిజర్వ్ ధరలో 10%) రూ. 1,89,300/-**
**కనీస బిడ్ ఇంక్రిమెట్ వ్యయం : రూ. 15,000/-**

క్రమ సంఖ్య 3: **రుణగ్రహీత: శ్రీ రావిపాటి నరసింహారావు,** S/o. శ్రీ ఆర్.సాంబ శివ రావు, **సహ రుణగ్రహీత: శ్రీమతి రావిపాటి పద్మావతి,** W/o. శ్రీ R. నరసింహారావు మరియు **హామీదారు: శ్రీ లెక్కల రమేష్,** S/o. శ్రీ L. దేముడు, **డిమాండ్ నోటీసు తేదీ: 20.01.2020 , డిమాండ్ నోటీసు (లోన్ ఖాతా నెం:2321870000110)** ప్రకారం **18.01.2020** నాటికి, **క్లెయిమ్ చేయబడిన మొత్తం రూ.12,78,839/-** తదుపరి వడ్డీతో కలిపి స్వాధీనం తేదీ **18.03.2021. 26.09.2024** నాటికి **ప్రస్తుత బకాయి మొత్తం: రూ.26,44,724/-.**

**ఆస్తి వివరణ: షెడ్యూల్ ఎ :** 302.22 చ.గజాల విస్తీర్ణంలో ఉన్న మొత్తం భూమి మరియు పార్సిల్ మొత్తం భూమి, 1వ మరియు 2వ అంతస్తులతో కూడిన "శ్రీ మహాలక్ష్మీ నిలయం" పేరుతో RCC స్లాబ్ భవనంతో సర్వే నెం.211/2లో సర్వే నెం.211/2లో ఉంది. బొబ్బిలి నుండి బలిజిపేట, కోమటిపల్లి గ్రామం, బొబ్బిలి మండలం, విజయనగరం జిల్లా సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: తూర్పు : రోడ్డు బొబ్బిలి నుండి బలిజిపేట, పశ్చిమం: గొట్టపు తవిటినాయుడు ఖాళీ స్థలం, ఉత్తరం: వెలమల వేణు మరియు గొట్టపు అప్పారావు ఇళ్ళు, దక్షిణం: ఖాళీ స్థలం. మల్లయాడ అప్పల స్వామి.

**షెడ్యూల్ B :** RCC ఫ్లాట్ నం.201, 1వ అంతస్తు, 920 చ.అ. (సాధారణ ప్రాంతంతో సహా) 48.3 చదరపు గజాల అవిభక్త మరియు పేర్కొనబడని వాటా. **షెడ్యూల్ A** వెలుపల ఈ క్రింది విధంగా సరిహద్దు చేయబడింది: తూర్పు : కారిడార్, పశ్చిమం : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఫ్లాట్ నం.202, దక్షిణం : ఓపెన్ టు స్కై.

**రిజర్వ్ ధర : రూ. రూ.18,72,000/- EMD (రిజర్వ్ ధరలో 10%) రూ. 1,87,200/-**
**కనీస బిడ్ ఇంక్రిమెట్ వ్యయం : రూ. 15,000/-**

ఇ-వేలం ప్రక్రియ కోసం, దయచేసి M/s 4క్లోజర్ శ్రీ దినేష్ - 8142000735 & 8142000061ని సంప్రదించండి.

ఆస్తిని తనిఖీ చేయడానికి ఉద్దేశించిన బిడ్డర్లు బ్రాంచ్ హెడ్, రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, విజయనగరం, అన్ని పని దినాలలో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల మధ్య సంప్రదించవచ్చు. సంప్రదింపు నంబర్లు 08900079297 & 7824839373.

**తేదీ : 27.09.2024** **అధీకృత అధికారి, రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,**

# కెమిస్ట్రీలో ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్

## ప్రొటీన్ల డిజైన్లకు సంబంధించిన పరిశోధనలకు పురస్కారం



స్టాక్‌హోం: రసాయన శాస్త్రంలో విశేష పరిశోధనలు జరిపిన ముగ్గురు శాస్త్రవేత్తలకు ఈ ఏడాది నోబెల్ బహుమతి లభించింది. ప్రొటీన్ల డిజైన్లకు సంబంధించిన పరిశోధనలకుగానూ శాస్త్రవేత్తలు డేవిడ్ బెకర్, డెమిస్ హసబిస్, జాన్ ఎం.జంపర్‌ను ఈ ఏడాది నోబెల్ పురస్కారానికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వెల్లడించింది. కంప్యుటేషనల్ ప్రొటీన్ డిజైన్‌కుగానూ బెకర్, ప్రొటీన్ స్ట్రక్చర్ ప్రిడిక్షన్‌కు గానూ డెమిస్, జంపర్ ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు.
వైద్యవిభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం అక్టోబర్ 14వరకు కొనసాగనుంది. సోమవారం వైద్యశాస్త్రంలో విజేతలను ప్రకటించగా.. నిన్న భౌతికశాస్త్రంలో నోబెల్ అవార్డులను ప్రకటించారు. ఈరోజు రసాయనశాస్త్రంలో నోబెల్‌కు పురస్కారానికి ఎంపికైన వారి జాబితా వెలువడింది. గురువారం సాహిత్యం విభాగానికి సంబంధించి ప్రకటన ఉంటుంది. శుక్రవారం రోజున నోబెల్ శాంతి బహుమతి, అక్టోబర్ 14న అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు.
స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరు మీదుగా ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ అవార్డును ప్రదానం చేస్తోన్న సంగతి తెలిసిందే. 1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మరణించగా.. 1901 నుంచి ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డులను ఏటా ప్రదానం చేస్తున్నారు. అవార్డు గ్రహీతలకు 11లక్షల స్వీడిష్ క్రోనర్ (10లక్షల డాలర్లు) నగదు అందుతుంది. డిసెంబర్ 10న నిర్వహించే కార్యక్రమంలో గ్రహీతలకు అవార్డులను అందజేస్తారు.

# కాంగ్రెస్ చెప్పేవి అసత్యాలు

- విషబీజాలు నాటుతూ హిందువులను విభజించాలని చూస్తోంది
- ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటోంది
- హర్యానాలో కాంగ్రెస్ కుట్రలన్నీ విఫలమయ్యాయి
- ప్రజలు నిజం తెలుసుకుని కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి చెప్పారు
- ప్రధాని నరేంద్ర మోడీ



ముంబై: ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోడీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. భారతదేశాన్ని కాంగ్రెస్ పార్టీ కుల, మత ప్రాతిపదికన విభజించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. హిందువుల మధ్య చిచ్చుపెట్టి తగాదాలు సృష్టించేందుకు వచ్చిన ప్రతి అవకాశాన్నీ వాడుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో 10మెడికల్ కళాశాలల ప్రారంభోత్సవం సహా మహారాష్ట్రలో రూ.7,600 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని శంకుస్థాపన చేశారు. ముంబై, నాసిక్, జల్నా, అమరావతి, గడ్చిరోలి, బుల్దానా, వాషిం, భండారా, హింగోలి, అంబర్‌నాథ్(థానే)లలో వైద్య కళాశాలలను మోదీ ఏక కాలంలో ప్రారంభించారు. నాగ్‌పూర్‌లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టును అప్‌గ్రేడ్ చేసేందుకు రూ.7వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే పనులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. దీని ద్వారా విమానాశ్రయం అప్‌గ్రేడ్, విమానయానం, పర్యాటకం, లాజిస్టిక్స్, హెల్త్‌కేర్‌తో సహా బహుళ రంగాల్లో నాగ్‌పూర్, విదర్భ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా షిర్డీ విమానాశ్రయంలో రూ.645కోట్లతో ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ నూతన భవనానికీ నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. షిర్డీకి వచ్చే పర్యాటకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు కల్పించడంలో ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై మోడీ తీవ్ర విమర్శలు గుప్పించారు. సమాజంలో కాంగ్రెస్ విష బీజాలు నాటుతూ..హిందువులను విభజించాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లింలను కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నారని దుయ్యబట్టారు. హరియాణా ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయాన్ని ప్రస్తావిస్తూ, అక్కడ కాంగ్రెస్ చేసిన కుట్రలన్నీ విఫలమయ్యాయని అన్నారు.
హర్యానా ఎన్నికల్లో భాజపా చారిత్రాత్మక విజయం దేశ ప్రజల ఆలోచనను తెలియజేస్తోందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆదివాసీలు, ఇతర వెనుకబడిన తరగతులు(ఓబీసీలు), దళితులు భాజపాకు అండగా నిలిచారని పేర్కొన్నారు. "కాంగ్రెస్ తమ రిజర్వేషన్లను లాక్కొని తమను ఓటు బ్యాంకుగా వాడుకుంటోందని దళితులు గ్రహించారు. దేశంలోని రైతులను కూడా కాంగ్రెస్ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసింది. కానీ, తమకు కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ) ఎవరు ఇచ్చారో హరియాణా రైతులకు తెలుసు కాబట్టే వారు భాజపాను గెలిపించారు. ప్రజలు కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెప్పారు" అని మోదీ అన్నారు.
హర్యానాలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో ప్రజల్లో తమను తప్పుగా చూపించడానికి ఎన్నో కథనాలు రచించి.. ద్వేషపూరిత రాజకీయాలకు పాల్పడిందని ఆరోపించారు. సమాజాన్ని నాశనం చేయడానికి పూనుకున్న ఈ శక్తులన్నింటికీ రాబోయే ఎన్నికల్లో మహారాష్ట్ర ప్రజలు తగిన సమాధానం ఇస్తారని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రజలు బీజేపీ-మహాయుతి ప్రభుత్వానికి ఓటు వేయాలని కోరారు.
ఊపందుకున్న ప్రచారం..
మరోవైపు మహారాష్ట్ర ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉండడంతో అన్నీ పార్టీలు దూకుడు పెంచాయి. అయితే ఈ కార్యక్రమంలో భాగంగా కొన్నేళ్లుగా మహాయుతి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రధాని మోదీ ప్రస్తావించారు. మహారాష్ట్రలో మెట్రో విస్తరణ, విమానాశ్రయాలను అప్‌గ్రేడ్ చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, సౌరశక్తి, టెక్స్‌టైల్స్‌కు సంబంధించి పలు పథకాలు ప్రారంభిస్తున్నామని అన్నారు. అతిపెద్ద కంటైనర్ పోర్ట్ వధావన్ పోర్టుకు పునాది వేశామని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశామని, కేంద్ర ప్రభుత్వం మరాఠీ భాషకు శాస్త్రీయ భాష హోదా కల్పించిందని ప్రధాని మోడీ గుర్తు చేశారు.

# రేషన్ కార్డు దారులకు గుడ్ న్యూస్

- 2028 డిసెంబర్ వరకు బియ్యం ఉచితం
- ఉచిత బియ్యం పంపిణీ పథకాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- రూ. 17,082 కోట్లతో 80 కోట్ల మందికి లబ్ధి
- పంజాబ్, రాజస్థాన్ సరిహద్దుల్లో రూ.4,406 కోట్లతో 2280 కి.మీ రోడ్ల నిర్మాణం



ఢిల్లీ: దసరా పండుగ సీజన్‌లో నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్రం శుభవార్త చెప్పింది. 2028 డిసెంబర్ వరకూ ఉచిత బియ్యం పంపిణీ పథకాలకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా ఆహార భద్రతలో భాగంగా ఉచితంగా బియ్యం/ఆహార ధాన్యాలను అందించేందుకు ఉద్దేశించిన పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన ను మరో నాలుగేళ్ళు పొడిగిస్తున్నామని, ఇందువల్ల ప్రభుత్వానికి రూ.17,082 కోట్ల ఖర్చు అవుతుందని తెలిపింది. ఈ మొత్తం కేంద్రమే భరిస్తుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారంనాడు మీడియాతో మాట్లాడుతూ చెప్పారు.
ఫోర్టిఫైడ్ రైస్ నాణ్యతను పరీక్షించేందుకు 27 ఎన్‌ఏబీఎల్ ల్యాబ్స్‌ను వినియోగిస్తామని, విటమిన్ మినరల్ ప్రీమిక్స్ టెస్టింగ్ కోసం 11 ఎన్‌ఏబీఎల్ ల్యాబ్‌లు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ఇందుకు అవసరమైన సప్లై చైన్ డవలప్‌మెంట్ కోసం రూ.11,000 కోట్లు ఇన్వెస్ట్ చేస్తామని మంత్రి తెలిపారు. కాగా, గుజరాత్‌లోని లోథాల్‌లో నేషనల్ హెరిటేజ్ కాంప్లెక్స్ అభివృద్ధికి కూడా కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు చెప్పారు. ఇందువల్ల 22,000 ఉద్యోగాల సృష్టి జరిగుతుందన్నారు. వివిధ దశల్లో ఈ ఎన్ఎంహెచ్‌సీని అభివృద్ధి చేస్తామని చెప్పారు. రాజస్థాన్, పంజాబ్ సరిహద్దు ప్రాంతాల్లో 2,280 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి సైతం కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపినట్టు అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఇందుకు రూ.4,406 కోట్ల ఖర్చవుతుందని చెప్పారు.

# ఢిల్లీలో మరోసారి మాటల యుద్ధం

- సీఎం ఆతిషి ఇంట్లో వస్తువుల తొలగింపుపై వాగ్యుద్ధం
- రెండు రోజుల క్రితమే అధికారిక బంగ్లాలో చేరిన సీఎం
- బంగ్లా నుంచి సీఎం వస్తువులు తొలగించి సీలు వేసిన అధికారులు
- బీజేపీ ఆదేశాల మేరకు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే. సక్సేనా ఆదేశాలిచ్చారని సీఎం ఆగ్రహం



ఢిల్లీ : దేశ రాజధానిలో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్- ఆప్ ప్రభుత్వం మధ్య మరోసారి మాటల యుద్ధం నడుస్తోంది. రెండ్రోజుల క్రితమే ముఖ్యమంత్రి అతిషి.. మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఖాళీ చేసిన అధికారిక బంగ్లాలోకి షిఫ్ట్ అయ్యారు. అయితే తాజాగా బంగ్లా నుంచి అతిషికి సంబంధించిన వస్తువులను బలవంతంగా తొలగించి సీలు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో ప్రత్యక్ష మయ్యాయి. బీజేపీ ఆదేశాల మేరకు ఎల్జీ వీకే. సక్సేనా అతిషి వస్తువులను తొలగించారంటూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది.
గత నెలలో అతిషి ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఇక కేజ్రీవాల్ అక్టోబర్ 4న అధికారిక నివాసాన్ని ఖాళీ చేసిన పార్టీ నేతకు సంబంధించిన ఇంట్లో ఉంటున్నారు. అక్టోబర్ 7న అతిషి.. కేజ్రీవాల్ ఖాళీ చేసిన బంగ్లాలోకి షిఫ్ట్ అయ్యారు. రెండ్రోజులైనా గడవక ముందే.. ఇంట్లో వస్తువులను తొలగించి.. సీలు చేశారు. ఈ తీరును ఢిల్లీ సీఎంవో తీవ్రంగా ఖండించింది. బలవంతంగా తొలగించారంటూ ఆప్ ప్రభుత్వం ఆరోపించింది. అయితే ఢిల్లీ ముఖ్యమంత్రి కార్యాలయం ఆరోపణలపై లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయం ఇంకా స్పందించలేదు.
"దేశ చరిత్రలో తొలిసారిగా ముఖ్యమంత్రి నివాసాన్ని ఖాళీ చేయించారు. బీజేపీ ఆదేశాల మేరకు లెఫ్టినెంట్ గవర్నర్.. ముఖ్యమంత్రి నివాసం నుంచి ముఖ్యమంత్రి అతిషి వస్తువులను బలవంతంగా తొలగించారు" అని ముఖ్యమంత్రి కార్యాలయం ఆరోపించింది. అధికారిక నివాసం నుంచి అనేక డబ్బాలు, సామాను బయటకు తీసుకెళ్తున్న దృశ్యాలు వీడియోలో కనిపించాయి. అంతేకాకుండా ఇంటికి తాళం కూడా వేసేశారు. సరైన పత్రాలను చూపించలేదని పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ వర్గాలు పేర్కొన్నాయి.
నార్త్ ఢిల్లీలోని సివిల్ లైన్స్‌లోని ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్‌లోని 6వ నంబర్ బంగ్లాకు అతిషి సోమవారం మారారు. అరవింద్ కేజ్రీవాల్ ఈ నివాసంలో తొమ్మిదేళ్ల పాటు ఉన్నారు. అయితే అతిషికి కేటాయింపునకు సంబంధించిన పత్రాలు విషయంలో తర్జనభర్జన జరుగుతున్నట్లు తెలుస్తోంది. కేటాయింపునకు సంబంధించిన పత్రాలు పీడబ్ల్యూడీకి అప్పగించాల్సి ఉంటుందని బీజేపీ తెలిపింది.
ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు విజేందర్ గుప్తా మాట్లాడుతూ.. కేజ్రీవాల్ బంగ్లాను ఇంకా ఖాళీ చేయలేదని, అతని వస్తువులు చాలా ఇప్పటికీ బంగ్లాలో ఉన్నాయని ఆరోపించారు.
మరోవైపు బంగ్లాను ఆక్రమించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆప్ ఆరోపించింది. కేజ్రీవాల్ బంగ్లాను ఖాళీ చేసినట్లు డాక్యుమెంటరీ రుజువు ఉన్నప్పటికీ.. బీజేపీ మాత్రం ఈ అంశంపై అబద్ధాలు ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తింది.

# పుతిన్‌కు ట్రంప్ సీక్రెట్ ఫోన్ కాల్స్ ఉత్తదే

## కథనాలపై రష్యా అధ్యక్ష కార్యాలయం క్లారిటీ



మాస్కో: అమెరికా అధ్యక్ష పదవి నుంచి దిగిపోయిన తర్వాత డొనాల్డ్ ట్రంప్ అత్యంత రహస్యంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో టచ్‌లో ఉన్నట్లు ఓ ప్రముఖ జర్నలిస్టు తన పుస్తకంలో వెల్లడించడం సంచలనంగా మారింది. ఈ కథనాలపై తాజాగా రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ స్పందించింది. "వాటిల్లో ఎలాంటి వాస్తవం లేదు" అని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. 'వార్' పేరుతో జర్నలిస్ట్ బాబ్ వుడ్‌వర్డ్ రాసిన పుస్తకం అక్టోబరు 15న విడుదల కానుంది. ఈలోపే ఇందులోని కొన్ని ముఖ్యాంశాలను అమెరికా మీడియా సంస్థలు తమ కథనాల్లో ప్రచురించాయి. ఈ ఏడాది ఆరంభంలో ట్రంప్ తన ఫ్లోరిడా ఎస్టేట్ నుంచి పుతిన్‌తో అత్యంత రహస్యంగా ఫోన్ కాల్ మాట్లాడినట్లు బాబ్ తన పుస్తకంలో వెల్లడించారు. ఆ సమయంలో గదిలో ఎవరూ ఉండొద్దని తన వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించినట్లు పేర్కొన్నారు. 2021లో ట్రంప్ అధ్యక్ష పదవి నుంచి దిగిపోయిన నాటినుంచి వీరిద్దరూ కనీసం 7 సార్లు రహస్యంగా మాట్లాడుకున్నట్లు రచయిత తన పుస్తకంలో తెలిపారు.అంతేగాక.. అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ట్రంప్.. పుతిన్ కు సీక్రెట్‌గా కొవిడ్ కిట్లను పంపించినట్లు వెల్లడించారు. 2020లో కొవిడ్ మహమ్మారి వ్యాప్తి మొదలైన సమయంలో టెస్టు కిట్ల కొరత విపరీతంగా ఉన్న సంగతి తెలిసిందే. ఆ సమయంలో పుతిన్ వ్యక్తిగత వినియోగం కోసం కొన్ని కొవిడ్ కేర్ టెస్టు కిట్లను గిఫ్ట్‌గా పంపించారని బాబ్ పేర్కొన్నారు. అయితే, వీటిని పంపించిన విషయాన్ని రహస్యంగా ఉంచాలంటూ పుతిన్ నాడు ట్రంప్‌ను కోరినట్లు తెలిపారు. ఆ విషయం బయటకు చెబితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని రష్యా అధినేత చెప్పినట్లు పుస్తకంలో ప్రస్తావించారు. అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఈ విషయాలు చర్చనీయాంశంగా మారాయి. అయితే, ట్రంప్-పుతిన్‌ల మధ్య బంధం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. గతంలోనూ పలుమార్లు రష్యా అధినేతను ఈ రిపబ్లికన్ నేత బహిరంగంగానే ప్రశంసించిన సందర్భాలున్నాయి.

# హర్యానా ఓటమిపై స్పందించిన రాహుల్

- ఫలితాలపై పార్టీలో విశ్లేషణ జరుగుతోంది
- కౌంటింగ్ లో అవకతవకలు జరిగినట్టు వచ్చిన ఫిర్యాదులు ఈసీ దృష్టికి తీసుకెళ్తాం
- కొన్ని జిల్లాల్లో ఈవీఎంల పనితీరుపై అనుమానాలు ఉన్నాయి
- కశ్మీర్లో తమను గెలిపించిన ప్రజలకు ట్వీట్లో కృతజ్ఞతలు తెలిపిన రాహుల్



ఢిల్లీ: హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో చేదు అనుభవం ఎదురుకావడం, బీజేపీ గతంలో కంటే ఎక్కువ సీట్లతో హ్యాట్రిక్ విజయాన్ని సాధించడంపై కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తొలిసారి స్పందించారు. హర్యానాలో ఊహించని ఫలితాలు రావడంపై తమ పార్టీ విశ్లేషణ చేస్తుందని అన్నారు. ఇదే సమయంలో కౌటింగ్ సమయంలో అవకతవకలు జరగినట్టు పలు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి తమ పార్టీ నేతలు చేస్తున్న ఫిర్యాదులను ఎన్నికల సంఘం దృాష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు నిరంతరం పనిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలని అన్నారు. ప్రజల హక్కుల కోసం, సామాజిక, ఆర్థిక న్యాయం, నిజం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజల గళాన్ని తాము వినిపిస్తూనే ఉంటామన్నారు.జమ్మూకశ్మీర్లో తమను గెలిపించిన రాష్ట్ర ప్రజలకు రాహుల్ మరో ట్వీట్లో కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలువు మన రాజ్యాంగం సాధించిన విజయమని, ప్రజాస్వామ్య ఆత్మగౌరవానికి దక్కిన విజయమని అభివర్ణించారు. కాగా, హర్యానా కౌంటింగ్ ప్రక్రియలో పలు అవకతవకలు జరిగాయని, కొన్ని జిల్లాల్లో ఈవీఎంల పనితీరుపై అనుమానాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్తామని స్పష్టం చేసింది. హర్యానా ఎగ్జిట్ ఫలితాలకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ 37 సీట్లకే పరిమితమై మెజారిటీ మార్కు దూరంగా ఉండిపోయింది.

# రతన్ టాటా ఆరోగ్యం విషమం

- అత్యవసర స్థితిలో ఐసీయూలో చికిత్స
- రెండు రోజుల క్రితం బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చేరిన రతన్ టాటా
- ఆరోగ్య పరిస్థితిపై వదంతులు నమ్మొద్దంటూ ట్విట్టర్ వేదికగా స్పందన
- తాజాగా వార్తలపై క్లారిటీ ఇవ్వని కుటుంబ సభ్యులు



ముంబై: పారిశ్రామికవేత్త, టాటా సన్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రి ఐసియులో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు వైద్యులు. అయితే, 86 ఏళ్ల రతన్ టాటా ఆరోగ్యంపై టాటా గ్రూప్ అధికారికంగా ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. రెండు రోజుల క్రితం ఆయన ఆరోగ్యం విషమించడంతో ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చేరినట్లు వార్తలు వచ్చాయి. అయితే దానిపై రతన్ టాటా ట్విట్టర్ వేదికగా స్పందించారు. తన ఆరోగ్యంపై వస్తోన్న వదంతులను నమ్మవద్దని ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే తాజాగా వస్తున్న వార్తలపై ఆయన నుంచి కానీ కుటుంబ సభ్యుల నుంచి కానీ ఎలాంటి ప్రకటన రాలేదు.

# ఈవీఎంలు హ్యాక్ చేశారు

- హర్యానా ఓటమిపై కాంగ్రెస్ సంచలన ఆరోపణలు
- 20 చోట్ల ఈవీఎంలు హ్యాక్ అయినట్లు ప్రకటన
- ఈసీకి ఆధారాలు సమర్పించినట్లు వెల్లడి
- ఎన్నికల ఫలితాలు తిరస్కరిస్తున్నామన్న పార్టీ నేతలు



చండీగఢ్: హర్యానా ఓటమి కాంగ్రెస్ ఆశల్ని ఆవిరి చేసింది. ఖచ్చితంగా గెలుస్తామని అంచనా వేసిన హర్యానాలో బీజేపీ చేతిలో దారుణ పరాజయాన్ని మూటకట్టుకుంది. మొత్తం 90 స్థానాలకు గానూ బీజేపీ 48 స్థానాల్లో, కాంగ్రెస్ 37 స్థానాల్లో గెలుపొందాయి. ఎగ్జిట్ పోల్స్ అన్ని కూడా కాంగ్రెస్ విజయం సాధిస్తుందని అంచనా వేశాయి.
అయితే, దీనికి విరుద్ధంగా షాకింగ్ ఫలితాలు వచ్చాయి. ఈవీఎంలో లోపాలు ఉన్నాయని ఎన్నికల ఫలితాల తర్వాత నుంచి కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ ఎన్నికల ఫలితాలను తిరస్కరిస్తున్నట్లు ప్రకటించింది.తాజాగా ఈ రోజు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కాంగ్రెస్ ప్రతినిధుల బృందం కలిసింది. ఎన్నికల కమీషన్తో భేటీ అనంతరం కాంగ్రెస్ సంచలన వ్యాఖ్యలు చేసింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్(ఈవీఎం)లు హ్యాక్ అయ్యాయంటూ ఆరోపించింది.
20 స్థానాల్లో హ్యాకింగ్ జరిగిందని, అందులో ఏడు స్థానాలకు సంబంధించి డాక్యుమెంటరీ ఆధారాలని సమర్పించినట్లు పార్టీ అధికార ప్రతినిధి పవన్ ఖేరా తెలిపారు. మిగతా 13 స్థానాలకు సంబంధించి రీసెర్చ్ పత్రాలను 48 గంటల్లో సమర్పిస్తామని తెలిపారు.
పరిశోధనలు పూర్తయ్యే వరకు అన్ని ఈవీఎంలకు సీటు వేయాలని, భద్రపరచాలని ఈసీని కోరినట్లు ఆయన తెలిపారు.కర్నాల్, దబ్వాలి, రేవారీ, పానిపట్ సిటీ, హోడల్, కల్కా మరియు నార్నాల్లలో హ్యాకింగ్కు సంబంధించిన ఆధారాలను కాంగ్రెస్ సమర్పించినట్లు ఆయన చెప్పారు. ఫలితాలు తమను దిగ్భ్రాంతికి గురి చేశాయని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అందరూ చెప్పారని మాజీ సీఎం, కాంగ్రెస్ నేత భూపిందర్ సింగ్ హుడా అన్నారు. పోస్టల్ బ్యాలెట్లో కాంగ్రెస్ ఎల్లప్పుడూ గెలుస్తోందని, అయితే ఈవీఎంలు తెరిచిన తర్వాత ఫలితాలు తారుమారు అవుతున్నాయని హుడా ఆరోపించారు.

## కోల్‌కతా వైద్యురాలి ఘటన

# మరో 60 మంది వైద్యుల రాజీనామా

- మమత సర్కార్ కు వైద్యుల షాక్
- రాజీనామా పత్రాలపై సంతకాలు చేస్తున్న వీడియో వైరల్
- ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటనతో రగులుతున్న వైద్యలోకం



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ లోని కోల్‌కతాకు చెందిన ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో వైద్య విద్యార్థిని హత్యాచారం ఘటన నేపథ్యంలో వైద్యుల రాజీనామాల పర్వం కొనసాగుతోంది. మృతురాలికి న్యాయం జరగాలంటూ జూనియర్ వైద్యులు చేపట్టిన నిరాహార దీక్షకు మద్దతుగా కోల్‌కతాలోని కలకత్తా మెడికల్ కాలేజ్‌కు చెందిన 60 మంది సీనియర్ డాక్టర్లు తమ రాజీనామాలను సమర్పించారు. మంగళవారం ఆర్జీకర్ ఆసుపత్రికి చెందిన 50 మంది సీనియర్ వైద్యులు, బోధనా సిబ్బంది మూకుమ్మడిగా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. వీరంతా రాజీనామా పత్రంపై సంతకాలు చేస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. కోల్‌కతాలోని ఆర్జీ కర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బాధితురాలికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు కొనసాగించారు. సీఎం మమతా బెనర్జీ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వంతో చర్చలు జరిపారు. తమ డిమాండ్లను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో.. 42 రోజుల పాటు కొనసాగిన నిరసనలు విరమించి గత నెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. అయితే తమ భద్రతకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సానుకూల చర్యలు లేవని, మృతురాలికి న్యాయం జరగాలంటూ ఏడుగురు జూనియర్ వైద్యులు నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు.

# యూపీలో కాంగ్రెస్‌కి షాక్

- ఉప ఎన్నికల్లో సీట్ల షేరింగ్‌కి 'నో' చెప్పిన అఖిలేష్ యాదవ్
- ఈ ఏడాది చివర్లో యూపీలో ఉప ఎన్నికలు
- రాబోయే ఎన్నికల్లో 10లో 5 ఇవ్వాలని కోరిన కాంగ్రెస్
- ప్రతిపాదనను తిరస్కరించిన సమాజ్ వాది పార్టీ



లక్నో: హర్యానా ఎన్నికల ఓటమి కాంగ్రెస్ పార్టీని తూట్లు పొడుస్తోంది. ఓటమి ప్రభావం దేశ వ్యాప్తంగా కనిపిస్తోంది. ఇండియా కూటమిలో మిత్రపక్షాలైన శివసేన(ఉద్ధవ్), టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీల నుంచి విమర్శలు ఎదుర్కొంటోంది. ఇక జమ్మూ కాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్సీ)-కాంగ్రెస్ కలిసి పోటీ చేశాయి. జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పేలవ ప్రదర్శనపై సమీక్ష చేసుకోవాలని ఒమర్ అబ్దుల్లా సూచించారు. ఖచ్చితంగా గెలుస్తుందని భావించిన కాంగ్రెస్ బొక్కబోర్లా పడటంతో పలు పార్టీలు ఆ పార్టీతో పొత్తుపై పునరాలోచిస్తున్నాయి. ఈ ప్రభావం వచ్చే మహారాష్ట్ర, జార?ండ్, ఉత్తర్ ప్రదేశ్ ఉప ఎన్నికల్లో పడబోతోంది.
ఇండియా కూటమిలో ప్రధాన భాగస్వామ్య పక్షంగా ఉన్న అఖిలేష్ యాదవ్‌కి చెందిన సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) కాంగ్రెస్‌కి భారీ షాక్ ఇచ్చింది. త్వరలో ఉత్తర్ ప్రదేశ్‌లో ఉప ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సీట్ల షేరింగ్ అభ్యర్థనను ఎస్పీ తిరస్కరించింది. ఈ ఏడాది చివర్లలో 10 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. రాబోయే ఎన్నికల్లో 10లో 5 ఇవ్వాలని కాంగ్రెస్ కోరింది. అయితే, ఏప్రిల్-జూన్‌లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రదర్శనను చూపెడుతూ.. ఆ పార్టీ ప్రపోజల్‌ని ఎస్పీ తిరస్కరించింది.త్వరలో జరగబోతున్న ఉప ఎన్నికల్లో 10 అసెంబ్లీ స్థానాలకు గానూ 06 స్థానాలకు ఎస్పీ తన అభ్యర్థుల్ని బుధవారం ప్రకటించింది. కర్హల్ నుండి తేజ్ ప్రతాప్ యాదవ్‌ను, సిసాము స్థానం నుండి నసీమ్ సోలంకి, ఫుల్‌పూర్ (ప్రయాగ్‌రాజ్) నుండి ముస్తఫా సిద్దిఖీ , మిల్కిపూర్ (అయోధ్య) నుండి అజిత్ ప్రసాద్‌లకు టికెట్ ఇచ్చింది. కతేహరి, మజ్వాన్ స్థానాల నుంచి శోభావాయ్ వర్మ, జ్యోతి బిందలకు పార్టీ బరిలోకి దింపింది. ఎస్పీ నేత రవిదాస్ మెహ్రోత్రా.. హర్యానాలో కాంగ్రెస్ దారుణంగా ఓడిపోవడానికి ప్రస్తావించారు. వారు సమాజ్‌వాదీ పార్టీకి ఒక్క సీటు కూడా ఇవ్వలేదని, మొత్తం రాష్ట్రాన్ని బీజేపీ ఇచ్చారని అన్నారు.సమాజ్ వాదీ, ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్)తో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుంటే ఈ రోజు హర్యానాలో ఇండియా కూటమి అధికారంలోకి వచ్చేదని ఆయన అన్నారు. యూపీలో జరిగే ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని భావిస్తున్నామని, అందుకే ఆరుగురు అభ్యర్థుల్ని ప్రకటించినట్లు రవిదాస్ చెప్పారు. మిగిలిన 4 స్థానాల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవాలని తమ పార్టీ భావిస్తోందని చెప్పారు. తమను సంప్రదించకుండా ఎస్పీ అభ్యర్థుల్ని ప్రకటించడంపై యూపీ కాంగ్రెస్ ఇంచార్జ్ అవినాష్ పాండే అసంతృప్తి వ్యక్తం చేశారు.

సూర్య
విజయవాడ
గురువారం
10 అక్టోబర్ 2024



# భవానీలకు ప్రత్యేక క్యూలైన్ హోంమంత్రి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి దసరా ఉత్సవాల్లో భాగంగా సరస్వతీ దేవి అలంకారంలో ఉన్న విజయవాడ కనకదుర్గమ్మను హోంమంత్రి వంగలపూడి అనిత బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ.. మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నానని.. ఇంద్రకీలాద్రిపై ఏర్పాట్లు అన్నీ పరిశీలించినట్లు తెలిపారు. క్యూ లైన్‌లో భక్తులతో కూడా మాట్లాడానని.. అందరూ ఏర్పాట్లు బాగున్నాయని ఆనందాన్ని వ్యక్తపరిచారని తెలిపారు. భవానీలకు సంబంధించి ప్రత్యేకమైన క్యూలైన్ మార్గాన్ని ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడించారు. సామాన్య భక్తులకు పెద్దపీటం వేయడం కోసం అంతరాలయ దర్శనాన్ని ఈరోజు నిలిపివేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యేలు కూడా బంగారపు వాకిలిలోనే దర్శనం చేసుకొని వెళుతున్నారని చెప్పారు. మరికాసేపట్లో సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు. సీఎం వచ్చే సమయంలో భక్తులకు దర్శనం నిలుపుదల చేయమని స్పష్టం చేశారు. ఉదయం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వచ్చి దర్శనం చేసుకొని వెళ్లారు తప్ప భక్తులకు ఎక్కడ ఆటంకం కలిగించలేదని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. భవానీలకు సంబంధించి ప్రత్యేకమైన క్యూలైన్ మార్గాన్ని ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడించారు. సామాన్య భక్తులకు పెద్దపీటం వేయడం కోసం అంతరాలయ దర్శనాన్ని ఈరోజు నిలిపివేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యేలు కూడా బంగారపు వాకిలిలోనే దర్శనం చేసుకొని వెళుతున్నారని చెప్పారు. మరికాసేపట్లో సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు. సీఎం వచ్చే సమయంలో భక్తులకు దర్శనం నిలుపుదల చేయమని స్పష్టం చేశారు. ఉదయం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వచ్చి దర్శనం చేసుకొని వెళ్లారు తప్ప భక్తులకు ఎక్కడ ఆటంకం కలిగించలేదని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# వరద బాధితులకు నష్టపరిహారంగా రూ.601 కోట్లు చెల్లింపు

- 4.06 లక్షల మందిని గుర్తించినట్లు వెల్లడి
- రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిః రాష్ట్రంలో ఈ మధ్య సంబవించిన వరదల కారణంగా నష్టపోయిన దాదాపు 4.06 లక్షల మంది బాదితులకు నష్టపరిహారంగా రూ.601 కోట్లు చెల్లించినట్లు రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్ట్రాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సుమారుగా రూ.602 కోట్లను నష్టపరిహారంగా చెల్లించాల్సి ఉందని అంచనావేయగా, అందులో రూ.601 కోట్లను ఇప్పటికే చెల్లించడం జరిగిందని, మిగిలిన సొమ్మును కూడా ఆధార్ సీడింగ్ తదుపరి తక్షణమే చెల్లించడం జరుగుతుంది ఆయన తెలిపారు. వరద నష్టంపై అంచనా వేసేందుకు ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీలో సభ్యులైన మంత్రులు అనగాని సత్యప్రసాద్, పి.నారాయణ, వంగలపూడి అనిత గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖామాత్యులుఅనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నూతన ప్రభుత్వం ఏర్పడి కేవలం 115 రోజులు అవుతున్నప్పటికీ, రాష్ట్ర ప్రజలకు ప్రతి రోజూ ఏదో మంచి చేయాలనే సత్సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి సారధ్యంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, సిబ్బంది ఒక టీమ్ లాగా అహర్నిశలూ కృషిచేయడం జరుగుచున్నదన్నారు. ఊహించని విధంగా బుడమేరు విపత్తుతో విజయవాడ అతలాకుతలమైందన్నారు. అయినా కూడా నిరాశ చెందక సీఎం చంద్రబాబు సారధ్యంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, సిబ్బంది ఒక టీమ్ లాగా పనిచేయడం జరిగిందన్నారు. 10 రోజుల్లోనే విజయవాడలో సాధారణ పరిస్థితులు తీసుకొచ్చి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వరద నష్టపరిహారం కూడా చెల్లించామన్నారు. గత ప్రభుత్వంలో వరద సాయంగా రూ.3 - 4 వేలు ఇస్తే ఇప్పుడు దానిని రూ.25 వేలకు పెంచి ఇవ్వడం జరిగిందన్నారు. హెక్టారుకు రూ.10 వేలు చేసి సకాలంలో అందరికీ నష్టపరిహారం అందించామన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు ఒక్క పిలుపుతో పలువురు దాతలు ముందుకొచ్చి దాదాపు రూ.400 కోట్ల విరాళంగా ఇచ్చారంటే అది చంద్రబాబుపై ప్రజలకున్న నమ్మకమన్నారు. అందులో ఇప్పటికే దాదాపు రూ.252 కోట్లు సొమ్ము డిజాస్టర్ మేనేజ్మెంట్ ఖాతాలో జమఅయినట్లు ఆయన తెలిపారు. అయితే ఈ విషయంలో మాజీ ముఖ్యమంత్రి దుష్ప్రచారం చేస్తూ తప్పుడు కథనాలను తమ పత్రిలో ప్రచురిస్తున్నారని తప్పు పట్టారు. అగ్గిపెట్టెలు, కొవ్వొత్తులు, జనరేటర్లు, విద్యుత్ తదితర వాటిపై చేసిన ఖర్చుపై దుష్ప్రచారం చేస్తున్నారని వాటికి చేసింది రూ.23 లక్షలని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో ముంపుకు గురైన ప్రాంతాల్లో బాదితుల సహాయార్థం మొత్తం చేసిన ఖర్చు రూ.139.44 కోట్లు అని వెల్లడించారు. వరద బాధితుల సహాయార్థం, వారికి నిష్పక్షపాతంగా సహాయక చర్యలను, నష్టపరిహారాన్ని అందజేయాలనే లక్ష్యంతో ప్రతి వార్డుకు ఒక ఐఏఎస్ ఆఫీసర్ ను ఇన్ చార్జిగా నియమించడం జరిగిందన్నారు. 32 మంది ఐఏఎస్ ఆఫీసర్లు, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బందితో కలిసి పగలు రాత్రి తేడా లేకుండా కష్టపడ్డారన్నారు. తమ ప్రభుత్వం వరద బాధితులకు అన్నిరకాలుగా సహాయం చేసిందని, ఇంకా చేస్తోందని అన్నారు. ఎంఎస్ఎంఈల యజమానులకు సైతం బ్యాంకులతో మాట్లాడి సహాయం చేస్తున్నారని తెలిపారు. గ్యాస్ స్టవ్‌లు, ఫ్రిజ్‌లు, టీవీలు, బైక్‌లు, కార్లు ఏం చెడిపోయినా వారందరికీ నష్టపరిహారం ఇచ్చామని, చివరికి వరదల్లో తోపుడు బళ్లు కోల్పోయిన వారికి కూడా ప్రత్యామ్నాయంగా తోపుడు బళ్లు అందించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ నాయకుడు వరద విరాళంగా ప్రకటించిన రూ.కోటి ఇవ్వలేదని, మరి ఆ రూ.కోటిని ఏవిధంగా ఖర్చు చేశారో, ఎవరికిచ్చారో కూడా తెలియదన్నారు. రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులుపొంగూరు నారాయణ మాట్లాడుతూ ఈ మధ్య రాష్ట్రంలో సంబవించిన వరదు విపత్తు సందర్భంగా నష్టపోయిన బాదితులకు దాదాపు రూ.601 కోట్ల మేర అనేక విధములుగా లబ్దిచేకూర్చడం జరిగిందన్నారు. అయితే అందులో రూ.534 కోట్లు దుర్వినియోగం జరిగిందని మాజీ ముఖ్యమంత్రి విమర్శిస్తూ తన పత్రిలో కథనాలు వ్రాయించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల మద్యకు వచ్చి చూస్తేనే వాస్తవాలు తెలుస్తాయని, ఎక్కడో ఉండి విమర్శలు చేయడం, తప్పుడు కథనాలు వ్రాయించడం సరికాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దాదాపు పది రోజుల పాటు కలకరేట్ లో ఉంటూ బస్సులో నిద్రపోతూ ముంపు ప్రాంతాల్లో స్వయంగా పర్యటిస్తూ వారి బాదలను తెలుసుకోని, అందుకు అనుగుణంగా తక్షణ సహాయక చర్యలు అందజేయడం జరిగిందన్నారు. హుద్ హద్ తుఫాను వల్ల పెద్ద ఎత్తున గాలులు మాత్రమే వచ్చాయని, అయితే బుడమేరు

# గోదావరి పుష్కరాలకు రూ.100 కోట్లు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఏపీకి కేంద్రం శుభవార్త చెప్పింది. గోదావరి పుష్కరాలకు రూ.100 కోట్లు విడుదల చేసింది కేంద్ర సర్కార్. తూర్పుగోదావరి జిల్లాకు రూ.100 కోట్ల నిధులు కేటాయింపులు జరిగాయి. 2027 గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని అఖండ గోదావరి ప్రాజెక్ట్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం తూర్పుగోదావరి జిల్లాకు ఈ నిధులు కేటాయింపు జరిగాయి. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు ఏర్పాటుకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. రాజమండ్రి నగరాన్ని ఆకర్షణీయంగా అభివృద్ధి చేయడానికి ఈ నిధులు వినియోగించనున్నారు. ఈ దిశగా టూరిజం శాఖ అధికారులు పనులు ప్రారంభం కానున్నాయి.ంచి తప్పించారు

# నేటి నుండి నీతి అయోగ్ బృందం పర్యటన




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిః రాష్ట్రంలో రైతు సాధికార సంస్థ "ఏపీసీఎన్ఎఫ్" (ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం) ద్వారా అమలుచేస్తున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంపై అవగాహన కోసం 8 మంది సభ్యులతో కూడిన నీతి ఆయోగ్ బృందం ఈ నెల 10,11 తేదీలలో ఏలూరు,కృష్ణ ,గుంటూరు జిల్లాలో పర్యటించనుంది. ఈ బృందం 3 జిల్లాలలోని 7 గ్రామాలలో పర్యటించి ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శిస్తుంది. నీతి ఆయోగ్ (వ్యవసాయం) గౌరవ సభ్యులు ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ చంద్ నేతృత్వంలో పర్యటించనున్న ఈ బృందంలో నీతి ఆయోగ్ ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ నీలం పటేల్, వ్యవసాయ అనుబంధ విభాగం నుంచి పరేమల్ బనాఫర్, ఐకార్ నుంచి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సురేష్ కుమార్ చౌదరి, అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజ్బీర్ సింగ్, వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ కమిషనర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ సింగ్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మింగ్ సిస్టమ్స్ రిసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్, ఆంగ్రూ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్. శారద జయలక్ష్మీదేవి ఉన్నారు. ఈ బృంద సభ్యులు ఏపీసీఎన్ఎఫ్ కార్యక్రమ అమలులో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా సంఘాల ప్రతినిధులు మరియు ప్రకృతి వ్యవసాయ రైతులతో విడివిడిగా చర్చిస్తారు. క్షేత్ర సందర్శనలో ప్రకృతి వ్యవసాయ విధానంలో రూపొందించిన ఆదర్శ నమూనాలతో పాటు రసాయన వ్యవసాయ క్షేత్రాలను కూడా పరిశీలించి రెండింటికీ గల వ్యత్యాసాలను పరిశీలిస్తారు.

# బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం పెద్ద పీట



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిః బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, వారిని ఆర్థికంగా ఆదుకోడానికి చర్యలు చేపట్టిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బుధవారం ఆమె విజయవాడలోని గొల్లపూడిలో ఉన్న బ్రాహ్మణ కార్పొరేషన్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె బ్రాహ్మణ కార్పొరేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏయే పథకాలు అమలు చేస్తున్నారు,వాటి వల్ల ఎంతమందికి లబ్ధి కలుగుతుంది అని మంత్రి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్ పరిధిలో ఉన్న భుములు, ఆస్తులు పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, బ్రాహ్మణుల సంక్షేమానికి మొదటి నుంచి సీఎం చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారన్నారు. బ్రాహ్మణుల్లో ఉన్న పేదరిక నిర్మూలనకు బ్రాహ్మణ కార్పొరేషన్ ను 2014లో సీఎం చంద్రబాబునాయుడు ప్రారంభించారన్నారు. ఆ కార్పొరేషన్ కింద ఎన్నో పథకాలను అమలు చేస్తూ, బ్రాహ్మణులకు ఆర్థిక భరోసా కల్పనకు కృషి చేశారన్నారు. 2014-19లో భారతి, భారతీ విదేశీ విద్య, గాయత్రి, వేదవ్యాస, వశిష్ట, ద్రోణాచార్య, చాణక్య, కల్యాణమస్తు, కశ్యప, గరుడ వంటి పది పథకాలను సీఎం చంద్రబాబు నాయుడు అమలు చేశారన్నారు. దేవాలయాల్లో దూప దీప నైవేద్యాల పథకాన్ని మొదట అమలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. జగన్ వచ్చిన తరవాత చంద్రబాబునాయుడు అమలు చేసిన పథకాన్నింటినీ నిలిపేశారన్నారు. అన్ని వర్గాల మాదిరిలాగనే నవరత్నాల పేరుతో బ్రాహ్మణులను నట్టేటముంచారన్నారు. మరోసారి సీఎం చంద్రబాబు అధికారంలోకి రావడంతో బ్రాహ్మణులకు మంచి రోజులు ప్రారంభమయ్యాన్నారు. బ్రాహ్మణుల అవస్థలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి 2014-19 నాటి పథకాలను మరోసారి అమలు చేసేలా కృషి చేస్తామన్నారు. పాత పథకాలతో కొత్త పథకాలను కూడా అమలు చేసేలా ప్రణాళికులు రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. స్వయం ఉపాధి కోసం కార్పొరేషన్ ద్వారా రుణాలు కూడా మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బ్రాహ్మణులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు.

# ఇంద్రకీలాద్రికి పోటేత్తిన భక్తులు

**సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారు.**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రుల్లో భాగంగా ఏడవరోజు బుధవారం అమ్మవారు సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం కావడంతో ఇంద్రకీలాద్రికి భక్తులు పోటేత్తారు. దీంలో అధికారులు అన్ని టిక్కెట్లు రద్దు చేసి, అన్ని క్యూలైన్లలో ఉచితంగా భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. అర్ధరాత్రి నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. వినాయకుని గుడి వద్ద క్యూలైన్లు దాటి బారులు తీరారు. బాక్సుల విధానంలో రోప్‌ల సాయంతో యాభై మంది చొప్పున భక్తులను క్యూలైన్‌లోకి పోలీసులు పంపుతున్నారు. తొక్కిసలాటకు ఆస్కారం లేకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీని దృష్టి లో ఉంచుకుని సీపీ రాజశేఖర్ బాబు ముందస్తుగా అవసరమైన అన్నీ చర్యలు చేపట్టారు. కొండపైకి ఈరోజు ఎటువంటి వాహనాలను అనుమతించమని పోలీసులు వెల్లడించారు. కాగా బుధవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు అందించనున్నారు. చంద్రబాబు ఆయన సతీమణి భువనేశ్వరి మూడు గంటలకు ఇంద్రకీలాద్రికి చేరుకోనున్నారు.

# ఫామ్ 20 వెల్లడిపై అభ్యంతరం

- ఈవీఎం మోసాలని కప్పిపెట్టేందుకే కల్తీ లడ్డూ వ్యవహారం
- విజయసాయి రెడ్డి ధ్వజం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఓట్ల లెక్కింపు సందర్భంగా హర్యానాలో చోటు చేసుకున్న పరిణామాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమౌతోన్నాయి. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసిన తరువాత అందరి దృష్టీ దీని మీదే మళ్లింది. ఎన్నికల్లో మళ్లీ బ్యాలెట్ల వ్యవస్థను ప్రవేశపెట్టాలనే డిమాండ్ ఊపందుకుంటోంది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓడిపోయిన విషయం తెలిసిందే. పోస్టల్ బ్యాలెట్‌లో సునామీ సృష్టించిన ఆ పార్టీ..ఈవీఎంలను తెరిచిన తరువాత కుప్పకూలింది. ఈవీఎం కౌంటింగ్ ఆరంభమైన తరువాత భారతీయ జనతా పార్టీ దూసుకెళ్లింది. భారీ మెజారిటీని సాధించింది. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపులో తొలి గంటలోనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 71 నియోజకవర్గాల్లో ఆధిక్యతలో కొనసాగారు. ఆ తరువాత ఫలితాలు తారుమారు అయ్యాయి. బీజేపీ ఒక్క ఉదుటున ఆధిక్యతను సాధించింది. ఈవీఎంలల్లో నిక్షిప్తమైన ఓట్ల లెక్కింపు కొనసాగుతున్న కొద్దీ కాంగ్రెస్ ఆధిక్యత భారీగా తగ్గుతూ వచ్చింది. అప్పటివరకు కనీసం పోటీ ఇవ్వలేని స్థితిలో కనిపించిన బీజేపీ ఒక్కసారిగా ముందుకు దూసుకెళ్లింది. చివరికి- 48 సీట్లతో బీజేపీ హ్యాట్రిక్ కొట్టింది హర్యానాలో. 71 స్థానాల్లో ఆధిక్యతలో కనిపించిన కాంగ్రెస్ 37 నియోజకవర్గాలకే పరిమితమైంది. ఈ పరిణామాలను కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతోంది. ఈవీఎంల పనితీరు పట్ల అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ పరిణామాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వీ విజయసాయిరెడ్డి స్పందించారు. ఏపీలో ఎన్నికలు జరిగిన మూడు నెలల తరువాత ఈసీ ఫామ్ 20ని వెబ్‌సైట్‌లో పెట్టిందని, దీని గురించి మొదటి రెండు వారాలు ఎవరూ కోర్టుకు వెళ్లకుండా ప్రజల్లో చర్చ జరగకుండా టీడీపీ గూండాలు అరాచకం చేశారని ఆరోపించారు. ఎలెక్షన్ కమిషన్ 3 నెలలు తర్వాత "ఫార్మ్ 20" వెబ్ సైట్ లో పెట్టింది . పోలింగ్ బూత్ వారీగా ఏ పార్టీకి ఎన్ని ఓట్లు వచ్చాయో ఫామ్ 20 వివరాలు బయటకి రాగానే తిరుమల లడ్డు వ్యవహారాన్ని తెరమీదికి తీసుకొచ్చిందని విమర్శించారు. వాళ్ల కుట్రలో భాగంగా పక్కా స్కెచ్‌తో దీన్ని మొదలు పెట్టారని ధ్వజమెత్తారు. చంద్రబాబుకు నిజనిజాలతో ఎలాంటి పనీ లేదని, ఇది తిరుమల లడ్డూ నెయ్యి కోసమో, భగవంతుడి కోసమో మొదలు పెట్టింది కాదని, ఈవీఎం మోసాలని కప్పిపెట్టటానికి సృష్టించిన అరాచకంగా అభివర్ణించారు. చంద్రబాబు సరిగ్గా గుజరాత్ వెళ్లి వచ్చిన ఆరు రోజుల తరువాత తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందనే తప్పుడు రిపోర్టును గుజరాత్‌కు చెందిన ఎన్డీడీబీ నుంచి తెప్పించి పెట్టుకున్నాడని విమర్శించారు. టీటీడీకి కొత్త పాలకమండలి వేయకుండా తాత్సారం చేస్తూ వచ్చాడని ధ్వజమెత్తారు.

# ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలలో తెలంగాణ అధికారుల బృందం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఉన్నతాధికారుల బృందం కొంతమంది రైతులు మరియు ఎన్జీఓ ప్రతినిధులతో కలిసి బుధవారం గుంటూరు జిల్లాలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించింది. తెలంగాణ ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి కార్యదర్శి జి. చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ డా. బి. గోపీ, డిప్యూటీ డైరెక్టర్, కె. శివ ప్రసాద్, డైరెక్టర్, డా. బి. జమునా రాణి, ప్రిన్సిపల్ సైంటిస్ట్ (ఆగ్రోనమి) డా. ఎ. వి రామాంజనేయులు రాష్ట్రంలో (ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం) నమూనాను పరిశీలించడానికి రాష్ట్రానికి చేరుకున్నారు. ఈ పర్యటనలో సూర్యాపేట, ఖమ్మం జిల్లాలకు చెందిన ఇద్దరు మండల వ్యవసాయ అధికారులతో పాటు రైతులు కూడా పాల్గొన్నారు. గుంటూరు రాష్ట్రంలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించడానికి వచ్చిన ఈ బృందం గుంటూరు జిల్లా, తెనాలి మండలం, ఎరుకులపూడి గ్రామం లో ప్రకృతి వ్యవసాయ కమ్యూనిటీ కేడర్‌తో ముచ్చటించి ప్రకృతి వ్యవసాయ పరివర్తనకు దారితీసిన అంశాలను అడిగి తెలుసుకొన్నారు. ఆ మార్పు వల్ల వచ్చిన సానుకూల ఫలితాలను ప్రత్యక్షంగా చవి చూశారు. బృందం రెండు వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి, ప్రకృతి వ్యవసాయ సూత్రాలను ఆచరణలో ఎలా అమలు చేస్తున్నారో పరిశీలించారు. విజయలక్ష్మి, రంగయ్య మరియు ఇతర రైతుల వరి పొలాలు ( కాంపాక్ట్ బ్లాక్స్‌లో) సందర్శించి ప్రకృతి వ్యవసాయ పద్ధతుల కింద సాగు పద్ధతులను పరిశీలించారు. అనంతరం తాడికొండ మండలంలోని లాం గ్రామంలో కోటేశ్వరరావు పొలం సందర్శించి పత్తి పంటలపై ప్రకృతి వ్యవసాయ విధానాలు ఎలాంటి ఫలితాలను ఇస్తున్నాయని రైతులను అడిగి తెలుసుకొన్నారు. అంతకు ముందుగా బృంద సభ్యులకు గన్నవరం సమీపంలోని అత్కూరు గ్రామంలో స్వర్ణ భారతి ట్రస్ట్ శిక్షణా భవనంలో రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ శ్రీ టి. విజయ్ కుమార్ %ూజాచీఖీ% గురించి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్రంలో కార్యక్రమ అమలు మొదలుకొని ఇప్పటివరకు చోటుచేసుకొన్న పరిణామాలు, ప్రగతిని వివరించారు. 40,000 మంది రైతులతో ప్రారంభమై ప్రభుత్వ మరియు దాతృత్వ సంస్థల నుండి అందిన నిధుల మద్దతుతో 10 లక్షల మందికి ప్రకృతి వ్యవసాయం చేరుకొన్న ప్రయాణాన్ని విపులంగా విశదీకరించారు. ఈ సంధర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ పద్ధతుల కారణంగా గ్లోబల్ సమస్యలు, వాతావరణ అత్యవసర పరిస్థితి, ఆరోగ్య సమస్యలు అధికం అవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేసారు. దేశంలో పెరుగుతున్న నీటి సంక్షోభం, పోషక విలువల తగ్గుదలతో ఆరోగ్యం క్షీణించడం తదితర అంశాలను ప్రస్తావించారు. ప్రకృతి వ్యవసాయంలో పంటలకు రసాయన ఎరువులు లేదా ఇతర పెట్టుబడులు అవసరం లేదని ఆయన నొక్కి చెప్పారు. ప్రకృతి వ్యవసాయ విధానాల వల్ల మట్టిలోని సూక్ష్మజీవులు క్రియాశీలమై పంటల వృద్ధికి , ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయని వివరించారు. ప్రకృతి వ్యవసాయం ప్రస్తుత వ్యవసాయ సమస్యలకు పరిష్కారాలను అందిస్తున్నదని, 1.5 నుండి 2 ఎకరాల వరకు ఉన్న భూమి గల కుటుంబాలకు నెలకు ?25,000 నికర ఆదాయ లక్ష్యాన్ని సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. వచ్చే 3 సంవత్సరాల్లో రాష్ట్రంలో లక్ష మంది రైతులను, 2029 నాటికి 3 లక్షల మందిని మందిని ఆ స్థాయికి తీసుకు రావాలని ప్రణాళిక రచించినట్లు తెలిపారు. ఈ సంధర్భంగా తెలంగాణలో రైతులు సుస్థిర పద్ధతులను స్వీకరించడంలో చూపిన ధైర్యం మరియు ఆవిష్కరణలను రైతు సాధికార సంస్థ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ డీవీ రాయుడు ప్రశంసించారు. ఈ పర్యటనలో సూర్యాపేట, ఖమ్మం జిల్లాలకు చెందిన మండల వ్యవసాయ అధికారులు దేవ ప్రసాద్, శరత్ బాబులతో పాటు సుస్థిర వ్యవసాయంపై పని చేస్తున్న ఎన్జీఓలు సెంటర్ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్, చీఫ్ ఆఫ్ ఆపరేషన్స్ డా. జి. రాజశేఖర్, వాసన్ ప్రోగ్రామ్ మేనేజర్ కె. సతీష్ కుమార్ మరియు స్వతంత్ర అంతర్జాతీయ కన్సల్టెంట్ డా. సాయి భాస్కర్ రెడ్డి కూడా బృందంలో ఉన్నారు.

# మద్యం దుఖాణాల ధరఖాస్తు గడువు పెంపు

- 11 వరకు దరఖాస్తులు స్వీకరణ
- 15 న దుకాణాలకు లాటరీ డ్రా..
- గడువు పెంపుతో పెరగనున్న పోటీ
- గడువు పెంపుతో పెరగనున్న ఆదాయం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం మద్యం దుకాణాలకు సంబంధించి టెండర్ల ప్రక్రియ గడువును 11 వరకు పెంచింది. ఈనెల2న మద్యం షాపుల దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించి ఈనెల 9 న అంటే నేటితో ముగించాలని నిర్ణయించారు. ఈనెల 11న మద్యం షాపులకు సంబంధించి డ్రా తీయాలని నిర్ణయించారు. కానీ ప్రభుత్వం గడువును పెంచుతూ ఉత్తర్వులు బుధవారం జారీ చేసింది. ఈ ఉత్తర్వులు ప్రకారం మద్యం దుకాణాలకు దరఖాస్తులను ఈనెల 11 వరకు స్వీకరించనున్నారు. ఈనెల 15న మద్యం దుకాణాల లాటరీని అధికారుల సమక్షంలో తీయనున్నారు. తాజా నిర్ణయంతో మద్యం దుకాణాలకు దరఖాస్తుకు మరో రెండు రోజులు పెరగడంతో పోటీ పెరిగే అవకాశం కనిపిస్తుంది. ప్రభుత్వానికి కూడా దరఖాస్తుల రూపంలో మరింత ఆదాయం సమకూరనుంది.

**ఏపీ 3396 దుకాణాలు..** ఏపీ లో మొత్తం 3396 మద్యం దుకాణాలు ఉన్నాయి. అత్యధికంగా తిరుపతి జిల్లాలో 227 దుకాణాలు ఏర్పాటుకానున్నాయి. నెల్లూరులో 182, పశ్చిమగోదావరి జిల్లాలో 175, ప్రకాశంలో 171 దుకాణాలు ఏర్పాటు కానున్నాయి. అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 40, మన్యం జిల్లాలో 52 దుకాణాలు మాత్రమే ప్రభుత్వం కేటాయించింది. ఈ దుకాణాలకు ప్రభుత్వం దరఖాస్తులను కోరగా మంగళవారం సాయంత్రానికి 39,259 దరఖాస్తులు అందాయి. గడువు పెంపుతో ఆయా దుకాణాలకు మరింత దరఖాస్తులు రావడంతో పాటు దరఖాస్తు రుసుం కింద వచ్చే ఆదాయం కూడా భారీగా పెరుగుతుందని కోణంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఆన్లైన్ లో సాంకేతిక సమస్యలు, పండగ సెలవులు కారణంతో కొంతమంది దరఖాస్తు చేసుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటువంటి వారందరికీ పెంచను గడువు ఓ వరంలా లభించునుంది. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాలకు టెండర్ల విషయంలో సిండికేట్ వ్యూహాలు అమలు చేశారని వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. రాజకీయ నాయకుల అండదండలు, అనుచరుల బెదిరింపులు కారణంగా ప్రభుత్వానికి దరఖాస్తుల రూపంలో రావాల్సిన ఆదాయానికి గండి పడిందని అనుమానాలు ఉన్నాయి. సిండికేట్ వ్యూహాలకు ప్రభుత్వం పెంచిన గడువు కొంత బ్రేక్ వేసేలా కనిపిస్తుంది. కొన్ని జిల్లాల్లో కొంతమంది నాయకులు ప్రత్యర్థి పార్టీల నాయకులతో కలిసి సిండికేట్ వ్యూహం అమలు చేస్తున్నారు.

# రెడ్ బుక్ మా సంస్కృతి కాదు

- గుడ్ బుక్ పెడతాం- అధికారంలోకి వచ్చిన తరువాత కేడర్ కు ప్రమోషన్లు ఇస్తాం
- కూటమి ప్రభుత్వం అహంకారంతో దాడులు చేస్తోంది
- గుంటూరు జిల్లా వైసీపీ నాయకులతో జగన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం నాయకులతో సమావేశం అయ్యారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ భేటీ ఏర్పాటైంది. ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు తప్పవని తేల్చి చెప్పారు. ఈ కష్టాలు ఎక్కువ రోజులు ఉండబోవని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో రాజకీయ ప్రత్యర్థులు దాడులు చేస్తోన్నారని, అలాంటప్పుడు క్యాడర్‌కు భరోసా ఉండాలని అన్నారు. 2019- 2024 మధ్య తమ ప్రభుత్వ హయాంలో జరిగిన మంచి ఇప్పటికీ ప్రతి ఇంట్లోనూ బతికే ఉందని జగన్ వ్యాఖ్యానించారు. మేనిఫెస్టోను 95 శాతం అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానికి ఉందని, వెల్ఫేర్ క్యాలెండర్‌ను విడుదల చేసి, దానికి అనుగుణంగా క్రమం తప్పకుండా రాష్ట్ర ప్రజలకు నిధులను విడుదల చేశామని గుర్తు చేశారు. రాష్ట్రంలో పార్టీ నిర్మాణ గ్రామస్థాయిలో జరగాల్సిన అవసరం ఉందని, దీనికి అవసరమైన బూత్ కమిటీలను త్వరలోనే నియమిస్తామని జగన్ హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో వైఎస్ఆర్‌సీపీ సానుభూతిపరులు, నాయకులు, కార్యకర్తల అందరినీ క్రోడీకరించాలని, ఏకతాటిపైకి తీసుకుని రావాలని అన్నారు. పార్టీని బూత్ కమిటీ దాకా తీసుకెళ్లాలని చెప్పారు. బూత్ స్థాయి వరకు పార్టీని నిర్మించుకోగలిగితే ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఢీ అంటే ఢీ అనే స్థాయికి ఉంటామని జగన్ స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు వస్తాయని, అది కొత్తేమీ కాదని జగన్ పేర్కొన్నారు. ఆ కష్టాల్లో నుంచే నాయకులు పుట్టుకొస్తారని చెప్పారు. రెడ్ బుక్ పెట్టడం పెద్ద పనేమీ కాదని, మనం గుడ్ బుక్ పెడదామని జగన్ పార్టీ క్యాడర్‌కు పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడిన పార్టీ తరపున ప్రజలకు మంచి చేసిన వాళ్ల పేర్లను గుడ్ బుక్‌లో రాసుకుందామని, మళ్లీ అధికారంలోకి వచ్చాక వాళ్లకు పదవులు, ప్రమోషన్లు ఇస్తామని భరోసా ఇచ్చారు. రెడ్ బుక్ అంటూ కొత్త సంప్రదాయాలు రాజకీయాల్లోకి వచ్చాయని, అందులో పేర్లు రాసి, వాళ్లపై రాజకీయంగా కక్షసాధింపు చర్యలకు పాల్పడటం, దాడులు చేయడం అనేది ఎప్పుడూ చూడలేదు.. ఎక్కడా వినలేదని జగన్ వ్యాఖ్యానించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు అన్నిరకాలుగా మోసగిస్తోన్నాడని విమర్శించారు. ఒక్కటి కూడా మంచి చేసిన దాఖలాలు లేవని వ్యాఖ్యానించారు. తాము చేసిన మంచిని ప్రజలు విస్మరించలేదని, మళ్లీ తమ పార్టీని అధికారంలోకి తీసుకొస్తారని అన్నారు. తాము మళ్లీ అధికారంలోకి వస్తామని, కాలర్ ఎగరేసుకుని ప్రజలకు మేలు చేస్తామని జగన్ పేర్కొన్నారు.

సూర్య cinema@suryaa.com
విజయవాడ
గురువారం
10 అక్టోబర్ 2024
8
సూర్య సినిమా

## రానా చేతుల మీదుగా ప్రొడక్షన్ నెం.4 ఫస్ట్ లుక్



"డియర్ మేఘ", "భాగ్ సాలే" వంటి డిఫరెంట్ మూవీస్ తో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న నిర్మాణ సంస్థ వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్. అర్జున్ దాస్యన్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సంస్థ ప్రస్తుతం తమ ప్రొడక్షన్ నెం.4 చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్, టైటిల్ ను వర్సటైల్ యాక్టర్ రానా దగ్గుబాటి రేపు మధ్యాహ్నం 1.02 నిమిషాలకు లాంఛ్ చేయబోతున్నారు. ఈ సినిమాను హిలేరియస్ ఫన్ రైడ్ గా దర్శకుడు అశోక్‌రెడ్డి కడదూరి రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు మేకర్స్ వెల్లడించనున్నారు.

## 'విశ్వం' పెర్ఫెక్ట్ పండగ సినిమా ఫ్యామిలీ అంతా కలసి నవ్వుకోవచ్చు



మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల ఫస్ట్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ 'విశ్వం'. కావ్యా థాపర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. దసరా కానుకగా అక్టోబర్ 11న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో గోపీచంద్ విలేకరుల సమావేశంలో విశ్వం మూవీ విశేషాలని పంచుకున్నారు.

**శ్రీనువైట్ల ఈ కథ నేరేట్ చేసినప్పుడు మీ ఇనిషియల్ ఫీలింగ్ ఏమిటి?**

శ్రీనువైట్లతో సినిమా చేయాలని చాలా బ్యాక్ అనుకున్నాం. గతంలో ఓ రెండు లైన్స్ చెప్పారు. అవి బావున్నాయి కానీ నాకు సరిపోవనిపిస్తుందని చెప్పాను. తర్వాత 'విశ్వం' కథ లైన్‌గా చెప్పారు. పాయింట్, గ్రాఫ్ గా చాలా బావుంది. ఇందులో అన్నీ చక్కగా కుదురుతాయనిపించింది. తర్వాత అన్నీ తన స్టయిల్ కి తగ్గట్టుగా చేసుకోవడానికి ఆయన ఏడు నెలలు సమయం తీసుకొని విశ్వం కథని ఫాం చేరు. ఇందులో కంప్లీట్‌గా శ్రీనువైట్ల మార్క్‌తో పాటు యాక్షన్ ఫన్, కామెడీ అన్నీ పెర్ఫెక్ట్‌గా వున్నాయి.

**విశ్వం షూటింగ్‌లో మిమ్మల్ని ఎక్సయిట్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి ?**

శ్రీనువైట్లతో వర్క్ చేయడం ఎక్సైటింగ్ అనిపించింది. 24 అవర్స్ ఆయన సినిమా తప్పితే వేరేది ఆలోచించరు. ఆయనకి సహజంగా కోపం రాదు. ఒక ఆర్టిస్ట్‌కి కంఫర్ట్ జోన్ ఇచ్చి కావాల్సిన పర్ఫార్మెన్స్‌ని రాబట్టుకోవడంలో ఆయన మాస్టర్. ఆఫ్టర్ లౌక్యం తర్వాత అంత మంచి ఎంటర్టైన్మెంట్ విశ్వంలో కుదిరింది. షూటింగ్ చేసేటప్పుడు నేనే కొన్ని సీన్స్‌కి నవ్వు ఆపుకోలేకపోయేవాడిని. చాలామంది ఆర్టిస్టులకి సారీ కూడా చెప్పాను. సీన్స్ అంత హిలేరియస్ గా వచ్చాయి.

**ఇందులో ట్రైన్ ఎపిసోడ్ హైలెట్‌గా వుంటుందని విన్నాం?**

శ్రీను వైట్ల వెంకీ సినిమాలో పాపులర్ ట్రైన్ ఎపిసోడ్ ఉంది కాబట్టి డెఫినెట్‌గా ఆయన నుంచి మరో ట్రైన్ ఎపిసోడ్ వస్తుందంటే కంపారిజన్ ఉంటుంది. అయితే అది వేరే జోనర్, ఇది వేరే జోనర్. అయితే ఈ కంపేరిజన్‌కి విశ్వం ట్రైన్ సీక్వెన్స్ రీచ్ అవుతుంది. ఎంటర్టైన్మెంట్ చాలా అద్భుతంగా వచ్చింది. వెన్నెల కిషోర్, వీటీ గణేష్, నరేష్, ప్రగతి... ఇలా అందరూ చాలా అద్భుతంగా చేశారు. ట్రైన్ సీక్వెన్స్ లో ఎంటర్‌టైన్మెంట్ తో పాటు చిన్న టెన్షన్ కూడా రన్ అవుతుంది. అది చాలా బాగుంటుంది.

**విశ్వం యాక్షన్ ఎలా వుంటుంది?**

యాక్షన్ డిజైన్ రవివర్మ చేశారు. ఒక స్లీక్ యాక్షన్‌గా చేద్దామని అనుకున్నారు. ఇందులో యాక్షన్ చాలా ఇంపాక్ట్ ఫుల్‌గా ఉంటుంది.

**ఇందులో పాప చుట్టూ కథ ఉంటుందా?**

బేసిక్‌గా ఇది హీరో స్టోరీ. పాపది కూడా వన్ ఆఫ్ ది మెయిన్ క్యారెక్టర్. పాపకి ఏడేళ్లు ఉంటాయి. కానీ పెర్ఫార్మెన్స్ చాలా అద్భుతంగా చేసింది. ఆ పెర్ఫామెన్స్ చూసి షాక్ అయ్యాను. ఆ పాప కూడా ఈ సినిమాకి చాలా ప్లస్. ఇందులో ఫాదర్ ఎమోషన్, మదర్ ఎమోషన్ అన్ని బాగా వర్కౌట్ అయ్యాయి. శ్రీనువైట్ల గారు ఎమోషన్ ని చాలా అద్భుతంగా తీశారు.

**ప్రభాస్, మీ కాంబినేషన్‌లో సినిమా కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు?**

మాకు చేయాలనే వుంది. కానీ అన్నీ సెట్ కావాలి. కుదిరినప్పుడు తప్పకుండా చేస్తాం.

## రీ రిలీజ్ లో కూడా కలెక్షన్స్‌తో దూసుకుపోతున్న మన్మధ



శింబు, జ్యోతిక హీరోయిన్లుగా 2004లో విడుదలైన మన్మధ 20 సంవత్సరాలు తర్వాత అక్టోబర్ 5న రీ రిలీజ్ అయ్యింది. ఈ సినిమాకి కథ, స్క్రీన్ ప్లే, కాన్సెప్ట్ శింబు అందించగా ఏ. జె. మురుగన్ దర్శకత్వం వహించారు. యువన్ శంకర్ రాజా ఇచ్చిన సాంగ్స్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అద్భుతంగా ఉన్నాయి. అప్పట్లో ఈ సినిమా మ్యూజికల్ రొమాంటిక్ కల్ట్ థ్రిల్లర్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. సాయి సుధా రాచకొండ, అజిత్ కుమార్ సింగ్, వేమూరి శ్రేయస్, రమణ ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 5న రీ రిలీజ్ చేశారు. సింధు తొలని, మందిరా బేడి, యానాగుప్త, అతుల్ కులకర్ణి, అర్జు గోవిత్రిక ముఖ్య పాత్రల్లో నటించారు. ఈ మధ్యకాలంలో రీ రిలీజులకు ఉన్న ట్రెండ్ ఏంటో మనం దరం చూస్తున్నాం. ప్రస్తుత రిలీజ్‌లకు దీటుగా రీ రిలీజ్ సినిమాలు కలెక్షన్లు సునామీ సృష్టిస్తున్నాయి. అదే కోవలో ఈనెల 5న రీ రిలీజ్ అయిన మన్మధ సినిమా కలెక్షన్లతో దూసుకుపోతోంది. శింబు, జ్యోతిక క్రేజ్ మామూలుగా లేదు. యువన్ శంకర్ రాజా అందించిన పాటలు ఇప్పటికి కొత్తగా ట్రెండ్ అవుతు న్నాయి. జనరేషన్ తో సంబంధం లేకుండా ఓల్డ్ ఇస్ గోల్డ్ అన్నట్టుగా అప్పటి సినిమాల్ని కూడా ఇప్పుడు ట్రెండ్ కు తగ్గట్టుగా చూస్తున్నారు ఆడియన్స్.

## 'శ్వాగ్' ఆడియన్స్ గెలిచి మమ్మల్ని గెలిపించడం చాలా ఆనందం



కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీవిష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి లేటెస్ట్ కంటెంట్ ప్యాక్డ్ బ్లాక్ బస్టర్ 'శ్వాగ్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. రీతూ వర్మ హీరోయిన్ గా నటించిన ఈ చిత్రంలో మీరా జాస్మిన్, దక్ష నాగర్కర్ ఇతర కీలక పాత్రల్లో పోషించారు. అక్టోబర్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి, విమర్శకులు ప్రశంసలు అందుకొని కంటెంట్ ప్యాక్డ్ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఈ నేపధ్యంలో మేకర్స్ గ్రాండ్‌గా ఆడియన్స్ విక్టరీ శ్వాగ్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఆడియన్స్ విక్టరీ శ్వాగ్ సక్సెస్ మీట్‌లో హీరో శ్రీవిష్ణు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా చేసే అవకాశం ఇచ్చిన నిర్మాత టీజీ విశ్వప్రసాద్‌కి, నాకోసం ఇలాంటి మంచి కథ రాసిన హసిత్ గోలికి, సినిమా కోసం పనిచేసిన టీంలో ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు. రీతు వర్మ, దక్ష, మీరాజాస్మిన్, సునీల్ అందరూ చాలా అద్భుతంగా చేశారు. కొన్ని సినిమాలు బాగు న్నాయి అనిపిస్తాయి. ఇంకొన్ని సినిమాలు అంత లేదులే అనిపిస్తాయి. కానీ కొన్ని సినిమాలు చూసి వచ్చిన తర్వాత కూడా మనల్ని వెంటాడుతాయి. దాని గురించి ఒక డిస్కషన్ జరిగేలా చేస్తాయి. అలాంటి సినిమానే స్వాగ్. ఇలాంటి సినిమాలు చాలా అరుదుగా వస్తాయి. డిస్కషన్స్ నుంచి చాలా వాలిడ్ పాయింట్స్ వస్తాయి. ఇవన్నీ కూడా మేము ఫస్ట్ డే నుంచి అబ్జర్వ్ చేస్తున్నాం. సినిమా చూసినోళ్లు 90% సాటిస్ఫై అయ్యారు. 10% కొంచెం కాంప్లెక్స్ ఉంది అని ఫీల్ అయ్యారని హసిత్ చెప్పాడు. కొత్తగా ఏదైనా ప్రయత్నించినప్పుడు ఇలాంటి చిన్న చిన్నవి ఉంటాయి. శ్వాగ్ సినిమాని ఎవ్వరూ కూడా బాలేదని అనలేదు. దానికి మీ అందరికి కూడా చేతులెత్తి నమస్కరిస్తున్నాను. నేను చేసిన చాలా సినిమాలు కి ఇప్పటికీ ప్రశంసలు వస్తుంటాయి. ఆ సినిమా ప్రశంసలు ఆగిపోయి, ఈ సినిమా ప్రశంసలు మొదలవుతాయని ఆశిస్తున్నాను. పీపుల్ మీడియా టీమ్ అందరికీ థాంక్యు. సినిమాని జనాల్లోకి తీసుకెళ్లి మీడియా మిత్రులు అందరికీ థాంక్యూ.

## ట్రైలర్ చూస్తేనే ఈ సినిమా బ్లాక్ బస్టర్ 'జిగ్రా' ప్రీ రిలీజ్



ఆలియా భట్, వేదాంగ్ రైనా ప్రధాన పాత్రల్లో నటించిన 'జిగ్రా' చిత్రం అక్టోబర్ 11న రిలీజ్ కాబోతోంది. 'జిగ్రా' చిత్రాన్ని తెలుగులో ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా రానా విడుదల చేస్తున్నారు. పాన్ ఇండియా డైరెక్టర్ ఎస్.ఎస్.రాజమౌళి, గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌లు విడుదల చేసిన జిగ్రా తెలుగు ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంది. ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్, రానా దగ్గుబాటి, సమంతలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. త్రివిక్రమ్, సమంత చేతుల మీదుగా బిగ్ టికెట్ లాంచ్ చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో.. త్రివిక్రమ్ మాట్లాడుతూ.. 'నాకు ఇష్టమైన ఇద్దరు హీరోయిన్లు ఆలియా, సమంత ఇక్కడే ఉన్నారు. రజినీ కాంత్‌కి అన్ని భాషల్లో ఫ్యాన్స్ ఉన్నారు. ఆ తరువాత సమంతకే ఉన్నారని పిస్తుంది. జిగ్రా ట్రైలర్ చూస్తే.. థియేటర్‌కు వచ్చి సినిమా చూడు అని పిలిచినట్టుగా అనిపించింది. జిగ్రా కోసం ఆలియా ఎంత కష్టపడ్డారో ట్రైలర్ చూస్తే అర్థం అవుతోంది. ఈ మూవీ కోసం ఫిజికల్‌గానూ కష్ట పడ్డారు. కొన్ని సార్లు ట్రైలర్ చూస్తేనే సినిమా సూపర్ హిట్ అని చెప్పొచ్చు.

# అదరగొట్టిన నితీష్‌రెడ్డి, రింకు సింగ్



ఢిల్లీ: రెండో టీ20లో టీమ్ఇండియా భారీ స్కోరు చేసింది. బంగ్లాదేశ్ కు 222 పరుగుల భారీ టార్గెట్ నిర్దేశించింది. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. తెలుగు కుర్రాడు ఆల్రౌండర్ నితీశ్ రెడ్డి (74;34 బంతుల్లో 4 ఫోర్లు, 7 సిక్సు) మెరుపు ఇన్నింగ్స్తో ఆకట్టుకున్నాడు. రింకు సింగ్ (53;29 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సు) కూడా మెరువులు మెరిపించాడు. హార్దిక్ పాండ్య (32; 19 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సు) రాణించాడు.

ఓపెనర్లు సంజు శాంసన్ (10), అభిషేక్ శర్మ(10) మొదటి మూడు ఓవర్లలోనే వెనుదిరిగారు. తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (8) కూడా నిరాశపర్చారు. బంగ్లా బౌలర్లలో తస్కిన్, తంజిమ్, ముస్తాఫిజుర్, రిషాద్ తలో రెండు వికెట్లు పడగొట్టారు.

అభిషేక్ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన నితీశ్ ఆరంభంలో నెమ్మదిగా ఆడాడు. మహ్మదుల్లా వేసిన ఇన్నింగ్స్ తొమ్మిదో ఓవర్ నుంచి నితీశ్ గేర్లు మార్చి ఆడాడు. ఈ ఓవర్లో ఓ సిక్స్, ఫోర్ రాబట్టిన అతడు.. రిషాద్ వేసిన తర్వాతి ఓవర్లో వరుసగా రెండు సిక్సర్లు బాదాడు.

ఇదే ఓవర్లో రింకు సింగ్ ఫోర్, సిక్స్ కొట్టడంతో మొత్తం 24 పరుగులొచ్చాయి. ఈ క్రమంలోనే 10 ఓవర్లకు జట్టు స్కోరు 100 దాటింది. 27 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్న నితీశ్.. మెహిదీ హసన్ మిరాజ్ బౌలింగ్లో అలవోకగా మూడు సిక్సు, ఓ ఫోర్ బాదేశాడు. కానీ, ముస్తాఫిజుర్ వేసిన తర్వాతి ఓవర్లో స్లో బాల్కు భారీ షాట్ మిరాజ్కు క్యాచ్ ఇచ్చాడు. మరోవైపు, రింకు సింగ్ దూకుడు కొనసాగించాడు. తంజిమ్ బౌలింగ్లో వరుసగా 4,4,6 బాదేసి 26 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్క్ అందుకున్నాడు. తస్కిన్ వేసిన ఇన్నింగ్స్ 17వ ఓవర్లో చివరి బంతికి రింకు భారీ షాట్ ఆడి డీప్ మిడ్వికెట్లో జేకర్ అలీకి చిక్కాడు. తర్వాత టీమ్ఇండియా వేగంగా వికెట్లు కోల్పోయింది.






PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.